నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 24 సంచిక : 16
శుక్రవారం, అక్టోబర్ 10, 2025 , పేజీలు - 12 వెల: 2/-

## సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

- రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసిన బార్ అసోసియేషన్
- సుప్రీంలో ఎంట్రీని నిషేధిస్తూ ప్రకటన విడుదల


2లో

## ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్కు మోడీ స్వాగతం

- ఇరుదేశాల సంబంధాలు బలోపేతంపై స్టార్మర్ వ్యాఖ్యలు
- భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని కితాబు


2లో




## రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

- వైద్యారోగ్యశాఖ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు
- వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా మనజీర్ జిలానీ సమూన్
- ఏపీపీఎస్సీ సెక్రటరీగా పి.రవి శుభాష్

అమరావతి, అక్టోబర్ 09: రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 31 మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మిగతా2లో...

## రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను నిలిపివేత



2లో



## స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

- బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే
- నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు
- నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఎజి

హైదరాబాద్,అక్టోబర్9: తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించిం ది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భ ంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరఫు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరఫున సమగ్రమైన మిగతా2లో...

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం

- నామినేషన్లకు పూర్తి సమయం కేటాయించాలి
- న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీభవన్‌లో కమిటీ
- పిసిసి చీఫ్ తదితరులతో సిఎం రేవంత్



హైదరాబాద్,అక్టోబర్9: స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ నేతలతో నిర్వహించిన భేటీలో ఆయన మాట్లాడారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. ముఖ్య నేతలతో చర్చించి అభ్యర్థులను ఖరారు చేయాలి. నామినేషన్ల ప్రక్రియకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాలి. నామినేషన్ల దరఖాస్తు నమూనా పత్రం క్షేత్రస్థాయికి పంపాలి. రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఖరారు చేయాలి. వారికి బీ ఫారం ఇవ్వాలి.. నో డ్యూ పత్రాలు ఇప్పించాలి. న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీ భవన్‌లో సమన్వయ కమిటీ ఉండాలి. టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా చూడాలి. ఎంపీపీలు, మిగతా2లో...

## రసాబాసగా బీజేపీ జిల్లాస్థాయి సమావేశం

- ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ ఒక వర్గం ఆరోపణ
- జిల్లా అధ్యక్షుడి తీరుపై రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేస్తామని ప్రకటన



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** పాల్వంచలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో గురువారం భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశం రసాబాసగా మారింది. ఒక వర్గానికే ప్రాధాన్యత ఇస్తున్నారంటూ మరో వర్గం వారు ఆందోళన చేయడంతో బీజేపీలో ఉన్న అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. బీజేపీ సీనియర్ నాయకుడు సీతారాం నాయక్, పినపాక కాంటెస్టెడ్ అభ్యర్థి బాలరాజు, మహబూబాబాద్ పార్లమెంటు కన్వీనర్ ముసుకు శ్రీనివాస్ రెడ్డి, భద్రాద్రి జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు, కొత్తగూడెం నియోజకవర్గ కోకన్వీనర్ బుడగం రవిలు సమావేశానికి చేరుకుని జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తమను ఏ సమావేశానికి పిలవడంలేదని, తన వర్గానికి సంబంధించిన కొంతమందికి మాత్రమే సమాచారం ఇస్తున్నారని ఆరోపించడంతో



ఇరు వర్గాల మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. పలువురు ఇరు వర్గాలకు సర్ది చెప్పే ప్రయత్నం చేసినా గందరగోళం తగ్గకపోవడంతో బైరెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసినటువంటి తాండ్ర వినోద్ రావు ఫోటోను సైతం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో పెట్టలేదని, ఈ విషయంపై రాష్ట్ర పార్టీ నాయకత్వానికి ఫిర్యాదు చేస్తామని మరో వర్గం ప్రకటించింది.


2లో

## సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

- బస్‌చార్జీల పెంపుతో కుటుంబాలపై భారం
- మహిళలకు ఉచితబస్సు..మగాళ్లపై ఛార్జీల భారం
- బస్ భవన్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కెటిఆర్

## 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

బిఆర్ఎస్, బిజెపిలకు చిత్తశుద్ది లేదన్న పిసిసి చీఫ్


2లో

## 42శాతం రిజర్వేషన్ల కోసం గట్టిగా యత్నించాం

- హైకోర్టు తీర్పు పరిశీలించాక తదుపరి కార్యారణ
- బిఆర్ఎస్, బిజెపిలవి రాజకీయ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,అక్టోబర్9: బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, హైకోర్టు స్టేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైకోర్టు తీర్పుపై స్పందించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీ అందిన తర్వాత పూర్తి మిగతా2లో...

## రాజకీయ ప్రయోజనాలకోసం పాకులాట

రేవంత్ సర్కార్ చేతకానితనం వెల్లడైంది

బిసి రిజర్వేషన్లపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ,అక్టోబర్9: కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీసీలకు న్యా యం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనా డూ లేదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లలో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ చేతకాని తనం కారణంగానే.. ఈ తీర్పు వెలువడిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. అందుకే ముందగానే ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూమంత్రంగా వాదనలు వినిపించిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై 50? క్యాప్‌ను నిర్దేశిరచిందని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినా.. రాజ్యాంగపరమైన నిబంధనలపై కనీస అవగాహన లేకుండా రేవంత్ సర్కారు వ్యవహరించిందని పేర్కొన్నారు.

నిజాల నిగ్గు తేల్చే
చర్య
తెలుగు దిన పత్రిక


# ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్కు మోడీ స్వాగతం

**ముంబై, అక్టోబర్ 09:** రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ముంబయిలో ప్రధాని మోదీ-స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్‌భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం కలసికట్టుగా అని రాసుకొచ్చారు. జులైలో భారత్-బ్రిటన్ మధ్య 'స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం' (ఎఫ్‌టీఏ) కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం అవుతుందని అప్పట్లో ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ ఒప్పందం నేపథ్యంలోనే 125 మంది ప్రతినిధుల బృందంతో స్టార్మర్ భారత్‌కు వచ్చారు. 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న భారత్‌తో బ్రిటన్ ఒప్పందం.. పురోభివృద్ధికి లాంచ్‌పాడ్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఐరోపా సమాఖ్య(ఈయూ) నుంచి తాము వైదొలిగిన తర్వాత భారత్‌తో కుదిరిన ఒప్పందం కీలకమైంద న్నారు. బ్రిటన్ ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులపై భారత్ సగటు టారిఫ్ 15శాతం నుంచి 3 శాతానికి తగ్గనుం దని యూకే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేయడంపై తాజాగా మోదీ-స్టార్మర్ చర్చలు జరుపుతున్నారు. ముంబయిలోని రాజ్‌భవన్‌లో ఇరు దేశాధినేతలు సమావేశం జరిపారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. ఈ ప్రయాణంలో తాము భాగస్వా మిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. 2028 నాటికి మూ డో ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తోందన్న నమ్మకం ఉంది' అని కీర్ స్టార్మర్ ప్రశంసించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో ఇటీవల భారత్‌పై ట్రంప్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చు కునే అవకాశముందని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్య లకు భారత్ దీటుగా బదులిచ్చింది. తాజాగా యూకే ప్రధాని కూడా ట్రంప్ వ్యాఖ్యలను పరోక్షంగా ఉద్దేశిస్తూ కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. భారత్-యూకే మధ్య ఖరారైన వాణిజ్య ఒప్పందం గురించి కూడా కీర్ స్టార్మర్ ప్రస్తావించారు. ఇరు దేశాల సంబంధాల్లో ఆ డీల్ ఓ చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. అంతేగాక, నాణ్యమైన ఉన్నత విద్యకు ఈ రోజుల్లో డిమాండ్ పెరుగుతోందని, అందుకే భారత్‌లో మరిన్ని బ్రిటిష్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సాంకేతికత, సృజనాత్మకత, కృత్రిమమేధలో భారత్, యూకేల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు.

# స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల పక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

# రాష్ట్రంలో మోగిన స్థానిక సంస్థల ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

మండల పరిషత్ కార్యాలయాల్లో జెడ్పీటీసీ నామినేషన్లను స్వీకరించ నుండగా.. ఎంపీటీసీ స్థానాలకు క్లస్టర్ స్థాయిలో నామినేషన్లు స్వీకరించనున్నారు. అలాగే సంగారెడ్డి జిల్లాలో తొలి విడతలో జహీరాబాద్, నారాయణఖేడ్ డివిజన్లలోని 12 జెడ్పీటీసీ, 129 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నారు అధికారులు. మెదక్ జిల్లాలో మెదక్ డివిజన్ పరిధిలోని 10 జెడ్పీటీసీ, 99 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ జరుగనుంది. తెలంగాణలో మొదటి విడత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మొదటి విడత నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ అధికారులు జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మొదటి విడతలో 292 జడ్పీటీసీ, 2,964 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. గత నెల 29న రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఐదు దశల్లో ఎలక్షన్స్ నిర్వహించన్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడతలో నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9 కాగా, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11, పరిశీలన: అక్టోబర్ 12, నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15, ఎన్నికల తేదీ- అక్టోబర్ 23, ఓట్ల లెక్కింపు- నవంబర్ 11గా నిర్ణయించారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. తొలి విడత ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. తొలి విడతలో 292 జడ్పిటిసిలు, 2964 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి రెండు దశల్లో ఎంపిటిసి, జెడ్పిటిసి, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపిటిసి, జెడ్పిటిసిలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరో జు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతారు. నవంబర్ 11న ఎంపిటిసి, జెడ్పిటిసి ఓట్ల లెక్కింపు జరుగనుంది. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలా ల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపిటిసి, 565 జెడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహిస్తారు.

# సర్కార్ నడవట్లేదు..సర్కస్ నడుపుతున్నారు

**/హైదరాబాద్,అక్టోబర్9:** రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేసారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే వివేకానంద గౌడ్, శంభీర్ పూర్ రాజు, సాయిబాబా తదితరులను కూడా గృహనిర్బంధం చేశారు. ఇక మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని చలో బస్ బవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. అంతేకాకుండా... బీఆర్ఎస్ బస్ భవన్ పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్ వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

**హైదరాబాద్,అక్టోబర్9:** బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. బీసీలకు మేలు చేయడా న్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు.

# 42శాతం రిజర్వేషన్ల కోసం గట్టిగా యత్నించాం

(మొదటి పేజీ తరువాయి)

అవగాహన చేసుకుని తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. హైకోర్టు 2025 సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు జరపాలని స్పష్టంగా చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మేము గట్టి ప్రయత్నం చేశాం. కానీ, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ పరిమితిని 50 శాతం కట్‌ఆఫ్ చేసి చట్టం చేసింది. ఆ సమయంలో వారు ఓబీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి కసరత్తు చేయలేదని భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు మాపై నిందలు వేస్తున్నాయి. కానీ ప్రజలు అమాయకులు కాదు, బీసీ సంఘాల నాయకులు అంతకంటే అమాయకులు కాదు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఇవ్వలేమని కోర్టు అప్పటికే చెప్పింది. అందుకే మేము శాస్త్రీయంగా సిపెక్ సర్వే నిర్వహించాం. దానిని బిల్లు రూపంలోకి తెచ్చాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడ్డాం అని స్పష్టం చేశారు. మేము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది ఎవరు? బీజేపీ ప్రభుత్వం కదా? వాళ్లే బీసీలకు న్యాయం అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకు ండా చట్టం చేసిందంటే అదే నిరూపణ. బీసీల నోటికాడి ముద్ద ను రెండు పార్టీలు లాక్కున్నాయని భట్టి విమర్శించారు. అందుకే మేము జీఓ 9 జారీ చేశాం. సర్వేలో పాల్గొనని పార్టీలు ఇవాళ మాపై విమర్శలు చేస్తూ తగుద నమా అంటున్నాయి. మిమ్మల్ని ప్రజలు క్షమించరు. న్యాయ స్థానాల్లో, రాజకీయంగా కూడా 42 శాతం రిజర్వేషన్ కోసం మా పోరాటం కొనసాగుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 09:** సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఆదేశాలు జారీ చేశారు. వీరిలో వివిధ సంస్థల డైరెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు బదిలీ అయిన వారిలో ఉన్నారు. వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు ,వ్యవసాయశాఖ డైరెక్టర్: మనజీర్ జిలానీ సమూన్, ఏపీపీఎస్‌సీ సెక్రటరీ: పి.రవి శుభాష్, ఏపీఎస్‌పీడీసీఎస్ చైర్మన్ అండ్ ఎండీ: శివశంకర్ లోతేటి, ఏపీ పౌరసరఫరాల కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ:ఎస్.ఢిల్లీరావు, ఇంటర్ విద్య డైరెక్టర్: పి.రంజిత్ బాషా, ఏపీ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ: పి.అరుణ్‌బాబు, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ సెక్రటరీ: జేవీ మురళి, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ జాయింట్ సెక్రటరీగా టీఎస్ చేతన్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్,ఎండీ:బి.నవ్యఏపి ఎయిర్ పోర్టు డెవలెప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండి: సివి ప్రవీణ్ ఆదిత్య,ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, ఎక్స్ అఫీషియో డిప్యూటీ సెక్రటరీ జనరల్ అడ్మినిస్ట్రేషన్: కె ఎస్ విశ్వనాథ్,సివిల్ సప్లైస్ అండ్ ఎక్స్ అఫిషియో డిప్యూటీ సెక్రటరీ (వినియోగదారుల వ్యవహారాలు) : ఆర్ గోవిందరావు, ఏపి స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ సెక్రటరీ: ఎస్ చిన్న రాముడు, ఏపి ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్: జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, బాపట్ల జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్: భావనా, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ: సి విష్ణు చేతన్,వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ: ఎస్ఎస్ సోబికా,ఏపీ మేరిటైమ్ బోర్డు, సీఈవో, ఏపీ మ్యారిటైం బోర్డు ఇన్‌ఫ్రాస్టెక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్తి అదనపు బాధ్యతలు: అభిషేక్ కుమార్,ర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్ట్రేట్: నూరూల్ కోమర్,రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ : రాహూల్ మీనా,కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్టేట్: అపూర్వ భరత్ శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్టిట్ మెజిస్ట్రేట్ : మంత్రి మౌర్య భరద్వాజ్, హౌసింగ్ డిపార్టుమెంట్ డిప్యూటీ సెక్రటరీ : సహదిత్ వెంటక్ త్రివినాగ్,ఏపీ డైయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, ఏపీ అమూల్ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్: మురళీధర్ కొమ్మిశెట్టి (ఐఆర్ఎస్ అధికారి),ఏపీ లెథర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వీసీ ఎండీ: ప్రసన్న వెంకటేష్.,యువజన సర్వీసులు,ఎండి ఏపి సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంఎ÷-లాయిమెంట్ ప్రమోషన్ కమిషనర్ భరణి (ఐఎఫ్ఎస్ అధికారి), అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మేజిస్ట్రేట్: తిరుమణి శ్రీపూజిత నియమితులయ్యారు.

# స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

జడ్పీ చైర్మన్ పదవుల ఎంపికను పీసీసీ నిర్ణయిస్తుంది. పీసీసీ నిర్ణయించే వరకు రాజకీయ ప్రకటనలు చేయవద్దు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసుపై పీసీసీ చీఫ్ పర్యవేక్షించాలి. ఉన్నత న్యాయస్థానం తీర్పు తర్వాత తదుపరి కార్యాచరణపై రాత్రి మరో భేటీ నిర్వహిస్తాం. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎన్నికల పక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళు తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలతో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ పక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశర చేసిన పీసీసీ చీఫ్.ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల పక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ÷నైల్ చేయాలని సూచించారు.పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల పక్రియకు సమయం కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. గాంధీ భవన్‌లో లీగల్ అంశాలను నివృత్తి చేసేందుకు కో-ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని నేతలకు తెలిపారు. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీ చైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని.. అప్పటివరకు వాటిపై రాజకీయంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని సీఎం ఆదేశించారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగే వాదనలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసుపై పీసీసీ అధ్యక్షుడు పర్యవేక్షణ చేయాలని సీఎం తెలిపారు. కోర్ట్ తీర్పు తరవాత తదుపరి కార్యాచరణ కోసం రాత్రికి మరో సమావేశం ఉంటుందన్నారు. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**హైదరాబాద్,అక్టోబర్9:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల పక్రియను నిలిపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. హై కోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్నికల పక్రియ ఆపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలపై జారీ చేసిన గెజిట్‌ను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. హైకోర్టు ఆదేశాలు అందిన వెంటనే ఎన్నికల పక్రియను నిలిపివేస్తూ ఎన్నికల కమిషన్ గెజిట్ విడుదల చేసింది.

# ఎంపీటీసీ, జెడ్పిటిసి,గ్రామపంచాయతీ ఎన్నికల నల్గొండ జిల్లా సాధారణ పరిశీలకురాలుగా

**ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మి**

**చర్చ ప్రతినిధి నల్గొండ జిల్లా :**నల్గొండజిల్లాలో మొదటి విడత ఎంపిటిసి,జడ్పిటిసిఎన్నికల నామినేషన్ల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి.ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నల్గొండ జిల్లా సాధారణ పరిశీలకురాలుగా రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి, కోర్ర లక్ష్మిని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమించింది.ఈ మేరకు గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి తో సమావేశమై మొదటి విడత ఎన్నికలు జరగనున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాల నామినేషన్ల నోటిఫికేషన్, నామినేషన్ల ఏర్పాట్లపై చర్చించారు. ఎంపిటిసి, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కగా అమలు చేసేందుకు తీసుకున్న చర్యలు, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.
అనంతరం ఆమె నల్గొండ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ కేంద్రాలలో ఏర్పాట్లను తనిఖీ చేశారు. హెల్ప్ డెస్కులు, రిటర్నింగ్ అధికారి చాంబర్, నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటుచేసిన టేబుళ్లు, ఇతర సౌకర్యాలను ఆమె పరిశీలించారు.అనంతరం కనగల్ ఎంపిడిఓ కార్యాలయంలో మొదటి విడత ఎంపిటిసి, జడ్పిటిసి నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు.ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల సందర్భంగా మొదట విడత ఎన్నికలు నిర్వహించనున్న ఎంపిటిసి, జడ్పిటిసి వివరాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మికి తెలియజేస్తూ... నల్గొండ





జిల్లాలో మొదటి విడతున నల్గొండ, దేవరకొండ డివిజన్లలోని 18 మండలాలు, 196 ఎంపీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, నోటిఫికేషన్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, నామినేషన్ల సందర్భంగా పాటించవలసిన నియమ, నిబంధనలను ఇదివరకే రాజకీయ పార్టీల ప్రతినిధులకు




తెలియజేయడం జరిగిందని, ఆర్వోలు, ఏఆర్వోలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధిలో పాటించాల్సిన నియమ నిబంధనలు, నామినేషన్ వేసే సమయంలో అనుమతించే వారి సంఖ్య , తదితర అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలిపామని, గురువారం నుండి నామినేషన్లు ప్రారంభమైనందున ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు వాటి విధులను ప్రారంభించాయని, ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైనంత సిబ్బందిని ముందే గుర్తించి శిక్షణ ఇవ్వడం జరిగిందని, శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా జిల్లా ఎస్పీ ద్వారా భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లాలో ఎంపీటీసీ, జడ్పిటిసి,గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు వివరించారు.ఇన్చార్జి డిఆర్ఓ, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి,స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి రాజ్ కుమార్, జడ్పి సీఈవో శ్రీనివాసరావు, డిపిఓ వెంకయ్య, పరిశీలకుల నోడల్ ఆఫీసర్ పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ రమేష్ ,తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిపథంలో శ్రీ సరస్వతి శిశుమందిర్

**కొత్తగూడెం:అక్టోబర్ 9 (చర్చ):**శ్రీ సరస్వతి శిశుమందిర్, కూలీ లైన్, కొత్తగూడెం పాఠశాల, శ్రీ సరస్వతి విద్యాపీఠం అనుబంధంగా 1994 లో ప్రారంభించబడింది. రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా శ్రీ సరస్వతి శిశుమందిరాలు దేశభక్తి, భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమై విద్యార్థులకు విద్యను అందిస్తూ, విద్యా సేవలు చేస్తున్నాయి.శ్రీ సరస్వతి విద్యాపీఠంచే రాష్ట్ర వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా శ్రీ సరస్వతి శిశు మందిరాల ప్రబంధకారిణి కమిటీ సభ్యులను 3 సంవత్సరాలకు ఒకసారి నియామకం చేస్తూ, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులలో దేశభక్తి పెంపొందించే దిశగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలు పిల్లలకు నేర్పించి రాబోయే భావిభారత పౌరులలో దేశ భక్తిని పెంపొందించే దిశగా సాగుతున్నాయి. కొత్తగూడెంలో కూలీ లైన్ వార్డులో 1994 లో స్థాపించబడిన, శ్రీ సరస్వతి శిశుమందిర్ ప్రారంభానికి కీ.శే. శ్రీ తాటిపల్లి లక్ష్మీనారాయణ కాలంలో, ప్రబంధకారిణి సభ్యులతో దినదిన అబివృద్ధి చెందినది. ఆనాటి నుండి పాఠశాల ప్రబంధకారిణి కమిటీ అధ్యక్షులుగా కీ.శే.




తాటిపల్లి లక్ష్మీనారాయణ పాఠశాల అభివృద్ధికి దోహదపడ్డారు. దినదిన అభివృద్ధి చెందుతున్న శ్రీ సరస్వతి శిశుమందిర్ కు తాటిపల్లి వారు అభివృద్ధిలో అందెవేసిన చేయిగా సాగుతూవస్తున్నది. ప్రస్తుతం 15 సం.లు గా ప్రబంధకారిణి కమిటీ అధ్యక్షులుగా శ్రీ తాటిపల్లి శంకర్ బాబు , శ్రీ సరస్వతి శిశుమందిర్ అభివృద్ధికి దోహదపడుతున్నారు. కమిటీ సభ్యులు, అందరూ పాఠశాల అభివృద్ధికి దోహదపడాలని పాఠశాల కమిటీ సమావేశంలో తీర్మానాలు చేస్తూ, కమిటీ సభ్యులకు అభివృద్ధిలో వారి వారి బాధ్యతలను మినిట్స్ ద్వారా తీర్మానాలు చేసి, శ్రీ సరస్వతి శిశుమందిర్ అభివృద్ధికి దోహదపడుతున్నారు. ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి, దేశభక్తి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు అందించే విధంగా విద్యార్థులను తయారు చేయాలని ఆహ్వానిస్తూ, తన వంతు సహాయ సహకారంఅందిస్తున్నారు కమిటీ అధ్యక్షులుగా,తాటిపల్లి శంకర్ బాబు , ఈ విద్యా సంవత్సరం నుండి, ప్రతీ సంవత్సరం,10 మంది పేద విద్యార్థులకు పాఠశాల ఫీజులు స్కాలర్ షిప్ లుగా ప్రకటించి, చెల్లించడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు 30 బల్లలు చేయించి ఇవ్వటం జరిగింది. విద్యార్థులకు అవసరమైన టీచింగ్ ఎయిడ్స్ , టెలివిజన్ సౌకర్యము ఏర్పాటు చేశారు. పాఠశాల కమిటీ సభ్యులు, పాఠశాల పిల్లల తల్లిదండ్రులు, పుర ప్రముఖులు పాఠశాల విద్యార్థులలో దేశ భక్తిని పెంపొందించే దిశగా నడుస్తున్న శ్రీ సరస్వతి శిశుందిరాలకు సహాయ సహకారాలు అందించాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# 42% బీసీ రిజర్వేషన్లతో కాంగ్రెస్ డ్రామా

- **బీసీల పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధిలేదు**
- **బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**చర్చ, మణుగూరు:**బీసీలకు మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీసీలను మోసం చేసి లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయని, 42 శాతం బీసీ రిజర్వేషన్లతో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా ఆడిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. గురువారం 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆయన మాట్లాడారు. 55 ఏళ్లు కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉండి ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా అని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కొట్లాడాలని సవాల్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం కలిసి రావడానికి



బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని తమ నాయకుడు కేసిఆర్ ఏనాడో చెప్పారని గుర్తుచేశారు. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంత్ గల్లీలో కొట్లాడుతూ డ్రామా క్రియేట్ చేసారు తప్ప బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్ రెడ్డి, తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారని విమర్శించారు. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసారు.
రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపి, మీకు, మీ పార్టీకి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ది ఉంటే 42 శాతం పెంపు విషయమై ఢిల్లీలో కొట్లాడాలని అన్నారు. పార్లమెంట్ లో చట్టం చేయించి, షెడ్యూల్ 9 లో చేర్చాలని అన్నారు.
బీసీలకు 42శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలని, ఢిల్లీ వేదికగా యుద్ధ భేరి మోగించాలని కాంతారావు అన్నారు.

# జిఓ నెం. 527, 64లను రద్దు చేయాలి

- పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి: కొలిపోగు

**చర్చ, సత్తుపల్లి:**రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో, వసతి గృహాల్లో పని చేస్తున్న డైలీవేజ్ వర్కర్స్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై సిఐటియు తలపెట్టిన నిరవధిక సమ్మె 28 రోజులుగా కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా పట్టణంలోని ఎస్టి హాస్టల్ దగ్గర హాస్టల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె సందర్భంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర కమీషనర్ 2017 సంవత్సరంలో జారీ చేసిన జిఓ 527 ప్రకారం కేటరింగ్ విధానం అమలు చేశారని, దీంతో పని చేస్తున్న ఔట్




సోర్సింగ్ కార్మికులకు ఒక్కసారిగా నెలసరి వేతనం రూ.12 వేల నుండి రూ.9,200కు తగ్గించారని తక్షణమే అట్టి జీఓను రద్దు చేసి జిఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్థికశాఖ 2021 లో తెచ్చిన జిఓ 64 వల్ల డైలీవేజ్ వర్కర్స్‌కు నెలకు రూ.4 నుండి రూ.12 వేల రూపాయల వరకు తగ్గుతున్నాయని తక్షణమే అట్టి జీఓను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు 10 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, తక్షణమే విడుదల చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని, వారసత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సీతారత్నం, లక్ష్మీదేవి, పార్వతి, సత్యావతి, లక్ష్మి, నాగమణి, ఎల్లమ్మ, పద్మ, జమలమ్మ, సునీత రాఘవమ్మ, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- ఎన్నికల కోడ్ అమలుపై పర్యవేక్షణ
- పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలందించాలని సూచన

**చర్చ, మణుగూరు:** ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలందించాలని భద్రాచలం రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ అధికారులను ఆదేశించారు. అశ్వాపురం తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయాల రికార్డులు, హాజరు పుస్తకాలు, ప్రజా సేవల అమలు విధానాలు, సిబ్బంది హాజరు వంటి అంశాలను పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల 2025 నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ



సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎంతటి వారైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల



నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ఎటువంటి అక్రమాలకు తావులేకుండా అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ తనిఖీ, పర్యవేక్షణ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గెరిల్లా పోరాట యోధుడు ఎర్నస్టో చేగువేరా

- **సామాజిక పురోగతికి సోషలిజమే మార్గం**
- **ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా చేగువేరా 58వ వర్ధంతి**
- **ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**గెరిల్లా పోరాట యోధుడు, ధైర్యశాలి,మూర్తీభవించిన మానవత్వం వంటి విలువలు కలిగిన మహనీయుడు ఎర్నస్టో చేగువేరా అని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కార్యదర్శి ఎస్ కే, ఫహీమ్ దాదా అన్నారు. చేగువేరా 58వ వర్ధంతిని ఏఐవైఎఫ్ భద్రాది కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో శేషగిరి భవన్లో ఏర్పాటుచేసిన చేగువేరా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ క్యూబాలో జన్మించిన చేగువేరా కేవలం తన దేశానికే కాక అనేక దేశాలలో పర్యటించి పెట్టుబడిదారీ వ్యవస్థపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన గొప్ప యోధుడు అని వారు ఉద్ఘాటించారు. వంద పండ్లను ఒక్కడే దాచుకోవడం క్యాపిటలిజం-ఉన్నదాంట్లో అందరూ పంచుకోవడం కమ్యూనిజం అని చెప్పిన చేగువేరా మాటలు ప్రజా ఆకాంక్షలకు అద్దం పడుతుందని వారు అన్నారు.చేగువేరా అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించాడని వారు అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యుమ్, భూపేష్, జావీద్, కొచ్చెర్ల రాకేష్,రణధీర్, ఇర్ఫాన్, నాదీమ్, అజ య్,రవి, విజయ్ కాంత్, త్రినేష్, షారుఖ్, సోహెల్, సంతోష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నానికి కారకులను గుర్తించాలి

**వార్డెన్, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి: పీడీఎస్‌యూ**



**చర్చ, భద్రాచలం:**పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నం వెనుక ఉన్న కారకులను గుర్తించాలని పీడీఎస్‌యూ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు శివ ప్రశాంత్, కార్యదర్శి దండుగుల రామ్‌చరణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థిని ఆత్మహత్య ప్రయత్నం చేస్తుంటే టీచర్లు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. వార్డెన్, టీచర్లు విద్యార్థుల మానసిక పరిస్థితి తెలుసుకోకుండా, వారు పడుతున్న ఇబ్బందులు తెలుసుకోకుండా వ్యవహరించడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మానసికంగా పడుతున్న బాధలపై వారికి అవగాహన కల్పించి చదువులని ముందుకు కొనసాగించాలని, విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నానికి కారకులనీ కఠినంగా శిక్షించాలని, వార్డెన్, క్లాస్ టీచర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం: గుమలాపురం



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు అయ్యేంత వరకు పోరాటం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గుమలాపురం సత్యనారాయణ అన్నారు. గురువారం కొత్తగూడెం పట్టణంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కామారెడ్డిలో 42 శాతం రిజర్వేషన్ పేరుతో డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్, ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. కోర్టులో వేసిన పిటీషన్ల వల్ల బీసీల రిజర్వేషన్ నిర్వీర్యమైందని వాపోయారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీని అమలు చేసేంతవరకు వదలమని, ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో వి. రామారావు, వినోద, ప్రశాంతి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీవో పుట్టినరోజు వేడుకలు



**చర్చ, సత్తుపల్లి:**సింగరేణి జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ పుట్టినరోజు సందర్భంగా సింగరేణి యూనియన్ నేతల ఆధ్వర్యంలో గురువారం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీవో ప్రహ్లాద్‌తో కేక్ కట్ చేయించిన అనంతరం ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీవోను సింగరేణి అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# బీసీలను నయవంచన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మెపా జిల్లా జనరల్ సెక్రటరీ సాగర్ బండారి**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం నయవంచన చేసిందని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) జిల్లా జనరల్ సెక్రటరీ సాగర్ బండారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన కొత్తగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి 42 శాతం బీసీ రిజర్వేషన్ పేరుతో ఇన్ని రోజులు డ్రామా ఆడిందన్నారు. చట్టబద్ధత లేని బిల్లుతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసిందన్నారు. రిజర్వేషన్ల పేరుతో ఇన్ని రోజులు బీసీలతో చెలగాటమాడి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తుందని ఆరోపించారు. రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని సాగర్ బండారి ప్రజలను కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు బీసీలంతా సంఘటితం కావాలని, ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

# భారీ వర్షంలో క్రీడాకారుల కేరింతలు



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** 69వ ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి క్రీడా పోటీలు రెండవ రోజైన గురువారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో కొనసాగుతుండగా మధ్యహ్నం సమయంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో వివిధ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులంతా ఎంతో సందడిగా వర్షంలో తడుస్తూ డ్యాన్స్‌లు చేశారు. కేరింతలు కొడుతూ తమకు నచ్చినట్లుగా డ్యాన్స్‌లు చేస్తూ సందడిగా గడపడం చూపరులను కట్టిపడేసింది.

## కల్లూరు మండల ముస్లిం కమిటీ అధ్యక్షుడు గా సయ్యద్ రవూఫ్



చర్చ, సత్తుపల్లి:కల్లూరు మండల ముస్లిం కమిటీ (సదర్ )అధ్యక్షుడిగాసయ్యద్ రవూఫ్ఎ ంపికై నారు. గురువారం జరిగిన మండల ముస్లిం త్రిసభ్య కమిటీ సమావేశంలో సభ్యులందరి ఆమోదంతో సయ్యద్ రవూఫ్ ను ఎంపిక చేయనైనది.మండల ముస్లింలు అందరూ ఏకగ్రీవంగా బలపరచడంతో సయ్యద్ రవూఫ్ అధ్యక్షుడుగా ఎంపికైనట్లు మండల ముస్లిం త్రీ సభ్య కమిటీ ఎన్నికల అధికారులు మునాఫ్, అమీరుద్దీన్, ఉస్మాన్ లు ప్రకటిం చారు,ఈ సందర్భంగా కల్లూరు మండలం ముస్లిం కమిటీ అధ్యక్షుడు గా ఎన్నికైన సయ్యద్ రవూఫ్ మాట్లాడుతూ నా పైన నమ్మకం విశ్వాసం ఉంచి కల్లూరు మండలం ముస్లిం కమిటీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే కల్లూరు మండలం లోని ముస్లిం సోదర సోదరీమణుల అభివృద్ధి కోసం ఎల్లవేళలా పాటుపడతానని, అందరికీ అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## నేడు కర్వా చౌత్ భర్త శ్రేయస్సు కోసం మహిళల ఉపవాస దీక్ష



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం: ఉత్తర భారతీయులు మహిళలు సంప్రదాయబద్ధంగా జరుపుకునే కర్వా చౌత్ పండుగను ఈసారి శుక్రవారం ఘనంగా జరుపుకోనున్నారు.భర్త దీర్ఘాయుష్షు, శ్రేయస్సు కోసం స్త్రీలు ఉపవాసం ఉండి సాయ ంత్రం చంద్రోదయం తర్వాత పూజా కార్యక్ర మాలు నిర్వహిస్తారు.ఆంధ్రప్రదేశ్‌లో దీనిని అట్లతద్దెగా పిలుస్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, రామవరం, బూడిదగడ్డ, హనుమాన్బస్తీ, రుద్రంపూర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ, ఇల్లెందు తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న ఉత్తర భారతీయ మహిళలు ఈ పండుగకు ప్రత్యేకంగా సిద్ధమయ్యారు.పండుగ సందర్భంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాసం పాటించే మహిళలు, చంద్రుడు దర్శనమిచ్చిన తరువాత జల్లెడ రంధ్రం ద్వారా చంద్రుడిని దర్శించి, ఆపై భర్త ముఖాన్ని చూశాక ఆయన చేతులమీదుగా నీరు తాగి ఉపవాస దీక్షను విరమిస్తారు.

## ముందస్తు మాజీ కౌన్సిలర్లను అరెస్ట్ చేసిన త్రీ టౌన్ పోలీసులు



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:కాంగ్రెస్ సర్కారు ఆర్టీసీ బస్సు చార్జీల పెంపును నిరసిస్తూ రేతి ఫైల్ నుండి బస్సు భవన్ వరకు నిర్వహించనున్న కార్యక్రమానికి ముందస్తుగా మాజీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులను త్రీ టౌన్ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు.ప్రజల పక్షాన పోరాడే ప్రతిసారి బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు, నిర్బంధాలు, అరెస్టులు చేయడం ఇదేనా ప్రజాస్వామ్యం? అని రుక్మాంగధర బండారి ప్రశ్నించారు.అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ బస్ టికెట్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసిన వారిలోమాజీ సీనియర్ కౌన్సిలర్లు రుక్మాంగధర బండారి, అంబుల వేణు, టిఆర్ఎస్ నాయకులు దూడల కిరణ్, పటాన్ కాళీ ఉన్నారు.

## బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు కాన్షిరాం





చర్చ, ఖమ్మం:బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు కాన్షిరాం అని బహుజన సమాజ్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి పృథ్వీరాజ్ అన్నారు. బీఎస్పీ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరాం 19వ వర్ధంతి సందర్భంగా గురువారం ఖమ్మం పట్టణంలో పార్టీ కార్యకర్తలతో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా, ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పృధ్వీరాజ్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయాలలో అత్యున్నత రాజకీయ వ్యూహకర్త , బాబాసాహెబ్ అంబేద్కర్ రాజకీయ సిద్ధాంతాన్ని తన రాజకీయ పని విధానంతో ఆచరణలోకి తెచ్చి, అట్టడుగు ప్రజల అధికారానికి బాటలు వేసిన మహా నాయకుడు కాన్షీరాం అని కొనియాడారు. మాయావతి నాయకత్వంలో బహుజనులకు రాజ్యాధికారం బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జిలు ఎం.పుల్లయ్య, అయితగాని శ్రీనివాస్ గౌడ్, పల్లెపొంగు విజయ్ కుమార్, కర్రి కృష్ణ, వేల్పుల రామయ్య, మిర్యాల నాగరాజు, ఎం నాగేశ్వరరావు, రమేష్ యాదవ్, బుర్ర ఉపేందర్, కారుమంచి నాగరాజ్, దారెల్లి రమేష్, రాజశేఖర్, నల్లగట్ల సతీష్, పూలే కోటయ్య, అర్జున్, శంకర్, బంక వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కుటుంబానికి ఆర్థిక సాయం



చర్చ, ఖమ్మం:పట్టణ పరిధిలోని కూరగాయల మార్కెట్‌లో కూరగాయల కమిషన్ మర్చంట్‌లో దినసరి వేతనంతో జీవనాన్ని సాగిస్తూ ప్రమాదానికి గురైన హమాలీ కార్మికుడు అడపా సైదులు కుటుంబానికి పలువురు ఆర్థికసాయం అందచేవారు. ప్రమాదానికి గురైన సైదులును హుటా హుటిన టీఆర్ఆర్ వెజిటేబుల్స్ అధినేత, బీఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు వారి టీఆర్ఆర్ ఆర్థో హాస్పిటల్లో చేర్పించి పూర్తి స్థాయి ఉచిత చికిత్సకు సిఫార్సు చేశారు. అనంతరం అతని కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పి వారి కుటుంబానికి టీఆర్ఆర్ వెజిటబుల్ కమిషన్ మర్చంట్ తరపున రూ.5 వేలు, సి.హెచ్.వి కమిషన్ మర్చంట్ తరపున రూ.5 వేలు, తోటి హమాలి కార్మికుల తరపున రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో హమాలీ నాయకులు కర్రె రమేష్, సైదులు, సత్యనారాయణ, బీరప్ప, బడిగే నరసింహ రవి, రామకృష్ణ, కమిషన్ మర్చంట్ హమాలీలు పాల్గొన్నారు.

## ఫోర్బ్స్ కుబేరుల జాబితా.. మళ్లీ ముకేశ్ నంబర్-1




రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మరోసారి ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసిన భారత్‌లోని 100 మంది సంపన్నుల జాబితాలో ముకేశ్ అంబానీ ఫస్ట్ ప్లేస్‌ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన సంపద 105 బిలియన్ డాలర్లుగా ఉంది. గతేడాదితో పోలిస్తే ముకేశ్ సంపద 12 శాతం క్షీణించింది.ఇక ముకేశ్ అంబానీ తర్వాత 92 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ రెండో స్థానంలో ఉన్నారు. జిందాల్‌కు చెందిన సావిత్రి జిందాల్ 40 బిలియన్ డాలర్లతో మూడోస్థానంలో, టెలికం దిగ్గజం సునీల్ మిట్టల్ 34 బిలియన్ డాలర్లతో నాలుగో స్థానంలో, టెక్ బిలియనీర్ శివ నాడార్ 33 బిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో నిలిచారు. 2025 ఫోర్బ్స్ జాబితాలో 100 మంది దేశీయ కుబేరుల సంపద విలువ 9 శాతం (100 బిలియన్ డాలర్లు) పడిపోయి 1 ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఇందుకు పలు కారణాలు ఉన్నట్లు ఫోర్బ్స్ నివేదించింది.

## పారదర్శక పరిపాలన కోసం ఆర్‌టీఐ చట్టం ప్రభావవంతంగా అమలు కావాలి

- జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:తెలంగాణ సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) 20వ వార్షికోత్సవ వేడుకలు గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహిం చబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ఆర్‌టీఐ 2025 విజేతలకు బహుమతులు అందజేశారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఐడీఓసీ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ వేడుకలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ జిల్లా అధికారులతో కలిసి వీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు పారదర్శక పరిపాలన అందించేందుకు కీలక సాధనం. ప్రజల అభ్యర్థనలపై సమాచారం త్వరితగతిన, సమగ్రంగా అందించాలనే దిశగా ప్రతి అధికారి కృషి చేయాలి అని అన్నారు. ఆర్‌టీఐ చట్టం ద్వారా సమాచారాన్ని వేగంగా, నిష్పాక్షికంగా అందించాలనే సంకల్పంతో జిల్లా అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ డి ఓ సి కార్యాలయం నుంచి సిపిఓ సంజీవరావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, డి సి ఓ రుక్మిణి, ఏడి ఫిషరీస్ ఇంతియాజ్ ఖాన్, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి, పౌరసరఫరాల మేనేజర్ త్రినాథ్ బాబు, భూగర్భ జలాల శాఖ అధికారి రమేష్, పరిశ్రమల శాఖ మేనేజర్ అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన క్రీడా పోటీలు విజేతలకు బహుమతి ప్రధానం





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ,నిన్న మొదలైన 69వ పాఠశాలల ఎస్ జి ఎఫ్ జిల్లా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్69వ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాఠశాలల క్రీడా పోటీల విజేతల వివరాలు...అండర్ 17 బాలుర విభాగం లో కబడ్డీ... మొదటి బహుమతి ఇల్లందు,ద్వితీయ స్థానం అశ్వారావుపేట, తృతీయ స్థానం కొత్తగూడెం జోన్లు దక్కించు కున్నాయి. అదేవిధంగా ఖోఖో క్రీడలో ప్రథమ బహుమతి అశ్వారావుపేట, ద్వితీయ బహుమతి కొత్తగూడెం, తృతీయ బహుమతి పాల్వంచ జోన్లు దక్కించుకోగా,

వాలీబాల్ క్రీడలో పాల్వంచ ప్రథమ బహుమతి, ఇల్లందు ద్వితీయ బహుమతి, కొత్తగూడెం తృతీయ బహుమతులు దక్కించుకున్నాయి.అండర్ 17 బాలికల విభాగంలో...

కబడ్డీ క్రీడలో. ఇల్లందు ప్రథమ బహుమతిని అశ్వారావుపేట ద్వితీయ బహుమతిని భద్రాచలం తృతీయ బహుమతిని,

ఖో ఖో క్రీడలో భద్రాచలం ప్రథమ బహుమతిని అశ్వారావుపేట ద్వితీయ బహుమతి ఇల్లందు తృతీయ బహుమతిని దక్కించుకుకోగా, వాలీబాల్ క్రీడలో ప్రథమ బహుమతి ని అశ్వారావుపేట ద్వితీయ బహుమతి ఇల్లందు తృతీయ బహుమతి భద్రాచలం దక్కించుకున్నాయి.. అండర్ 14 బాలుర విభాగంలో... కబడ్డీ క్రీడలో పాల్వంచ మొదటి బహుమతి, అశ్వారావుపేట ద్వితీయ బహుమతి , పినపాక తృతీయ బహుమతి.... ఖో. ఖో. విభాగంలో అశ్వరావుపేట మొదటి బహుమతి పాల్వంచ ద్వితీయ బహుమతి తృతీయ బహుమతి దక్కించుకున్నాయి వాలీబాల్ లో పాల్వంచ మొదటి బహుమ ఇల్లందు ద్వితీయ బహుమతి కొత్తగూడెం జోన్లు తృతీయ బహుమతి దక్కించుకున్నాయి.. అదేవిధంగా అండర్ 14 బాలికల విభాగంలో.... వాలీబాల్ క్రీడలో ప్రథమ బహుమతిని పాల్వంచ ద్వితీయ బహుమతిని అశ్వరావుపేట ద్వితీయ బహుమతి ఇల్లందు జోన్లు దక్కించుకోగా బాలికల కబడ్డీ క్రీడలో ప్రథమ బహుమతిని ఇల్లందు ద్వితీయ బహుమతి పాల్వంచ తృతీయ బహుమతి అశ్వరావుపేట దక్కించుకోగా, ఖో ఖో క్రీడలో ప్రథమ బహుమతిని ఇల్లందు, ద్వితీయ బహుమతిని భద్రాచలం తృతీయ బహుమతి ని అశ్వరావుపేట జోన్లు దక్కించుకోవడం జరిగినది

బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి డిఇఓ నాగలక్ష్మి డి వై ఎస్ ఓ పరంధామ రెడ్డి , వ్యాయామ ఉపాధ్యాయులైన సీత,సుజాత, బుగ్గ వెంకటేశ్వర్లు, భావ్ సింగ్ లక్ష్మణ్,శేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అట్లతద్ది వేడుకలు

- వాయినాలు సమర్పించుకున్న కొత్త పెళ్లికూతుళ్లు
- గౌరీదేవికి పూజలు చేసిన మహిళలు







చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:అట్లతద్ది వేడుకలను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అట్లతద్ది సందర్భంగా మహిళలు ముందు రోజు గోరింటాకుతో చేతులను అలంక రించుకున్నారు. గురువారం తెల్లవారుజామున లేచి స్నానం చేసి సూర్యోదయానికి ముందే భోజనం చేసి, ఇంట్లో గౌరీ దేవిని నిలబెట్టుకుని పూజలు చేశారు. కొత్తగూడెం పట్టణంలోని రామవరం గోధుమ వాగు వద్దకు సాయంత్రం చేరుకుని వాగు మట్టితో గౌరమ్మలను చేసి, దీపం, దూపం, నైవేద్యం, పూలు, పత్రితో పూజ చేసి హారతి ఇచ్చి, పాటలు పాడుతూ గౌరమ్మను వాగు నీటిలో కలిపారు. అనంతరం పత్రిని ఒళ్లో పెట్టుకుని వాగు సమీపంలో ఉయ్యాల ఊగి, ఆవుకును పూజించారు. అక్కడి నుంచి ఇంటికి వచ్చిన తరువాత గౌరీ దేవికి పూజలు చేసి మహిళలు ఒక్కొక్కరు 12 అట్లు దేవుడి వద్ద నైవేద్యంగా పెట్టి పూజించారు. కొందరు కుదుములు కూడా పెట్టే ఆనవాయితీ ఉంటుంది. అనంతరం అమ్మవారి వద్ద అట్లతద్ది కథలు చెప్పుకుని, రాత్రి చందమామ వచ్చిన తరువాత ఆవుపాలు నీళ్లు, గరిక, అక్షింతలు సమర్పించి దండం పెట్టుకుని వచ్చి గౌరీదేవి వద్ద హారతి ఇచ్చి తీర్థం, నైవేద్యం తీసుకుని ఉపవాస దీక్షను విరమిస్తారు. కుటుంబ సంక్షేమం కోసం మహిళలు గౌరీ నోము నోచుకుని అట్లతద్ది వేడుకను జరుపుకుంటారు. అదేవిధంగా కొత్తగా పెళ్లైన మహిళలు మొదటి ఏడాది అట్లతద్ది సందర్భంగా ముత్తైదువులకు వాయినాలు ఇచ్చారు. ఇలా వాయినాలు ఇవ్వడం ద్వారా ఆ తరువాత జరిగే శుభకార్యాల్లో పాలు పంచుకునే అర్హత లభిస్తుందనేది వారి నమ్మకం.

**అట్లతద్ది శుభాకాంక్షలు తెలియజేసిన: జమలయ్య**


కొత్తగూడెం రామవరం గోధుమ వాగు బ్రిడ్జి దగ్గర శెట్టి బలిజ సంఘం వారు ఏర్పాటు చేసిన అట్లతద్ది పండగ శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఐ పట్టణ కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య,ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాటి మోహన్రావు మండల అధ్యక్షులు చప్పిటి కోటేశ్వరరావు జిల్లా నాయకులు పితాని సత్యనారాయణ పి సత్యనారాయణ కుడిపూడి సత్యనారాయణ గుబ్బల శీను రాము , రామకృష్ణ మట్టపర్తి రమేష్ వాసు పితాని శీను మహిళా సోదరిమల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రైవేట్ చిట్టీలు నడిపిన వ్యక్తికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష

చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ప్రైవేట్ చిట్టీలు నడిపి ప్రజలను మోసం చేసిన ఒకరికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.కేసు వివరాలున్నాయి కొత్తగూడెం బస్తికి చెందిన ఎండి. నిజాముద్దీన్ వద్ద, గంగాభిషణ్బస్తికి చెందిన జక్కుల వెంకన్న సన్నిహిత పరిచయంతో రూ.1 లక్ష, రూ.1.5 లక్షల విలువైన ప్రైవేట్ చిట్టీలు నడిపాడు.వీటిలో ఎల్. సుధ, పరపతి, లక్ష్మణ్ రెడ్డి, పేరం నరేష్, కోలా సాల్మన్ రాజు, పరపతి వీరబాబు, మణమ్మ, పెరుమాళ్ళ నాగేశ్వరరావు తదితర 20 మంది పాల్గొన్నారు.అందరూ తమ బాకీలు చెల్లించినప్పటికీ, జక్కుల వెంకన్న మొత్తం రూ.16,41,000/- రూపాయలు తిరిగి ఇవ్వకుండా పారిపోయాడు.దీంతో బాధితులు 2017 నవంబర్ 25న కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్ఐ జి. తిరుపతికి ఫిర్యాదు చేశారు. ఇన్స్పెక్టర్ కే. కుమారస్వామి దర్యాప్తు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేయగా, కోర్టులో 22 మంది సాక్షులను విచారించిన అనంతరం నేరం నిరూపితమైంది.కోర్టు సెక్షన్ 420 (మోసం) ఐపీసీ ప్రకారం ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.3,000 జరిమానా విధించింది.అలాగే తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ (ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్) యాక్ట్, 1999 ప్రకారం మరో ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.3,000 జరిమానా విధించింది.రెండు శిక్షలు ఏకకాలంలో అనుభవించవలసిందిగా కోర్టు పేర్కొంది.ఈ కేసు ప్రాసిక్యూషన్‌ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి విజయవంతంగా నడిపించారు.కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్.ఐ. ఆర్. ప్రభాకర్, లైజాన్ ఆఫీసర్ నేరేడు వీరబాబు, పీసీ కె. వీరన్నలు సహకరించారు.

## అగ్రికల్చర్ సొసైటీకి కేటాయించిన స్థలంపై కబ్జాదారుల కన్ను

- ప్రభుత్వ స్థలంలో వెలిసిన గది
- ఎన్నికల పనుల్లో బిజీగా ఉన్న అధికారులు







చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:అగ్రికల్చర్ సొసైటీ కోసం కేటాయించిన స్థలం పై కబ్జాదారుల కన్ను పడింది. అధికరులంతా ఎన్నికల హడావుడిలో ఉండగా కబ్జాదారులు ఇష్టారీతిన కబ్జాకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం సుబాష్ చంద్రబోస్ నగర్‌లో రైతు వేదిక సమీపంలో ఉన్న ప్రభుత్వం అగ్ని అగ్రికల్చర్ సొసైటీ కోసం స్థలాన్ని కేటాయించింది. అయితే ఈ రైతు వేదిక సొసైటీకి గతంలో కేటాయించిన స్థలం వద్ద ఎటువంటి బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో కబ్జాదారుల కన్ను ఆ స్థలంపై పడింది. ఇంకేముంది మంచి సమయం కోసం వేచి ఉన్న కబ్జాదారులు ఎన్నికల సమయాన్ని ఆసరాగా చేసుకుని తమ పని ముగించారు. గత నాలుగైదు రోజులుగా కబ్జాదారుడు ప్రభుత్వ స్థలంలో దర్జాగా గది నిర్మాణం చేపట్టాడు. రోజుకు కొంత చొప్పున రేకుల కప్పుతో గదిని పూర్తి చేశాడు. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు స్పందించలేదని స్థానికులు పేర్కొన్నారు. దీంతో ఈ అంశాన్ని స్థానికులు మీడియా దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఆ స్థలంలో ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో కబ్జాదారుడు దర్జాగా స్థలంలో నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తోంది. అధికారులు ప్రభుత్వ స్థలాన్ని కాపాడకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి రఘు ని సంప్రదించగా, 'మేము ఈ ఘటనను మండే వీర హనుమంతరావుకు తెలియజేశాం' అని తెలిపారు.

# బీసీల ఆగ్రహ జ్వాలలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయం

- ప్రచారం కోసమే కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ అస్త్రం వాడుకుంది
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




**చర్చ, ఖమ్మం:** అమలు కాదని తెలిసి కూడా మోసపూరిత జీఓ తీసుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను దగా చేసిందని, బీసీల ఆగ్రహ జ్వాలలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ తదితర ప్రముఖులతో కలిసి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ పెంపుదల జీవోను హైకోర్టు కొట్టివేయడం తీవ్ర విచారకరమన్నారు. చట్టసభలతోపాటుగా విద్య, ఉద్యోగ రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు జరగాలంటే పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చిన తర్వాతే సాధ్యపడుతుందని బీఆర్ఎస్ మొదటి నుంచి చెబుతున్నదన్నారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టిన సందర్భాలలో మద్దతివ్వడం జరిగిందన్నారు. 'ఆపరేషన్ సక్సెస్, పేషంట్ డెడ్' అనే చందంగా కాంగ్రెస్ వ్యవహారం ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఎలాగైనా బీసీల ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి రావాలనే కుట్రతోనే కాంగ్రెస్ నాయకులు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసమే బీసీ అస్త్రాన్ని ప్రయోగించి ఉపయోగించుకున్నదని చెప్పారు. కులగణన సందర్భంగా జనాభాను 25లక్షలు తక్కువ చేసి చూపి బీసీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వంచించిందని ఎంపీ వద్దిరాజు ఆవేదన వ్యక్తంచేశారు. బీసీలకు మంచి జరగాలనే ఉద్దేశం, చిత్తశుద్ధి కాంగ్రెస్, బీజేపీలకు ఉన్నట్లయితే పార్లమెంటులో చట్టం చేసి 9వ షెడ్యూల్ లో చేర్చడం ద్వారా రిజర్వేషన్ల పెంపుదల సాధ్యమవుతుందని ఎంపీ రవిచంద్ర వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గ కూర్పుతోపాటు జరుగుతున్న అన్యాయాలను బీసీలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని, తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పార్లమెంట్ సమావేశాలలో 'ఓట్ చోర్'పై నెల రోజులపాటు విలువైన సమయాన్ని వృథా చేశారని, కనీస ప్రస్తావన కూడా తేలేదని, వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టలేదని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని తీసుకువెళ్లి ప్రధాని నరేంద్రమోదీపై వత్తిడి పెంచడం ద్వారా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడితే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని, బిల్లు సునాయాసంగా పాస్ అవుతదని వివరించారు. బీసీ బిడ్డలంతా ఏకతాటిపైకి వస్తున్నారని, తమకు జరుగుతున్న అన్యాయాలపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు శుభప్రద పటేల్, కురవ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పనే బీజేపీ ప్రభుత్వ ధ్యేయం

- రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన నెల్లూరి








**చర్చ, ఖమ్మం:** ఖమ్మం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే బీజేపీ ప్రభుత్వ ధ్యేయమని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మం రైల్వే స్టేషన్ ఆధునీకీకరణ పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన రైల్వే అధికారులతో కలిసి సమీక్షించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నారన్నారు. ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం రూ.25.41 కోట్ల నిధులు కేటాయించబడి, పనులు దశలవారీగా వేగంగా సాగుతున్నాయని చెప్పారు. ఈ స్టేషన్ ద్వారా రోజూ 83 రైళ్లు ప్రయాణికులకు సేవలందిస్తున్నాయని, సూపర్‌ఫాస్ట్ రైళ్లు, ఎక్స్‌ప్రెస్ రైళ్లు, ప్రధాన నగరాలకు వెళ్లే పలు రైళ్లు ఇక్కడ ఆగుతుండటంతో ఖమ్మం రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడిందని తెలిపారు. స్టేషన్ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రధాన భవనం ముఖద్వారం పునర్నిర్మాణం, ఆకర్షణీయమైన ప్రధాన ప్రవేశ ద్వారం నిర్మాణం, 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం, రెండు ఎస్కలేటర్లు, రెండు లిఫ్టులు ఏర్పాటు, ఆధునిక వేటింగ్ హాల్స్, శుభ్రమైన వాష్‌రూములు, డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు, విస్తృత పార్కింగ్ సదుపాయాలు వంటి పనులు జరుగుతున్నాయని వివరించారు. అదనంగా ప్రయాణికుల భద్రత కోసం సీసీటీవీ కెమెరాలు, సెక్యూరిటీ కంట్రోల్ రూమ్ వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రయాణికుల రక్షణ కోసం సిఆర్పిఎఫ్ పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణం కూడా కొనసాగుతోందన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి డి. వాసుదేవరావు, పాలేరు నియోజకవర్గ మాజీ అభ్యర్థి నున్న రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, జిల్లా సెక్రటరీ తొండెపు సైదేశ్వరరావు, జిల్లా నాయకులు వేల్పుల సుధాకర్, మంద సరస్వతి, మార్తి ప్రసాద్, ఈదుల భద్రం, గడిల నరేష్, ఆర్.వి.ఎస్. యాదవ్, దుద్దుకూరి కార్తీక్, పసుమర్తి సతీష్, డి.కొండ శ్యామ్, శాసనాల సాయిరాం, మండల నాయకులు పాలెపు రాము, కడుదుల ప్రభాకర్, నాగవల్లి రామచంద్రం, గుత్తా వంశీ, భూక్య బాలాజీ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షంతో చిత్తడిగా మారిన ప్రకాశం స్టేడియం

- రెండో రోజు కొనసాగిన ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి క్రీడలు
- పడుతూ లేస్తూ.. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు
- కుక్కల స్వైర విహారంతో భయాందోళన..





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** 69వ ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా రెండవ రోజైన గురువారం అండర్%-%14 క్రీడాకారులకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణం ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న క్రీడలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. ముందురోజు రాత్రి కురిసిన భారీ వర్షానికి గ్రౌండ్ అంతంత మాత్రంగా ఉండగా.. గురువారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో ప్రకాశం స్టేడియం చిత్తడి చిత్తడిగా మారింది. అయినప్పటికీ నిర్వాహకులు యధావిధిగా పోటీలను నిర్వహించారు. కొన్ని సందర్భాలలో క్రీడాకారులు పడి లేస్తూ ఆడాల్సిన పరిస్థితి నెలకొంది. ఏదైనా ప్రమాదం జరిగిన గాయాలపాలైతే క్రీడాకారుల భవిష్యత్తు ఏమిటని వీక్షకులు ప్రశ్నిస్తున్నారు. గ్రౌండ్ అనుకూలంగా లేకపోతే మరుసటి రోజైనా క్రీడా పోటీలను కొనసాగించవచ్చుననే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. క్రీడా పోటీలు నిర్వహిస్తున్న సందర్భంలో ముందు జాగ్రత్త చర్యలు పాటించకపోవడం, వర్షం వస్తే కూడా క్రీడా పోటీలను నిలుపుదల చేయకపోవడం పట్ల క్రీడాభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేవలం పేరుకు క్రీడలు నిర్వహించామని కాకుండా... క్రీడాకారుల భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకుని పోటీలు నిర్వహిస్తే బాగుంటుందనే అనిప్రాయం వ్యక్తమవుతోంది.

## కుక్కలతో భయం భయం..

కుక్కలు కరిచి రేబిస్ వ్యాధి బారిన పడి పలువురు మృతి చెందిన ఘటనలు ఈ మధ్య చూస్తూనే ఉన్నాం. అంతేకాక కుక్కలు దాడి పిల్లలు, పెద్దలపై దాడి చేసి గాయపరిచిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అయితే కొత్తగూడెం పట్టణం ప్రకాశం స్టేడియంలో 69వ ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తుండగా పదుల సంఖ్యలో కుక్కలు స్టేడియంలోకి రావడంతో క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. క్రీడాకారులు వీధి కుక్కల నుంచి తప్పించుకోండి తిరగడానికి అవస్థలు పడ్డారు. నిర్వాకులు సైతం చూస్తూ ఉన్నారు తప్ప.. ఏమి చేయలేకపోయారు. ఇలాంటి క్రీడల నిర్వహణ సమయంలో ప్రకాశం స్టేడియం లోపల కుక్కలు తిరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని పలువురు కోరుతున్నారు.

# సీఎం, డిప్యూటీలతో మంత్రి తుమ్మల భేటీ

- సీతారామ ప్రాజెక్టు పనుల వేగవంతానికి చర్యలు
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులపై కీలక చర్చ
- తుమ్మల ప్రతిపాదనలకు సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్

**చర్చ, ఖమ్మం:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న ప్రధాన అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ పనుల పరిష్కారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. గురువారం సచివాలయంలో జరిగిన భేటీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి దిశానిర్ధేశకంగా నిలిచింది. ఖమ్మం జిల్లా అభివృద్ధి బాటలకు మంత్రి తుమ్మల సూచించిన అన్ని ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నేషనల్ హైవే పనుల పురోగతి, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ స్థాపన, భద్రాచలం కరకట్ట విస్తరణ పనుల, పలు గ్రామీణ రహదారులు, నీటిపారుదల, విద్యుత్ మరియు భూసేకరణ సంబంధిత అంశాలు కూడా చర్చకు వచ్చాయి. అభివృద్ధి ఎజెండాగా సాగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూ సేకరణ అంశం ప్రధాన చర్చగా నిలిచింది. మంత్రి తుమ్మల ఈ అంశాలపై పూర్తి వివరాలు అందించి, సంబంధిత శాఖలు తక్షణ చర్యలు చేపట్టేలా సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. ప్రాజెక్టు పరిధిలో రైతుల భూ సేకరణలో ఎదురవుతున్న సమస్యలను మంత్రి తుమ్మల వివరంగా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. భూ సేకరణ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మంత్రి తుమ్మల సీఎంను కోరగా తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. రైతుల ప్రయోజనాలు కాపాడుతూ, పనులను వేగంగా పూర్తి చేసే దిశగా స్పష్టమైన దిశానిర్ధేశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో సాగునీరు విస్తీర్ణం గణనీయంగా పెరగడం, వ్యవసాయ రంగం బలపడడం, రైతుల ఆదాయాలు పెరగడం వంటి అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రానికి ఆర్థిక, సామాజికంగా సీతారామ ప్రాజెక్టు కీలక మలుపుగా నిలవనుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఖమ్మం %-% దేవరపల్లి, అమరావతి %-% నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవేల భూసేకరణకు అడ్డంకులు తొలగించాలని రెవిన్యూ యంత్రాంగాన్ని సీఎం ఆదేశించారు. ఈ నూతన హైవేల ఇరువైపులా ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్‌ను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ ప్రాజెక్టులపై సమన్వయంతో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు, అవసరమైతే ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహించి సీతారామ ప్రాజెక్టు కెనాల్ పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ నూతన భవనాల నిర్మాణానికి రూ. వెయ్యి కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు మంత్రి తెలిపారు. మొదటి సరిగా ప్రారంభిస్తున్న మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ స్ యూనివర్సిటీ తరగతులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు మంత్రి తుమ్మల ఆహ్వానించారు. భద్రాచలం కరకట్ట విస్తరణ పనుల గురించి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి వివరించి భద్రాచలం పట్టణాన్ని శాశ్వతంగా గోదావరి వరద నుండి విముక్తి చేయడానికి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి తుమ్మల చేసిన ప్రతిపాదనలపై సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగించడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం అవసరమైన నిధులు మంజూరు చూస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఈ పండ్లను తొక్క తీయకుండానే తినాలి ఎందుకంటే



తరచూ పండ్లను తినడం వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఒక్కో రకమైన పండును తినడం వల్ల అనేక విధాలైన ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు కూడా లభిస్తాయి. పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. శరీరానికి పలు పోషకాలు లభించి పలు వ్యాధులు సైతం నయం అవుతాయి. అయితే దాదాపుగా అన్ని రకాల పండ్లను మనం తొక్క తీసి తింటాం. కానీ మీకు తెలుసా.. కొన్ని రకాల పండ్లను మాత్రం మనం తొక్క తీయకుండానే తినాలి. అవును, మీరు విన్నది నిజమే. కొన్ని రకాల పండ్ల తొక్కలో కూడా అనేక పోషకాలు ఉంటాయి. అలాంటప్పుడు ఆ పండ్లను తొక్క తీసి తింటే మనకు పోషకాలు లభించవు. కనుక కొన్ని రకాల పండ్లను మనం తొక్క తీసే తినాల్సి ఉంటుంది. ఇక ఆ పండ్లేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. యాపిల్ పండ్లలో పోషకాలు అధికంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రియెంట్లు ఉంటాయి. అయితే ఇవి యాపిల్ పండ్లలో ఎలా ఉంటాయో వాటి తొక్కలో కూడా అంతే విధంగా ఉంటాయి. కనుక యాపిల్ పండ్లను తొక్క తీయకుండా అలాగే తినాలి. దీని వల్ల యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా లభిస్తాయి. తద్వారా శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. యాపిల్ పండ్లను చాలా మంది తొక్క తీసి తింటారు. కానీ ఈ పండ్లను శుభ్రంగా కడిగి తొక్కతో సహా తినాలి. అప్పుడే మనకు పూర్తి స్థాయిలో లాభాలు కలుగుతాయి. అలాగే పియర్స్ అనే పండ్లను కూడా మనం తొక్క తీయకుండానే తినాలి. దీని వల్ల ఆ తొక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రియంట్లు మన శరీరానికి అందుతాయి. అంతేకాదు, పియర్స్ పండ్ల తొక్కలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. అందువల్ల అవి మనకు కలిగే వాపులను, నొప్పులను తగ్గించుకునేందుకు ఉపయోగపడతాయి. కనుక ఈ పండ్లను తొక్కతో సహా తినాల్సి ఉంటుంది.సపోటా..చాలా మంది సపోటా పండ్లను తొక్క తీసి తింటారు.

## చక్కెర వస్తువులు తెగ తినేస్తున్నారా డయాబెటిస్ మాత్రమే కాదు కండ్లకు ప్రమాదమే




మానవ శరీరంలో ప్రతి అవయవానికీ ప్రత్యేక స్థానం ఉంది. అయినప్పటికీ కళ్లకు మరింత ప్రాముఖ్యం ఉంది. కళ్లు మనకు అనిర్వచనీయమైన అనుభూతిని అందిస్తాయి. చదవడం, ప్రపంచాన్ని చూడడం, ప్రకృతిని ఆస్వాదించడంలో కళ్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఆందోళనకరమైన విషయం ఏమిటంటే.. అయితే కళ్లు అనేక విధాలుగా ప్రమాదంలో ఉన్నాయి. దినచర్య, ఆహారపు అలవాట్లు, మొబైల్, ల్యాప్‌టాప్ వంటి స్క్రీన్‌లపై ఎక్కువగా సమయం గడుపుతుండడంతో కళ్ల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నాయని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న లక్షలాది మంది పిల్లలు కూడా స్పష్టంగా చూడలేకపోతున్నారు. వారంతా చిన్న వయసులోనే అద్దాలను పెట్టుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతున్నది.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా సుమారు 2.2 బిలియన్ల మంది ప్రజలు ఏదో ఒక రకమైన కంటి సమస్యతో బాధపడుతున్నారు. ఈ కేసుల్లో సగానికి పైగా సరైన సంరక్షణ, ఆహారం తీసుకోవడం ద్వారా ఈ సమస్యలను తగ్గించే అవకాశం ఉంది. ముఖ్యంగా పిల్లలలో, యువకులో కండ్లు పొడిబారడం సర్వసాధారణంగా ఉంది. కొన్ని అలవాట్లను మెరుగుపరచుకోవడంతో ప్రమాదం తగ్గించే అవకాశం ఉంది. జీవనశైలికి సంబంధించిన అనేక అంశాలు కంటి సమస్యలకు కారణమవుతాయని, వీటిని చిన్న వయస్సు నుంచే తీవ్రంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. డిజిటల్ స్క్రీన్‌లను నిరంతరం ఉపయోగించడం, పోషకాహార లోపం, జంక్ ఫుడ్ వినియోగం, నిద్ర లేకపోవడం, కాలుష్యం, దుమ్ము ధూళి ప్రధాన కారణాలుగా పరిగణిస్తారు. అయితే, కండ్లకు హాని కలిగించే ఒక ప్రమాదకరమైన అలవాటు చాలా అరుదుగా గుర్తిస్తారు.చక్కెర, తీపి పదార్థాలు అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల మధుమేహం పెరగడమే కాకుండా కంటి సమస్యలు కూడా పెరుగుతాయి.


## కొనుగోళ్ల జోష్.. నష్టాల నుంచి లాభాల్లోకి స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలను అధిగమించి.. లాభాల్లోకి దూసుకెళ్లాయి. అన్నిరంగాల్లో కొనుగోళ్లు జరిగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,900 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,667.68 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 82,247.73 పాయింట్లను తాకింది. చివరకు 398.45 పాయింట్ల లాభంతో 82,172.10 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం నిఫ్టీ 135.65 పాయింట్లు పెరిగి 25,181.80 వద్ద స్థిరపడింది. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.75శాతం పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసింది. నిఫ్టీలో అత్యధికంగా లాభపడినవి హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లాభపడ్డాయి. టాటా కన్స్యూమర్, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి, టైటాన్ కంపెనీ, భారతి ఎయిర్‌టెల్ నష్టపోయాయి.

సీఈవో రాజీనామాతో ఓస్వాల్ ఆగ్రో మిల్స్ షేర్లు 3శాతం పడిపోయాయి. 1.2 మిలియన్ షేర్ల బ్లాక్ డీల్‌తో టాటా స్టీల్ షేర్లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. రూ.144 కోట్ల విజేత ప్రాజెక్ట్‌తో గరుడ కన్‌స్ట్రక్షన్ షేర్లు 5శాతం పెరిగాయి. రూ.303 కోట్ల విలువైన ఎగుమతి ఆర్డర్‌లతో హెచ్‌ఎఫ్‌సీఎల్ షేర్లు. రూ.290 కోట్ల ఈపీసీ ప్రాజెక్ట్‌ను దక్కించుకోవడంతో జీఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ షేర్లు 3.5శాతం వృద్ధిని నమోదు చేశాయి. క్యూ2 ఆదాయం 6.5శాతం పెరిగినప్పటికీ సెంకో గోల్డ్ షేర్లు 4శాతం పతనం కాగా.. ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ షేర్లు 4శాతం పెరిగాయి. హిందుస్తాన్ కాపర్, టాటా స్టీల్, ఎటర్నల్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ఉషా మార్టిన్, ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్, ముత్తూట్ ఫైనాన్స్ వంటి 120 కి పైగా స్టాక్‌లు బీఎస్‌ఈలో 52 వారాల గరిష్టాన్ని తాకాయి. ఇక రూపాయి ప్రతికూలంగా ట్రేడవుతున్నది. ఆల్ టైమ్ కనిష్ట స్థాయికి చేరింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే 4 పైసలు తగ్గి 88.79 వద్ద ముగిసింది.

## ఈ వ్యాధులు చాలా డేంజర్.. లక్షణాలు లేకుండా ప్రాణాలు తీస్తాయి



సాధారణంగా మనం ఏదైనా వ్యాధికి ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయని అనుకుంటాం. కానీ ఇది మన అపోహ. అవును, కొన్నిసార్లు, ఎటువంటి లక్షణాలు లేకుండానే వ్యాధులు వస్తాయి. అంతే కాదు, అవి ప్రాణాలను తీసేంత తీవ్రంగా ఉంటాయి. వాస్తవానికి, చివరి క్షణం వరకు గుర్తించబడని వ్యాధులు కొన్ని ఉన్నాయి. అంతే కాదు, అవి కొన్ని నిమిషాల్లో ప్రాణాలను తీసేంత తీవ్రంగా ఉంటాయి. ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించిన వ్యక్తి అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతాడు. శరీరంలోకి ప్రవేశించే తీవ్రమైన వ్యాధులు నిశ్శబ్దంగా క్రమంగా అవయవాలను దెబ్బతీస్తాయి. సకాలంలో స్పందించకపోతే, అవి ప్రాణాంతకంగా మారుతాయి. అందువల్ల, అటువంటి వ్యాధుల గురించి తెలుసుకోవడం, వీలైనన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం.

# ఆయుర్వేద ప్రకారం ఈ నియమాలను పాటిస్తే ఎలాంటి రోగాలు ఉండవు..

ఆయుర్వేదానికి ఎన్నో వేల ఏళ్ల చరిత్ర ఉంది. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రాచీనమైన వైద్య విధానాల్లో ఆయుర్వేదం ఒకటిగా పేరుగాంచింది. గతంలో ఆయుర్వేద వైద్యానికి అంతగా ప్రాధాన్యత ఉండేది కాదు. కానీ ప్రస్తుతం చాలా మంది ఈ వైద్య విధానంలో చికిత్స పొందేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. భారతీయ సంప్రదాయ వైద్య విధానమైన ఆయుర్వేదానికి ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ సైతం లభిస్తోంది. అయితే ఆయుర్వేద అంటే కేవలం ఔషధాలు మాత్రమే కాదు, మన జీవన విధానానికి సంబంధించి అనేక సూత్రాలను అందించింది. కానీ చాలా మంది వాటిని పాటించడం లేదు. ఆహారపు అలవాట్లతోపాటు ఆరోగ్యం విషయంలోనూ ఆయుర్వేదం పలు సూత్రాలను, నియమాలను రూపొందించింది. వాటిని పాటిస్తే మన జీవన విధానం మెరుగు పడడమే కాదు, రోగాలు రాకుండా చూసుకోవచ్చు. 100 ఏళ్ల పాటు ఎలాంటి రోగాలు రాకుండా దీర్ఘాయుష్షుతో జీవనం సాగిస్తారు. ఇక మన ఆరోగ్యానికి ఆయుర్వేదం అందిస్తున్న ఆ నియమాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.చాలా మంది ఉదయం నిద్రలేచిన వెంటనే టీ లేదా కాఫీలను పరగడుపునే సేవిస్తుంటారు. కానీ ఆయుర్వేద ప్రకారం గోరు వెచ్చని నీళ్లను తాగాల్సి ఉంటుంది. అలా కాకుండా టీ, కాఫీలను తాగితే పొట్టలో యాసిడ్ల ప్రభావం పెరిగి దీర్ఘకాలంలో అల్సర్లు, ఇతర జీర్ణాశయ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక ఉదయం పరగడుపున గోరు వెచ్చని నీళ్లను తాగితే ఎంతో మేలు జరుగుతుంది. జీర్ణ వ్యవస్థ



ఆరోగ్యంగా ఉండడంతోపాటు శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. అలాగే బరువు కూడా తగ్గుతారు. ఇక చాలా మంది తమ బరువును చెక్ చేసుకోరు. ఆయుర్వేద చెబుతున్న ప్రకారం కనీసం 3 లేదా 4 రోజులకు ఒకసారి అయినా లేదా వారానికి ఒకసారి అయినా శరీర బరువును కచ్చితంగా చెక్ చేసుకోవాలి. దీని వల్ల మీరు ఎంత బరువు ఉన్నారు, తగ్గాలా, పెరగాలా అన్న విషయం సులభంగా అర్థమవుతుంది. దాన్ని బట్టి బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు.

బరువుకు తగినట్లుగా..చాలా మంది తమ శరీర బరువుకు తగిన విధంగా ఆహారాలను తినరు. బరువు ఎక్కువగా ఉన్నవారు ఇంకా ఎక్కువ ఆహారాలను తింటారు. తక్కువ బరువు ఉన్నవారు .

# సంక్షేమ హాస్టళ్ల తీరు మారేదెప్పుడు



సంక్షేమ హాస్టళ్లు ప్రాణాలు తీస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో పిల్లలు ఇటీవలి కాలంలో మృత్యు ఒడికి చేరారు. ఇందుకు రకరకాల కారణాలు ఉన్నాయి. అయితే అన్ని కారణాలు ఒకే విధంగా ఉన్నాయి. ఇందులో సర్కార్ వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. విద్యారంగం, సంక్షేమ హాస్టళ్ల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. ఓట్ల పథకాలపై ఉన్న శ్రద్ధ హాస్టళ్లపై లేదు. పాఠశాలల అభివృద్ధిపై లేదు. వైద్యరంగం అభివృద్ధిపై లేదు. సర్కార్ వారి మాటలు నమ్మి పిల్లలను హాస్టళ్లకు పంపిన తల్లిడదండ్రులు క్షోభకు గురవుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్ధాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ ఉన్నత విద్యావంతులను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అణగారిన వర్గాల విద్య, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో విద్య అంగడి సరుకుగా మారిపోయింది. రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో పేద, అణగారిన వర్గాలకు చెందిన లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. తెలంగాణలో ఘనత వహించిన కెసిఆర్ పాలనలో హాస్టళ్లు ఘనంగా వెలిగాయని, ఇప్పుడు హాస్టళ్లలో మరణ మృదంగం మోగుతోందని ఇటీవలి కాలంలో కెటిఆర్ బృందం ఘోషించింది. మరి పదేళ్లలో హాస్టళ్లు బాగుంటే..బాగుచేసి ఉంటే ఇప్పుడే ఎందుకు ఈ అధ్వాన్న పరిస్థితి వచ్చిందో నాటి బిఆర్ఎస్ పాలకులు చెప్పలేకపోయారు. పదేళ్ల అధికారం మత్తులో అంతా బాగుందని ప్రచారం చేసుకున్నారు. బంగారు పళ్లెంలో పిల్లలు భోంచేస్తున్నారని బిల్డప్ ఇచ్చారు. ఇక ఇప్పుడ రేవంత సర్కార్ కూడా అంతకు మించి అన్నట్లుగా వ్యవహరిస్తోంది. రకరకాల స్కూళ్ల పేరుతో ఊదరగొడుతోంది. స్కూళ్లనే అభివృద్ధి చేసి,పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేసి,హాస్టళ్లను తగ్గించాలన్న ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. కానీ అలా జరగలేదు. స్కూళ్లలోనే హాస్టల్ వసతులు కల్పించి, పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేస్తామన్న ఆలోచన బాగానే ఉన్నా అదీ కార్యరూపం దాల్చలేదు. కస్మోటిక్ ఛార్జీలు పెంచామని చెప్పారు. కానీ ఏ హాస్టల్‌లో ఏ మేరకు సౌకర్యాలు ఉన్నాయో గుర్తించడం లేదు. అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం అనుభవించడం కోసం నానా కబుర్లు చెప్పి కాలం గడిపేస్తున్నారు. చంద్రబాబు సమీక్షించని రంగం లేదు. అలాగే అడుగు ముందుకు పడిన దాఖలాలు కూడా లేవు. దీంతో హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనా పాలనా పట్టించుకునే వారే లేకుండా పోయారుజ ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ రావడం లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇటీవల ఓ గిరిజన హాస్టల్‌లో ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. మంత్రులు వెళ్లి పరామర్శించారు. హాస్టళ్లను తనిఖీ చేశారు. కానీ మార్పు లేదు. పార్వతీపురం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లకు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లలో చికిత్స పొందుతున్నారు.విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు లేకపోతే ఎలా అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకో బెడతామా ఏటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు ఏమవుతున్నాయి అన్నదానికి సమాధానం లేదు.పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్ఓ సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాట్లో లేకపోవడమే విద్యార్థినుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతెలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోక పోవడం సమంజసమా బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం చ చంద్రబాబు ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశువులకు హాస్టల్ అనడం సమంజస మేనా ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం. ఆ దిశగా ప్రజలంతా సంఘటితంగా ఒత్తిడి తేవాలి. ప్రభుత్వాలు కూడా ఇంకా ఎంతోకాలం మభ్య పెట్టే పనులు మానుకోవాలి. స్కూళ్లను బలోపేతం చేసే యత్నాలు ముమ్మరం చేయాలి. నిధులు కేటాయించాలి.

# ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందం

**• ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని ట్రంప్ వెల్లడి • ట్రంప్ చొరవను స్వాగతించిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,అక్టోబర్9:** గాజాలో యుద్ధం ముగించేందుకు ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందానికి అంగీకరించాయని, ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ట్రంప్ శాంతి ప్రణాళికకు సంబంధించి మొదటి దశ ఒప్పందాన్ని స్వాగతించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వానికి ఇది అద్దంపడుతోందన్నారు. బందీలను విడుదల చేయడం, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సాయం అందేలా చూడటం వల్ల శాశ్వత శాంతికి బాటలు పడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్– హమాస్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ÷ుసబీపూ) 21 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించిన సంగతి తెలిసిందే. దానిని భారత్, రష్యా, చైనా సహా పలు దేశాలు ఆహ్వానించాయి. తాజాగా ఆ దిశగా తొలి అడుగుపడిందని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. గాజా మొదటి దశ శాంతి ఒప్పందానికి ఇజ్రాయెల్, హమాస్‌లు అంగీకరించినందుకు గర్వంగా ఉంది. ఈ నిర్ణయంతో హమాస్ చేతిలో బందీగా ఉన్నవారంతా త్వరలోనే విడుదల అవుతారు. ఇజ్రాయెల్ తన బలగాలను వెనక్కి తీసుకుంటుందని ప్రకటించారు. అలాగే సోమవారం బందీలు విడుదల కావొచ్చని చెప్పారు. అలాగే ఈ విషయంపై ఫోన్ కాల్‌లో ట్రంప్ మాట్లాడుతుంటే బందీల కుటుంబాలు ఆసక్తిగా వింటున్నట్లు ఉన్న ఒక వీడియోను వైట్‌హౌస్ పోస్ట్ చేసింది. శాంతి ఒప్పందాన్ని హమాస్ సైతం ధ్రువీకరించింది. గాజాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని పేర్కొంది. ఆక్రమిత ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాల పూర్తి ఉపసంహరణ, మానవత సాయానికి అనుమతి, ఖైదీల మార్పిడి చోటుచేసుకోనుందని వెల్లడించింది. ఈ ఒప్పందం వేళ.. రష్యా స్పందించింది. ట్రంప్ అత్యున్నత ప్రతిపాదనలను చేసినట్లు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ అభివర్ణించారు. ఒప్పందంలో నిబంధనలకు అందరూ కట్టుబడి ఉండాలని, గాజాలోకి అన్నిరకాల నిత్యావసరాల సరఫరాలను కొనసాగించాలని ఐరాస పేర్కొంది. ఈ పరిణామాల వేళ అమెరికా అధ్యక్షుడు 'పీస్ ప్రెసిడెంట్' అని వైట్‌హౌస్ అభివర్ణించింది. ఆయన చేతిలో ఒక ్గ÷ల్ పట్టుకొని నడిచివస్తోన్న ఫొటోను షేర్ చేసింది. ఇదిలాఉంటే.. తనకు నోబెల్ శాంతి బహుమతిపై ఉన్న ఆశలను ట్రంప్ మరోసారి వ్యక్తంచేశారు. శాంతి బహుమతి విజేతను నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించనున్న నేపథ్యంలో దానిగురించి శ్వేతసౌధంలో రిపోర్టర్లతో మాట్లాడారు. నోబెల్ సంగతి తనకు తెలియదని, అయితే ఏడు యుద్ధాలు ఆపానని, ఎనిమిదో యుద్ధాన్ని కూడా ఆపబోతున్నట్లు చెప్పారు.



# శ్రీలంక నేవీ అదుపులో 30మంది తమిళ జాలర్లు

**• తమ జలాల్లోకి ప్రవేశించడంతో అదుపులోకి తీసుకున్న నేవీ**



**కొలంబొ,అక్టోబర్9:** అంతర్జాతీయ జల్లాల్లో వేటాడారనే అరోపణలతో శ్రీలంక నేవీ 30 మంది తమిళనాడు మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు గురువారం తెలిపారు. నాలుగు ట్రాలర్లను స్వాధీనం చేసుకున్నారని అన్నారు. తర్వాత వారిని అధికారికంగా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. తమిళనాడు మత్స్యశాఖ సమాచారం ప్రకారం.. బుధవారం ఉదయం రామేశ్వరం జెట్టీ నుండి 339 పడవలకు టోకెన్లు జారీ అయ్యాయి. తంగచిమడం, రామేశ్వరం మరియు ఇతర ప్రాంతాల నుడి మత్స్యకారులు సముద్రంలోకి ప్రవేశించారు. రాత్రి 8.00 గంటల ప్రాంతంలో, పాక్ సరిహద్దు వెంబడి నిఘా విధుల్లో ఉన్న శ్రీలంక నేవీ సిబ్బంది మత్స్యకారులను అదుపులోకి తీసుకుని, వారి పడవలను, వారు పట్టిన చేపలను స్వాధీనం చేసుకున్నారు. వారందరినీ శ్రీలంక నావల్ పోర్ట్‌కు తీసుకువెళ్లి, తర్వాత అరెస్ట్ చేశారు.ఈ అరెస్టులను మత్స్యకారుల నేత జేసు రాజా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే శ్రీలంక ప్రభుత్వంతో మాట్లాడి వారి విడుదలను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఇది మత్స్యకారుల మనుగడ, జీవనోపాధికి సంబంధించిన ప్రశ్న అని, మౌన ప్రేక్షకుల్లా వ్యవహరించడం సరికాదని కేంద్రాన్ని నిలదీశారు. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఓడలతో సహా వారిని వెనక్కి తీసుకురావాలని మరో


# 20న తిరుమలలో దీపావళి ఆస్థానం

**• ఆర్జిత సేవలను రద్దు చేసిన టిటిడి**



**తిరుమల,అక్టోబర్9:** తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు.

# ప్రజాస్వామ్య భరోసానివ్వని బిహార్ సర్






బిహార్ ఓటర్ల తుది జాబితాలు వెలుడ్డాయి. అసెంబ్లీ ఎన్నికల తేదీలూ ప్రకటించారు. పూర్తయిన ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్–సర్) కార్యక్రమాన్ని నిశితంగా పరీక్షిస్తే మా దృష్టికి వచ్చిన వాస్తవాలను వివరించడమే ఈ వ్యాస లక్ష్యం. కొత్త ఓటర్ జాబితాల నాణ్యతను అంచనా వేసేందుకు గాను ఓటర్ల నమోదు కార్యక్రమాలకు అంతర్జాతీయ స్థాయిలో అంగీకారయోగ్యమైన మూడు మార్గదృక సూత్రాలను ప్రాతిపదికగా తీసుకున్నాం: సమగ్రత, నిష్పాక్షికత, నిర్దుష్టత. తొలుత ఓటర్ జాబితా సమగ్రతను చూద్దాం. ఓటర్ జాబితాలో చోటు చేసుకున్న అర్హులైన జనుల నిష్పత్తిని దీనికి కొలమానంగా తీసుకున్నాం. గత జూలైలో ప్రచురితమైన ముసాయిదా ఓటర్ జాబితాలలో చోటుచేసుకున్న వయోజనుల నిష్పత్తి ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో దిగ్భ్రాంతికరంగా 97 శాతం నుంచి 88 శాతానికి తగ్గిపోయింది. తుది ఓటర్ల జాబితాలో కొంతమేరకు మెరుగుదల కనిపించినప్పటికీ, విస్తృత పరిశీలనలో పరిస్థితుల్లో పెద్దగా మార్పు లేదని స్పష్టమయింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కారణంగా ఓటర్లకు%–%జనాభాకు మధ్య నిష్పత్తి గణనీయంగా పడిపోయింది మరి. భారత ప్రభుత్వ నిపుణుల బృందం విడుదల చేసిన జనాభా అంచనాల ప్రకారం సెప్టెంబర్ 2025లో బిహార్‌లో 8.22 కోట్ల మంది ఓటర్లు ఉండాలి. తుది ఓటర్ జాబితాలో ఉన్నవారు 7.42 కోట్లు మాత్రమే! అంటే దాదాపు 80 లక్షల మంది సంభావ్య ఓటర్లు తుది జాబితాలో కనిపించడం లేదు! ఇదేమంత సంతోషించదగిన విషయం దీన్నెలా అంగీకరించాలి తుది ఓటర్ జాబితాలు భ్రమపూరితమైన ఉపశమనాన్ని మాత్రమే కలిగిస్తున్నాయి.ఎందుకని తుది జాబితా నుంచి తొలగింపులు ముసాయిదా జాబితాల నుంచి తొలగించబడిన 65లక్షల కంటే తక్కువ కాబట్టి. నిజానికి రెండు కోట్ల మంది ఓటర్లు తొలగింపుకు గురవుతారని భయపడ్డాము. అంత పెద్ద సంఖ్యలో ఓటు హక్కు తొలగింపులు సంభవించలేదంటే అందుకు కారణం 'సర్' గానీ, భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కానీ కాదు. దేశ సర్వోన్నత న్యాయస్థానం అప్రమత్తత వల్లే అటువంటి అప్రజాస్వామిక చర్య చోటుచేసుకోలేదు. సుప్రీంకోర్టు కృతనిశ్చయంతో 'సర్' అమలును పర్యవేక్షించింది. గౌరవ భంగం కాకుండా ఉండేందుకు ఈసీఐ తన ఆదేశాలకు, కార్యనిర్వహణ పద్ధతులకు భిన్నంగా వ్యవహరించింది. తొలుత ఎన్యూమరేషన్ ఫామ్‌లను సమర్పించని ఓటర్లు పెద్ద సంఖ్యలో లేరనే వాస్తవాన్ని కప్పిపుచ్చేందుకు కచ్చితంగా ప్రయత్నించింది. ఈ ప్రకారం కనీసం 20 శాతం ఎన్యూమరేషన్ ఫామ్‌లను బీఎల్‌ఓలే నింపి ఈసీఐకు సమర్పించడం జరిగింది. ఈ ఫోర్జరీని ఈసీఐ ప్రోత్సహించింది. పిదప సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆధార్ కార్డును ఓటర్ నమోదుకు ఒక ప్రామాణిక పత్రంగా ఈసీఐ అంగీకరించింది. తుది జాబితాలలో నిష్పాక్షికత ఉన్నదా ఓటుహక్కుకు అర్హులైన జనాభాలో తమ నిష్పత్తికి సమరీతిలో అన్ని సామాజిక బృందాలకు ప్రాతినిధ్యం లభించిందా దళితులకు,

## బీజేపీ రాష్ట్ర చీఫ్ ప్రచార యాత్రకు పోలీస్ శాఖ అనుమతి



**చెన్నై:** మదురై నుంచి ఈనెల 12న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నయినార్ నాగేంద్రన్ 'తమిళగం నిమిర తమిళనిన్ పయనం' పేరుతో చేపట్టనున్న ప్రచారానికి నగర పోలీసు శాఖ అనుమతులు జారీచేసింది. అన్నాడీఎంకే కూటమిలో ఉన్న బీజేపీ, వచ్చే ఏడాది జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనేలా సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఈ నెల 12వ తేది నుంచి రాష్ట్ర వ్యాప్త ప్రచారానికి నాగేంద్రన్ శ్రీకారం చుట్టారు.ఆ ప్రకారం, ఈ ప్రచారాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ప్రారంభించనున్నారు. మదురైలో ప్రారంభించి శివగంగ, చెంగల్పట్టు, చెన్నై ఉత్తరం, సెంట్రల్ చెన్నై, పెరంబలూరులో ప్రచారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో, మదురైలో ప్రచారానికి అనుమతులు కోరుతూ మదురై నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో మదురై కార్పొరేషన్ జిల్లా అధ్యక్షుడు మారి చక్రవర్తి దరఖాస్తు చేసుకున్నారు.దరఖాస్తులో. మదురై కె.పుదూర్ బస్టాండ్, మునిరోడ్డు జంక్షన్, అన్నానగర్ అంబికా థియేటర్ సహా ఐదు ప్రాంతాల్లో యాత్ర ప్రారంభించేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన పోలీసు శాఖ, అన్నా నగర్ అంబికా థియేటర్ జంక్షన్‌లో ప్రచారం ప్రారంభించేందుకు అనుమతించింది. అదే సమయంలో, కార్యకర్తలు తాగునీరు, బిస్కెట్లు అందించాలని, వృద్ధులు, గర్భిణులు, పిల్లలు యాత్రలో పాల్గొనకుండా చూడాలని సహా పలు నిబంధనలను పోలీసు శాఖ విధించింది.

## భారత అభివృద్ధిపై యూకే ప్రధాని ప్రశంసలు ట్రంప్ డెడ్ ఎకానమీ వ్యాఖ్యలకు కౌంటర్




**యూకే :** 'భారత్‌ది డెడ్ ఎకానమీ. అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ డెడ్ ఎకానమీ వ్యాఖ్యలకు యూకే ప్రధాని కీర్ స్టార్మర్ కౌంటర్ ఇచ్చారు.ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న యూకే ప్రధాని.. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని గుర్తు చేశారు. 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తోందంటూ ప్రశంసలు కురిపించారు.యూకే ప్రధాని భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. '2028 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థికపెట్టుకుంది. అందుకు గానూ ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తుంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం' అంటూ యూకే ప్రధాని తెలిపారు.

## దగ్గు మందు మరణాల కేసు- 'కోల్డ్‌రిఫ్' సిరప్ కంపెనీ ఓనర్ అరెస్ట్



**మధ్యప్రదేశ్ :** దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన కోల్డ్‌రిఫ్ దగ్గు మందు కేసులో కీలక పరిణామం జరిగింది. కోల్డ్‌రిఫ్ దగ్గు మందు తయారు చేస్తున్న తమిళనాడుకు చెందిన శ్రేసన్ ఫార్మా యజమానిని రంగనాథన్‌ను మధ్యప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు.కేసు తీవ్రత దృష్ట్యా, శ్రేసన్ ఫార్మా కంపెనీ యజమానిని పట్టుకోవడం కోసం మధ్యప్రదేశ్? పోలీసులు ఒక రివార్డ్?ను ప్రకటించారు. నిందితులను పట్టించేందుకు సహాయం చేసిన వారికి రూ.20వేల నగదు అందిస్తామని చెప్పారు. రంగనాథన్‌ను పట్టుకోవడానికి ఒక ప్రత్యేక దర్యాప్తు బృందంకూడా ఏర్పాటు చేశారు. చివరికి బుధవారం అర్ధరాత్రి పోలీసులు రంగనాథ్‌ను అదుపులోకి తీసుకున్నారు. గురువారమే చెన్నై కోర్టులో హాజరుపరిచి, ట్రాన్సిట్ రిమాండ్‌పై ఛింద్వాడా తీసుకెళ్లనున్నట్లు పోలీసులు వెల్లడించారుమధ్యప్రదేశ్‌లో మరణించిన వారిలో ఒక్క ఛింద్వాడాలోనే 17 మంది ఉన్నట్లు రాష్ట్ర ఆరోగ్య మంత్రి రాజేంద్ర శుక్లా బుధవారం వెల్లడించారు. మరో ఐదుగురు చిన్నారుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి కల్తీ దగ్గుమందు తాగి రాజస్థాన్‌లోనూ కొందరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలస్తోంది. ఇప్పటికే ఈ కేసులో దగ్గు సిరప్?ను సూచించిన డాక్టర్ ప్రవీణ్? సోనిని ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఇండియన్ మెడికల్ అసోషియేషన్-%×హీూ% వ్యతిరేకిస్తోంది. ఆయన్ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తోంది. ఈ విషయంలో కేంద్ర ఆరోగ్యమంత్రి జేపీ నడ్డా జోక్యం కోరుతోంది.

## చైనాను వణికించిన భారీ భూకంపం



**చైనా:** చైనా లో భారీ భూకంపం సంభవించింది. సిచువాన్ ప్రావిన్స్‌లోని జిన్‌లాంగ్ కౌంటీలో గురువారం మధ్యాహ్నం 1:17 గంటల సమయంలో భూమి ఒక్కసారిగా కంపించింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 5.4గా నమోదైనట్లు చైనా భూకంప కేంద్రం తెలిపింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు వెల్లడించింది. ఈ భూకంపం ధాటికి పొరుగున ఉన్న భూటాన్‌లోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అక్కడ భూకంపం తీవ్రత 3.1గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. ఈ భూకంపం ధాటికి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, ఈ ఘటనలో ధాటికి ప్రాణ నష్టానికి సంబంధించి ఎలాంటి సమాచారం లేదు.

# బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు 51 మంది అభ్యర్థులతో ప్రశాంత్ కిషోర్ పార్టీ తొలి జాబితా




**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ 51 మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసింది. పాఠ్యపుస్తకాలు రాసిన గణిత శాస్త్రజ్ఞుడు, రిటైర్డ్ పోలీసు అధికారి, వైద్యుడు, మాజీ అధికారులు ఈ జాబితాలో ఉన్నారు. అవినీతిపై గళమెత్తిన ప్రశాంత్ కిషోర్, క్లీన్ ఇమేజ్ ఉన్న అభ్యర్థుల ఎంపికపై దృష్టిసారించారు. తొలి జాబితా అభ్యర్థుల్లో 17 శాతం బీసీలు, 16 శాతం ముస్లిం అభ్యర్థులున్నారు.కాగా, ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు కేసీ సిన్హా, కుమ్రార్ స్థానం నుంచి జన్ సురాజ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. గతంలో పాట్నా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా పనిచేసిన ఆయన రాసిన పాఠ్యపుస్తకాలు బీహార్‌తోపాటు పలు రాష్ట్రాల్లో పాపులర్ అయ్యాయి.పాట్నా హైకోర్టులో సీనియర్ న్యాయవాది వైబీ గిరి, బీహార్ అదనపు అడ్వకేట్ జనరల్‌గాను, పాట్నా హైకోర్టులో కేంద్ర ప్రభుత్వ కేసులకు అదనపు సొలిసిటర్ జనరల్‌గా కూడా పనిచేశారు. మాంఝీ స్థానం నుంచి ఆయన పోటీ చేస్తున్నా రు.పాట్నా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ పూర్వ విద్యార్థి, గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సౌకర్యాలకు కృషి చేసిన డాక్టర్ అమిత్ కుమార్ దాస్, ముజఫర్‌పూర్ స్థానం నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. మరోవైపు రాజకీయ వ్యూహకర్త నుంచి రాజకీయ నేతగా మారిన ప్రశాంత్ కిషోర్ పేరు తొలి జాబితాలో లేదు. అయితే తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఇప్పటికే స్పష్టం చేశారు. ఆర్జేడీ బలమైన స్థానం, తేజస్వీ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాఘోపూర్ నుంచి ఆయన పోటీ చేయవచ్చని తెలుస్తున్నది.

## ప్రతి కుటుంబానికి ఓ ప్రభుత్వ ఉద్యోగం తేజస్వి యాదవ్ కీలక హామీ



**బీహార్:** బీహార్ లో రాజకీయాలు వేడెక్కాయి. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ప్రధాన పార్టీలు ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు అనేక హామీలు ఇస్తున్నారు. ఈ క్రమంలో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ బీహార్ ప్రజలకు తాజాగా కీలక హామీ ఇచ్చారు. నవంబర్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ప్రతి కుటుంబానికి ఓ ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 రోజుల్లోనే ఇందుకు సంబందించిన ఆర్డినెన్స్ తీసుకొస్తామని ప్రకటించారు. పాట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో తేజస్వి మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తే.. ప్రతి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తాం. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం గత 20 ఏళ్లుగా యువతకు ఉపాధి కల్పించలేకపోయింది. మీకు మాటిస్తున్నా.. మేము అధికారంలోకి వచ్చిన 20 రోజుల్లోనే ఓ చట్టాన్ని తీసుకొస్తాం. 20 నెలల్లో రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగం లేని కుటుంబం ఉండదు. ప్రతీ కుటుంబంలోనూ ఓ ప్రభుత్వ ఉద్యోగి ఉంటారు.దీనిపై మేము ఇప్పటికే డేటా సేకరించి సర్వే కూడా నిర్వహించాం. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ ప్రభుత్వ ఉద్యోగాలకు నేను హామీ ఇచ్చాను. అప్పుడు అధికారంలో ఉన్న కొద్ది కాలంలోనే దాదాపు ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించా. తక్కువ సమయంలోనే ఇంత చేశానంటే.. నాకు ఐదేళ్ల పదవీకాలం లభిస్తే ఇంకెంత సాధ్యమవుతుందో ఊహించుకోండి' అని తేజస్వి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నితీశ్ కుమార్ పాలనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నితీశ్ పాలనలో రాష్ట్రంలో నిరుద్యోగం ప్రధాన సమస్యగా ఉందన్నారు. ఈ విషయం శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వం గ్రహించలేదు అంటూ వ్యాఖ్యానించారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 6న తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ జరుగుతుందని సీఈసీ వెల్లడించారు. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు. 243 స్థానాలు కలిగిన బీహార్ అసెంబ్లీకి నవంబర్ 22తో గడువు ముగియనుంది.

## ఆ ఘటనతో షాక్ అయ్యా- కానీ అది ముగిసిపోయిన అధ్యాయం



**న్యూ ఢిల్లీ :**సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవా య్‌పై ఓ న్యాయవాది దాడికి యత్నించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఇప్పుడు ఆ ఘటనపై జస్టిస్ బీఆర్ గవాయ్ మరోసారి మాట్లాడారు. న్యాయవాది తనపై షూ విసిరేందుకు ప్రయత్ని ంచినప్పుడు తాను, జస్టిస్ కె వినోద్ చంద్రన్ షాక్ అయ్యామని తెలిపారు. కానీ ఆ విషయం ముగిసిపోయిన అధ్యాయమని చెప్పారు.చాలా షాక్ అయ్యాం!ఈ మేరకు వనశక్తి తీర్పును సమీక్షించాలని, సవరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ గురువారం పలు వ్యాఖ్యలు చేశారు."సోమవారం జరిగిన దానితో నా సోదరుడు (జస్టిస్ చంద్రన్), నేను చాలా షాక్ అయ్యాం. మాకు ఇది ముగిసిపోయిన అధ్యాయం" అని షూ దాడిపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడారు.ఆయన సీజేఐ- అదేం చిన్న విష యం కాదు!అయితే దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై చర్యలు తీసుకున్న ధర్మాసనంలో భాగమైన జస్టిస్ ఉజ్జల్ భుయాన్ కూడా పలు వ్యాఖ్యలు చేశారు. దానిపై తనకు సొంత అభిప్రాయాలు ఉన్నాయని తెలిపారు. ఆయన , ఇది జోక్ విష యం కాదని చెప్పారు. షూ దాడి సుప్రీం కోర్టుకు అవమానమని, తగిన చర్య తీసుకోవాలని జస్టిస్ భుయాన్ కోరారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా న్యాయవాది చర్యను క్షమించరానిదిగా అభివర్ణించారు.సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు మరోవైపు, న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసి యేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని తెలిపింది. వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది.పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడి!సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిందిఅసలేం జరిగిందంటే?ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ వెంటనే స్పందించారు. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవని తెలిపారు. ఈ ఘటనను ప్రధాని నరేంద్ర మోదీతో సహా పలు రాజకీయ పార్టీల నేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

## యాందోళనలో ఐపీఎస్ భార్య సీఎంకు లేఖ



**హర్యానా, అక్టోబర్ 09:** తన భర్త మృతికి బాధ్యులైన వారిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయ్యాలని ప్రభుత్వాన్ని ఐపీఎస్ అధికారి వై. పూరన్ కుమార్ భార్య అమినిత్ పి కుమార్ డిమాండ్ చేశారు. ఆ క్రమంలో హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ కుమార్ సింగ్ సైనీకి ఆమె గురువారం లేఖ రాశారు. సదరు ఉన్నతాధికారులపై సస్పెన్షన్ వేటు వేయాలంటూ ఆ లేఖలో సీఎం సైనీకి ఆమె విజ్ఞప్తి చేశారు. లేకుంటే.. ఈ కేసు దర్యాప్తులో వారు జోక్యం చేసుకుంటారని సందేహం వ్యక్తం చేశారు. అలాగే సాక్ష్యాధారాలను వారు తారుమారు చేసే అవకాశం ఉందన్నారు. అదే విధంగా ఈ కేసు దర్యాప్తుపై వీరు ప్రభావితం చేస్తారని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. వారి నుంచి తమ కుటుంబానికి ముప్పు పొంచి ఉందని ఆందోళన చెందారు. వారి నుంచి తమకు బెదిరింపులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆ లేఖలో ఆమె స్పష్టం చేశారు.తన కుటుంబానికి రక్షణ కల్పించాలని సీఎం సైనీని ఆమె కోరారు. తన భర్త మరణించి రోజులు గడుస్తున్నా.. నేటికి ఆయనను వేధించి, అవమానించి, మానసిక హింసకు గురి చేసిన వారిపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని విచారం వ్యక్తం చేశారు. అదీకాక తన భర్త మృతికి కారకులైన అధికారులంతా ఉన్నత స్థానాల్లో ఉన్నారని ఈ సందర్భంగా ఆమె ఆ లేఖలో వివరించారు. ఈ ఉన్నత స్థాయి.. శక్తివంతమైన ఈ అధికారులు తనతోపాటు తన కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో శాఖ పరంగా లేకుంటే ఇతరత్రా తనను ఇరికించే ప్రయత్నాలు చేయవచ్చని ఈ సందర్భంగా ఆమె భయాందోళన చెందారు. తన భర్త ఆత్మహత్య గురించి తెలిసిన వెంటనే.. తన కుమార్తెను భర్త ఉన్న ప్రదేశానికి పంపానని ఆ లేఖలో చెప్పారు. ఆ సమయానికి తన భర్త ఇంటి బేస్‌మెంట్‌లో విగత జీవిగా పడి ఉన్నారని తన కుమార్తె వివరించిందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి వై పూరన్ కుమార్ హర్యానా కేడర్‌లో సీనియర్ ఐపీఎస్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన భార్య అమినిత్ పి కుమార్ సైతం అదే రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా పని చేస్తు న్నారు. అయితే పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న సమయంలో.. అమినిత్ పి కుమార్ జపాన్‌లో పర్యటిస్తున్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ బృందం జపాన్‌లో పర్యటిస్తుంది. ఆ బృందంలో ఆమె సైతం ఉన్నారు.హర్యానా పోలీస్ శాఖలో పూరన్ వై కుమార్ తీవ్ర కుల వివక్షకు గురైనట్లు తెలుస్తోంది. ఆ క్రమంలో బుధవారం తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుచుకుని ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. పూరన్ వై కుమార్‌హర్యానాలో డీజీపీగా విధులు నిర్వహిస్తున్నారు.

## బిహార్ ప్రచారంలో ఏఐ టూల్స్‌ను దుర్వినియోగం చేయవద్దు




**బిహార్ :**అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐ టూల్స్‌ను దుర్విని యోగం చేసి డీప్ ఫేక్, వక్రీకరించే సమాచారం వ్యాప్తి చేయ వద్దని బిహార్‌లోని రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘంసూచి ంచింది. బిహార్ ఎన్నికల యంత్రాంగం రాజకీయ పార్టీలకు ఈ విషయాన్ని గుర్తుచేయాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్రం ఎన్నికల సంఘం గురువారం ఈ విషాయన్ని వెల్లడించి ంది. ఏఐతో సృష్టించిన సమాచారాన్ని, కల్పిత అంశాలను రాజకీయ పార్టీలు తమ సామాజిక మాధ్యమ ఖాతాల్లో పోస్ట్ చేసేటపుడు, ప్రకటనలు ఇచ్చేటపుడు జాగ్రత్త వహించాలని సూచించింది. పార్టీ స్టార్ క్యాంపెనర్లు, అభ్యర్థులు ఏఐతో సృష్టించిన, డిజిటల్‌గా మెరుగుపరిచిన, కల్పితమైన అంశాలు ఉంటే స్పష్టంగా తెలపా లని ఈసీ సూచించింది. ఎన్నికల వాతావరణం కలుషితం కాకుండా సామాజిక మాధ్యమ పోస్టులపై పటిష్ఠ నిఘా ఉంచుతా మని స్పష్టం చేసింది. ఎన్నికల నియామావళిని సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈసీ తెలిపింది. ఏదైనా ఉల్లంఘనలకు పాల్పడితే దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ప్రత్యర్థి పార్టీల నాయ కులు లేదా కార్యకర్తల వ్యక్తిగత జీవితంపై అసత్య ప్రచారాలు చేయకూడదని తెలిపింది.2025 అక్టోబర్ 6 నుంచి అమల్లోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి రాజకీయ ర్యాలీలు, ప్రసంగాలకు మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో, ఇంటర్నెట్‌లో పంచుకునే అన్ని కంటెంట్‌లకు కూడా వర్తిస్తుందని కమిషన్ స్పష్టం చేసింది. ఆన్‌లైన్‌కంటెంట్?ను పంచుకునేటప్పు డు అభ్యర్థులు, రాజకీయ పార్టీలు మోడల్? కోడ్‌ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) నిబంధనలను పాటించాలని సూచించి ంది. ఎన్నికల ప్రక్రియ సమగ్రతను నిలబెట్టుకోవాల్సిన అవసరం అన్ని పార్టీలకు ఉందని ఈ సందర్భంగా నొక్కి చెప్పింది.మరోవైపు బిహార్ రాష్ట్రానికి సంబంధించి ప్రకటనలు, విధాన నిర్ణయాలపై ప్రవర్తనా నియమావళి నిబంధనలు కేంద్ర ప్రభుత్వానికీ వర్తిస్తాయని బుధవారం ఎన్నికల సంఘం (ఈసీ) స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, నేతలు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని తెలిపింది. ఎన్నికలతో సంబంధం ఉన్న ఏ వ్యక్తి కూడా ప్రభుత్వ వాహనాలను, గృహాలను దుర్వినియోగం చేయరాదని

# రాయవరం బాణసంచా పేలుడుపై దర్యాప్తుకు ప్రభుత్వం ఆదేశం




**అమరావతి, అక్టోబర్ 9:** బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణసంచా పేలుడుపై దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సమగ్ర దర్యాప్తునకు ఉన్నతస్థాయి కమిటీ నియమిస్తూ సర్కార్ ఆదేశాలిచ్చింది. ఈ మేరకు గురువారం నాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. మునిసిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ నేతృత్వంలో దర్యాప్తు కమిటీని నియమించింది. దర్యాప్తు కమిటీ సభ్యుడుగా ఐ.జి. ఆకే రవికృష్ణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.రాయవరంలోని బాణ సంచా తయారీ కేంద్రంలో పేలుడికి కారణాలను అన్వేషించాలని ఆదేశాల్లో వెల్లడించింది. దుర్ఘటనకు బాధ్యులు ఎవరో తేల్చాలని తెలిపింది. ఈ తరహా ఘటనలు జరగకుండా నివారణ చర్యలు సిఫార్సు చేయాలని ఆదేశించింది. వారంలోగా అధ్యయన నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశాల్లో పేర్కొంది. విచారణ కమిటీకి సహకరించాలని కోనసీమ జిల్లా కలెక్టర్, ఎస్పీకి ప్రభుత్వం ఆదేశించింది.

# చిత్తూరులో టీడీపీ నిరసన నారాయణ స్వామిని అరెస్ట్ చేయాలంటూ




**చిత్తూరు, అక్టోబర్ 9:** జిల్లాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చిత్తూరు పార్లమెంట్ టీడీపీ నాయకులు (బుధవారం) నిరసనకు దిగారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి మంటల ఘటనపై తెలుగుదేశం నేతలు నిరసనకు దిగారు. గాంధీ విగ్రహం దగ్గర్నుంచి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్, జిల్లా పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్, "చుడ " చైర్మన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరుగుతోంది.అంబేద్కర్ విగ్రహానికి మంటలు ఘటనలో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి హస్తం ఉందంటూ టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు. స్థానిక బొమ్మయపల్లి సర్పంచ్ గోవిందయ్య ఆడిన డ్రామాలో టీడీపీని బలి చేయాలని చేసిన ప్రయత్నం బెడిసి కొట్టి చివరకు అతనే అరెస్టయ్యాడని తెలుగు తమ్ముళ్లు పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి మంటలు అంటించి దళితుల గుండెలను బద్దలు చేసిన వైసీపీ.. భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టై రిమాండ్‌లో ఉన్న గోవిందయ్యకు సహకరించిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామిని వెంటనే అరెస్టు చేయాలంటూ టీడీపీ శ్రేణులు డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్ స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ సంచలన నిర్ణయం తీసుకుంది . రేపటి నుంచి వైద్య సేవ ట్రస్టు కింద వైద్యం అందించే అన్ని ఆసుపత్రుల్లో వైద్య సేవలను నిలిపివేయనున్నట్లు అసోసియేషన్ ప్రకటించింది. అసోసియేషన్ ప్రకటన ప్రకారం, తమకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల గత్యంతరం లేక ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొంది. పలుమార్లు ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయిందని, మంత్రి సత్యకుమార్ యాదవ్ అసెంబ్లీలో బకాయిలు విడుదల చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. నిర్వహణ ఖర్చులు పెరిగిపోయినా, ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడం వల్ల ఆసుపత్రులు నష్టపోతున్నాయని పేర్కొంది. ఇక రేపటి నుంచి అన్ని రకాల వైద్య సేవలు నిలిపివేయక తప్పదని స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. ప్రజలు ఇబ్బందులు పడుతారని, ఆసుపత్రులు సేవలు ఆపవద్దని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం రూ. 2,500 కోట్ల బకాయిలు ఉంచిందని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత విడతల వారీగా చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. ఆసుపత్రులు ఎదుర్కొంటున్న కష్టాలు ప్రభుత్వానికి తెలుసన్న మంత్రి, ఈ అంశంపై ఈరోజే సీఎం చంద్రబాబును కలిసి చర్చిస్తామన్నారు.

# ప్రకృతి సేద్యంతోనే ఆరోగ్యం రైతులకు వివరించండి



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ రంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమం, ఉత్పాదకత పెంపు, సేంద్రీయ సాగు ప్రోత్సాహం వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు.రైతు సేవా కేంద్రాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతు సేవా కేంద్రాలు రైతులకు అన్ని రకాల ప్రభుత్వ సేవలు, సాంకేతిక సహాయం అందించే కేంద్రాలుగా మారాలని ఆయన సూచించారు. రీ-ఓరియంటేషన్ ప్రక్రియ ద్వారా ఆ కేంద్రాలను పునర్వ్యవస్థీకరించి, రైతులకు మరింత సులభతరం చేయాలని తెలిపారు.భూసారం పెంపు దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంచి పోషక విలువలతో పంటల ఉత్పాదకతను పెంచడం ద్వారా రైతుల ఆదాయాన్ని మెరుగుపరచాలని ఆయన అన్నారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ సాగు వైపు రైతులను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు ఆరోగ్యపరమైన, ఆర్థికపరమైన ప్రయోజనాలు రైతులకు వివరించాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో మార్పులు సమర్థవంతంగా అమలు కావాలంటే అక్కడి సిబ్బందికి పూర్తి అవగాహన ఉండేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. భూసారం పెంపు కోసం ఉపయోగించే పోషకాలలో ఉన్న సవరించి, తదుపరి ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# మాటిస్తున్నా ఉప్పాడలో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తా: పవన్



**కాకినాడ:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడలోని కలెక్టరేట్ లో ఉప్పాడ ప్రాంతానికి చెందిన మత్స్యకార ప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఉప్పాడమత్స్యకారుల సమస్యలపై చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉందన్నారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈనెల 14న సమావేశం నిర్వహిస్తామని, అలానే ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.ఇక పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..' రూ.323 కోట్లతో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలం ఉంది. ఉప్పాడ-కొణపాక మధ్య తీరరక్షణ పనులు ప్రారంభించాం. పరిశ్రమల వ్యర్థాల శుద్ధిపై మూడు విడతల్లో పరిశీలిస్తాం. మత్స్యకారులు ఎక్కడికి చెబితే అక్కడికి మూడ్రోజుల్లో వస్తాను. వ్యర్థాలు ఎక్కడ కలుస్తున్నాయో.. అక్కడికే బోటులో వెళ్తాను. ప్రజలను వంచించాలని నాకు ఎప్పుడూ ఉండదు. ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు రాజకీయాలు వదిలేసి వెళ్లిపోతాను. 100 రోజుల సమయం ఇస్తే.. కాలుష్యం తగ్గింపుపై ప్రణాళిక రూపొం దిస్తాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్అన్నారు. కొద్దిరోజుల క్రితం ఉప్పాడలో మత్స్యకారులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. పరిశ్రమల వ్యర్థాలతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని.. ప్రభుత్వం ఆదుకోవాలని ధర్నా చేపట్టారు. ఈ నిరసనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ మత్స్యకారుల సమస్యలను పరిష్కరిస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. ఓ కమిటీని నియమించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తాను కూడా కాకినాడవచ్చి మత్స్యకారులతో సమావేశమవుతానని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు గురువారం పవన్ కాకినాడ వచ్చారు.

# కేబినెట్ భేటీకి సన్నద్ధం కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్



**అమరావతి, అక్టోబర్ 9:** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సమావేశం (శుక్రవారం) ఉదయం 10:30 గంటలకు ప్రారంభంకానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన జరుగనున్న ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. దేశ చరిత్రలోనే ఏపీలో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి కేబినెట్ ఆమోదం తెలుపనుంది. రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రేపటి కేబినెట్ సమావేశంలో రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోద ముద్ర పడనుంది. 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉంది.అలాగే అమరావతిలో రూ.212 కోట్లతో నిర్మించనున్న గవర్నర్ నివాసం రాజ్‌భవన్ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలుపనుంది. కృష్ణా నదీ ఒడ్డున అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా రాజ్ భవన్ నిర్మాణం జరుగనుంది. మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి 25 శాతం నిధులను సీఆర్డీఏ ఇచ్చేందుకు ఆమోదించనుంది కేబినెట్. రాజధాని ప్రాంతంలో నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి.. రాజధాని నగర జోనింగ్ నిబంధనల్లో గ్రీన్ సర్టిఫైడ్ భవనాలు ఉండేలా అవసరమైన మార్పులు చేర్పులకు కేబినెట్ ఓకే చెప్పనుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీగా సీఆర్డీఏ వ్యవహరించేలా ఏపీ కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపే అవకాశం ఉంది.అంతేకాకుండా.. హ్యాపీ నెస్ట్, ఏపీ ఎన్నార్టీ ప్రాజెక్టులకు చెందిన బిల్డింగ్ పర్మిషన్ ఫీజును మాఫీ చేసేందుకు కేబినెట్ ఆమోదించే ఛాన్స్ ఉంది. కొండవీడు వాగు సమీపంలో నీటి ప్రవాహాల కోసం 8400 క్యూసెక్కుల సామర్థ్యంతో మరో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి ఆమోదం తెలపనుంది కేబినెట్. పలు సంస్థలకు భూ కేటాయింపులకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలియజేయనుంది.

# త్వరలోనే ఆర్డీటీపై పాజిటివ్ వార్త: మంత్రి పయ్యావుల



**అనంతపురం, అక్టోబర్ 9:** జీఎస్టీ తగ్గింపు ఫలాలు సామాన్యులకు చేరాలని జీఎస్టీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం నాడు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే అన్ని రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గించామని తెలిపారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి రూ.18 వేలు నుంచి 20 వేలు ఆదా అవుతోందన్నారు. రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ అనుమతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా మాట్లాడారని మంత్రి తెలిపారు. ఇటీవల జరిగిన సమావేశంలో చంద్రబాబు ఈ అంశంపై కేంద్రమంత్రి అమిత్ షా తో మాట్లాడారని.. పేదలకు మంచి చేస్తున్న ఆర్డీటీ గురించి త్వరలో మంచి వార్త వింటారని చెప్పారు.జగన్ మోహన్ రెడ్డి చీప్ రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. మెరుగైన సేవలు కోసమే పీపీపీ మోడల్ అని స్పష్టం చేవారు. ప్రపంచం ఓ వైపు పోతుంటే జగన్.. ఏపీని వెనక్కి లాగాలని చూస్తున్నారని విమర్శించారు. ఊరందరిదీ ఓ దారి అయితే ఉలిపికట్టది ఓ దారి అన్న చందంగా జగన్ తీరు ఉందంటూ మంత్రి ఎద్దేవా చేశారు.అంతకు ముందు.. సూపర్ జీఎస్టీ సేవింగ్స్‌లో భాగంగా మెడికల్ షాపుల్లో ధరలను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఆనంద్ పరిశీలించారు. మెడికల్ షాపుల్లో గతం కంటే తగ్గిన ధరలను మంత్రి కేశవ్ చూపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీలను ఎక్కడ ప్రైవేటీకరణ చేయడం లేదన్నారు. పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయడం కోసం మరింత మెరుగైన సేవలు అందించడానికి ఈ ప్రయత్నమన్నారు. చీప్ పాలిటిక్స్ చేయడం జగన్ మార్చుకోవాలని.. పీపీపీ మోడల్ అనేది సరైన నిర్ణయమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు జిల్లా పర్యటన అనేది సూపర్ జీఎస్టీ సేవింగ్స్‌లో భాగమని మంత్రి పయ్యవుల కేశవ్ పేర్కొన్నారు.

# మైనారిటీల్లో వెలుగులు, మార్పులకు కారణం ప్రధాని



**విజయవాడ, అక్టోబర్ 9:** మైనారిటీ మోర్చాలో బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీని మరింత బలోపేతం చేశారని మంత్రి సత్యకుమార్ యాదవ్అన్నారు. గురువారం నాడు బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా సయ్యద్ భాషా ప్రమాణ స్వీకారోత్సవ సభలో మంత్రి మాట్లాడుతూ... నాలుగు సంవత్సరాలుగా మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులుగా బాజీ బీజేపీ పార్టీ సిద్ధాంతాలని ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు. అలాగే సోదరులు సయ్యద్ బాషా కూడా పార్టీలో చురుగ్గా పని చేస్తూ విస్తృత స్థాయిలో పని చేస్తారని ఆశిస్తున్నామన్నారు. గతంలో మైనారిటీ వారి పరిస్థితి ఏవిధంగా ఉండేదో ప్రస్తుతం ఏవిధంగా ఉందో తెలుస్తోందని మంత్రి వెల్లడించారు. మైనారిటీ వర్గాల వారికీ సమాజంలో సమాన ప్రాతినిధ్యం కలిగేలా బీజేపీ కృషి చేసిందని చెప్పుకొచ్చారు.కులం మతం చూడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటికి కుళాయి నీరుని అందిస్తుందన్నారు. ఆ విధంగా ప్రధాని మోదీ అనేక సంక్షేమ పథకాలను కులం మతం చూడకుండా పేద మధ్య తరగతి ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. మైనారిటీ పిల్లల చదువు దగ్గర నుంచి ఉద్యోగాలు, పెళ్లి చేసే వరకు ఇలా అనేక సంక్షేమ పథకాలని మైనారిటీ వర్గాల వారికి ఎన్డీఏ ప్రభుత్వం కలిపిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు మైనారిటీ వర్గాల వారిని కేవలం ఓటు బ్యాంక్ వరకు మాత్రమే చూశారని.. కానీ బీజేపీ ప్రభుత్వం మాత్రం వారి అభ్యున్నతికి అభివృద్ధికి కృషి చేసిందన్నారు. దేశంలో ఉన్న ప్రజలందరినీ కాపాడుకోవాలనే ఉద్దేశంతో ప్రధాని మోదీ పని చేస్తున్నారని మంత్రి చెప్పారు.భర్త వదిలేస్తే వారి పరిస్థితి రోడ్డు మీద పడకుండా మైనారిటీ వారికి ప్రధాని మోదీ కుటుంబ పెద్దగా బాధ్యత తీసుకున్నారన్నారు. ముస్లిమ్స్ మైనారిటీ జీవితాల్లో ప్రధాని మోదీ వెలుగులు, మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ దేశంలో ప్రధాని మోదీ బాధ్యతలు తీసుకున్న దగ్గర నుంచి కులం మతం చూడకుండా ఒక సేవకుడిలా మాత్రమే పని చేశారని కొనియాడారు. అక్క చెల్లెల్ల ఆత్మ గౌరవం నిలబెట్టేలా ఇంటింటికి మరుగు దొడ్ల నిర్మాణం చేపట్టారన్నారు. మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులుగా బాషా.. బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరుకుంటున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రతీ అంశాలను అమలు చేసిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# జగన్‌పై దళిత సంఘాల ఆగ్రహం పర్యటన అడ్డుకుంటామంటూ



**అమరావతి:** ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటనకు దళిత సంఘాల నుంచి నిరసన సెగ తగిలింది. డాక్టర్ సుధాకర్ కుటుంబానికి జగన్ క్షమాపణలు చెప్పాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. క్షమాపణలు చెప్పకపోతే జగన్ పర్యటనను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. డాక్టర్ సుధాకర్ కు అవమానం జరిగిందంటూ నర్సీపట్నంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మాస్క్ ఇవ్వలేని వాళ్లు..మెడికల్ కాలేజీలపై మాట్లాడటమా అంటూ దళిత సంఘాల నేతలు జగన్ ను ప్రశ్నిస్తున్నారు. మొత్తంగా మాజీ సీఎం జగన్ నర్సీపట్నం పర్యటనపై ఆసక్తి నెలకొంది.ఇక జగన్ నర్సీపట్నం పర్యటన విషయానికి వస్తే... వైసీపీ ప్రభుత్వం నిర్మించిన నర్సీపట్నం మెడికల్ కాలేజీని ఆయన సందర్శించనున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించేందుకు లేదా అమ్మేయడానికి ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జగన్ ఈ పర్యటన చేపట్టినట్లు వైసీపీ వర్గాలు తెలిపాయి.జగన్ పర్యటనకు పోలీసులు కీలక ఆదేశాలు జారీ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మత్తు వైద్యుడు సుధాకర్‌ను వేధింపులకు గురిచేశారని, తీవ్ర మనస్తాపానికి గురై దళిత మేధావి సుధాకర్ ఆత్మహత్య చేసుకున్నాడని దళిత నాయకులు ఆరోపించారు. ఒక దళిత మేధావికి జగన్‌రెడ్డి చేసిన సన్మానం, జగన్‌రెడ్డి ప్రభుత్వంతో పోరాడి అలసిపోయి ఆగిన దళిత గుండె అంటూ డాక్టర్ సుధాకం ఫొటోలతో ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు. జగన్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు.నర్సీపట్నం నియోజకవర్గంలో మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ జాతీయ, రాష్ట్ర హైవేలపై గుమిగూడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కోరారు. ఇటీవల తమిళనా డులోని కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘట నను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. జగన్ పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల మార్గదర్శకాలను నిర్వాహకులు పాటించాల న్నారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కుంటే నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రజలందరూ పోలీస్ శాఖ సూచనలు, మార్గదర్శకాలను కచ్చితంగా పాటించి, శాంతి భద్రతలను కాపాడటంలో భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాడివేడి చర్చ



హైదరాబాద్: తెలంగాణ హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల అంశంపై రెండో రోజు విచారణ ప్రారంభమైంది. ఇరువర్గాలు ధర్మాసనం ఎదుట వాడివేడి వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు మెదలుపెట్టారు. సమగ్ర సర్వే చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని కోర్టుకు ఆయన తెలిపారు. డోర్ టు డోర్ సర్వేకు అన్ని పార్టీలు మద్దతి చ్చాయని పేర్కొన్నారు. అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం ప్రకారమే సర్వే జరిపామని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో 57.6 శాతం బీసీ జనాభా ఉందని తేలిందని హైకోర్టుకు ఏజీ సుదర్శన్‌రెడ్డి వివరించారు. సర్వే డేటా ఆధారంగానే రిజర్వేషన్లు ఖరారు చేశారని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ నిర్ణయించిందని చెప్పారు. బీసీ బిల్లుపై ఒక్క పార్టీ కూడా అభ్యంతరం తెలపలేదని గుర్తు చేశారు. బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలపలేదు కాబట్టి.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బిల్లు ఆమోదం పొందినట్టే అని వివరించారు. ఒకవేళ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపి ఉంటే.. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నోటిపై చేసి ఉండేదని అన్నారు. మార్చి నుంచి గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉందని తెలిపారు. గవర్నర్ గడువులోపు ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుందని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. ప్రత్యేకంగా నోటిఫై చేయాల్సిన అవసరం లేదని ఆయన గుర్తు చేశారు. వాదనల నేపథ్యంలో బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిందా? అని హైకోర్టు ప్రశ్నించింది. దానికి సుదర్శన్ రెడ్డి సమాధానం చెబుతూ.. ఎలాంటి అభ్యంతరం లేకుండా ఆమోదించిందని స్పష్ట చేశారు. అలాగే.. ఇందిరా సహాని కేసుపై ఏజీ సుదర్శన్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వేరు.. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు వేరని తేల్చి చెప్పారు. ఇందిరా సహాని కేసు విద్య, ఉద్యోగాలకు సంబంధించినదని పేర్కొన్నారు. సహాని కేసు స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తించదని ఉద్ఘాటించారు. రాజకీయ రిజర్వేషన్ల కోసం మాత్రమే జోవో తెచ్చామని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిందని తెలిపారు. ఈ సమయంలో కోర్టుల జోక్యం సరికాదని సూచించారు. శాస్త్రీయ సమాచారంతో రిజర్వేషన్లు తీసుకొచ్చామని నొక్కిచెప్పారు. ఏ రాష్ట్రం దగ్గర శాస్త్రీయ సమాచారం లేదని ఏజీ సుదర్శన్‌రెడ్డి తన వాదనలు ముగించారు.

అనంతరం సీనియర్ న్యాయవాది రవివర్మ ప్రభుత్వం పక్షాన వాదనలు కొనసాగించారు. 50 శాతం రిజర్వేషన్లు దాటొద్దని రాజ్యాంగంలో ఎక్కడా లేదని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం రిజర్వేషన్లు 50 శాతం దాటి పెంచుకోవచ్చని పేర్కొన్నారు. 85 శాతం జనాభా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 67శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. 15 శాతం జనాభా ఉన్న ఓసీలకు 33 శాతం స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉందని రవివర్మ స్పష్టం చేశారు.

## మద్యం షాపుల దరఖాస్తుకు 18 వరకు గడువు



హైదరాబాద్: చార్మినార్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2025-27 సంవత్సరానికి గాను మద్యం షాపుల నిర్వహణకు లైసెన్స్ పొందడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చార్మినార్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. రిటైల్ మద్యం షాపుల నిర్వహణకు 2025 డిసెంబర్ ఒకటో తేదీ నుంచి 2027 నవంబర్ 30 వ తేదీ వరకు నడిపించుకోవడానికి కొత్త లైసెన్సులను పొందడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. 21 సంవత్సరాల కంటే ఎక్కువ వయసు కలిగిన వారు ఎవరైనా రూ. మూడు లక్షలు (నాన్ రిఫండబుల్) చెల్లించి ఈ నెల 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. షాపు కేటాయింపు పొందిన వారికి లైసెన్సు రెండేళ్ల పాటు చెల్లుబాటు అవుతుందన్నారు. మద్యం దుకాణాల కోసం తమ దరఖాస్తులను సంబంధిత డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్,ఎక్సైజ్, తెలంగాణ రాష్ట్రం కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. హైదరాబాద్‌జిల్లాకు సంబంధించిన మద్యం దుకాణాల దరఖాస్తులు నాంపల్లిలోని అబ్కారీ భవన్‌లో నాలుగో అంతస్తులో స్వీకరించబడతాయన్నారు.

# నిరుద్యోగుల ఉసురుపోసుకోవద్దు




హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడుతూ వారు ఉసురుపోసుకోవద్దని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. గన్‌పార్క్ అమరవీరుల స్తూపం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల త్యాగఫలితమే ప్రత్యేక తెలంగాణ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంతానికి పోయి గ్రూప్-1 అభ్యర్థుల ఉద్యోగాల విషయంలో డివిజన్ బెంచ్ హైకోర్టు, ఆపై సుప్రీంకోర్టుకు వెళ్లి బేషజాలకు పోవద్దన్నారు. ప్రభుత్వం చేసిన నియామక ప్రక్రియలో ప్రతి అడుగులో తప్పులు ఉన్నాయని విమర్శించారు. ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అశోక్‌నగర్‌లో పర్యటించి నిరుద్యోగులకు ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. ప్రభుత్వం పారదర్శకంగా పరీక్షలు పెట్టి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అమలు చేయడంలో విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పాత ఉద్యోగాలను ఇచ్చి కొత్త ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగులు, విద్యార్థులను మోసం చేస్తోందన్నారు. ఈ విషయ ంలో ప్రొఫె సర్ హరగోపాల్ మాట్లాడాలన్నారు. మిమ్మల్ని చూసి విద్యార్థులు, నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, వారికి అన్యాయం చేయవద్దన్నారు. కోర్టుల్లో నిరుద్యోగుల ఆవేదనను జడ్జీలకు అర్థమయ్యేలా పోరాటం చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు రద్దు చేసి మళ్లీ కొత్త పరీ క్షలు నిర్వహించాలని ఆమె డి మాండ్ చేశారు. కార్యక్రమ ంలో విద్యార్థులు, నిరుద్యో గులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం డౌన్ డౌన్

## హైకోర్టు వద్ద బీసీ నేతల నినాదాలు



హైదరాబాద్ : రాష్ట్ర హైకోర్టు వద్ద బీసీ సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. సీఎం డౌన్ డౌన్ అంటూ కోర్టు వద్ద బీసీ సంఘాలు నేతలు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్లే బీసీలకు అన్యాయం జరిగింది అని బీసీ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. బీసీలకు పదవులు వస్తుంటే అగ్రకులస్తులు ఓర్వలేకపోతున్నారు అని వారు మండిపడ్డారు. బీసీల నోటి కాడ ముద్దను లాక్కున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రి పదవులు మొత్తం అగ్రవర్ణాలకే. కనీసం ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ పదవులైనా బీసీలకు దక్కొద్దా..? అని ప్రభుత్వాన్ని బీసీ నేతలు నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. జీవో అమలును నిలిపివేస్తూ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాలకు దాఖలుకు పిటిషనర్లకు 2 వారాల గడువు విధించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు కోర్టు వాయిదా వేసింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. బీసీ రిజర్వేషన్లపై రెండు రోజుల పాటు హైకోర్టులో సుదీర్ఘ విచారణ కొనసాగిన సంగతి తెలిసిందే

# స్థానిక సంస్థల ఎన్నికలు సీఎం కీలక ఆదేశాలు




హైదరాబాద్, అక్టోబర్ 9: ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. (గురువారం) కాంగ్రెస్ నేతలతో పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ పక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసిన పీసీసీ ఛీఫ్. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఫైనల్ చేయాలని సూచించారు పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల ప్రక్రియకు సమయం కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. గాంధీ భవన్‌లో లీగల్ అంశాలను నివృత్తి చేసేందుకు కో- ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని నేతలకు తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీ చైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని.. అప్పటివరకు వాటిపై రాజకీయంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని సీఎం ఆదేశించారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగే వాదనలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసుపై పీసీసీ అధ్యక్షుడు పర్యవేక్షణ చేయాలని సీఎం తెలిపారు. కోర్ట్ తీర్పు తరవాత తదుపరి కార్యాచరణ కోసం రాత్రికి మరో సమావేశం ఉంటుందన్నారు. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## బీసీలకు తీరని అన్యాయం

## తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తాం



హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘం అధినేత ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రంలోగా స్పందించకపోతే తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. హైకోర్టు వద్ద ఆర్ కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియను రెండు వారాల పాటు ఆపడమనేది దురదృష్టకరం. ఎందుకంటే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్నికలను ఆపొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు ఎన్నికలను వాయిదా వేయడం తాము తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తుంది. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. నోటికాడి అన్నం ముద్దను లాక్కున్నారు. నిన్నటి నుంచి విచారణ జరిపిన కోర్టు.. మరో రెండు రోజులు సమయం తీసుకుని ఇంకా విస్తృతంగా విచారణ చేపట్టాల్సి ఉండే. ఎందుకు ఆదరబాదరగా స్టే విధించాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం అని ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. సాయంత్రంలోగా ప్రభుత్వం స్పందన ఏంటో చూస్తాం. తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి రాష్ట్రాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. బీసీల్లో ఏంతో చైతన్యం వచ్చింది.. ఊరురా స్పందన తెలుపుతాం. సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. సాయంత్రంలోగా ప్రకటించాలి. లేదంటే పెద్ద ఎత్తున బంద్ నిర్వహిస్తాం. దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుంది. ఏం తమాషాగా ఉందా..? బీసీలంటే అంత చులకనగా ఉందా..? ముఖ్యమంత్రి పదవులు రావు మంత్రి పదవులు రావు.. లేక లేక సర్పంచ్ అవకాశం వస్తే వాటిని కూడా లాగేసుకోవడం సరికాదు. ఈ సమాజంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. స్టే విధించడం చాలా దురదృష్టకరం. రేపట్నుంచి రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే స్పందించిన కాంగ్రెస్ నేతలు




హైదరాబాద్, అక్టోబర్ 09: రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9తో పాటు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధించిచడంపై కాంగ్రెస్ నేతలు ఒక్కొక్కరుగా స్పందిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎవరు చేయలేని సాహసం చేసిందని వ్యవసాయ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇంటింటికి తిరిగి కులగణనం చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల రూపొందించామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ - బీజేపీ ఒక్కటై బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీలకు న్యాయం జరగాలనిఅభిప్రాయపడ్డారు. %దీ=ా%, బీజేపీ పార్టీలు ఒక్కటై బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నాయని ఆరోపించారు. స్థానిక ఎన్నికలకు హైకోర్టు స్టే విధించడంపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. బీసీలకు 42 శాతంపై అన్ని పార్టీలు మద్దతు ఇచ్చిన కూడా స్టే విధించడం విచారకరమని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ కొలిక్కి వచ్చిందనుకున్నాం.. కానీ కోర్టు తీర్పు ఊహించలేదని చెప్పారు. ఎక్కడ ఇబ్బంది లేకుండా కులగణన పూర్తి చేసి బీసీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. బీసీల నోటి కాడ కూడు లాగేయడం శోచనీయమని పేర్కొన్నారు. నోటి కాడ ముద్ద ఎవరు లాగేసారో కోర్ట్ తీర్పు కాపీ వచ్చాక చెబుతామని హెచ్చరించారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీ బిడ్డలు అధైర్య పడాల్సిన అవసరం లేదని. .కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బీసీ రిజర్వేషన్ బిల్లును రెండు సభల్లో పాస్ చేసి గవర్నర్ కు పంపించామని.. గవర్నర్ బిల్లు పాస్ చేయకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ఏబీఎన్ తో మాజీ ఎంపీ వీ. హనుమంత రావు మాట్లాడారు. కోర్టు తీర్పు చాలా బాధ కలిగించిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తమ నోటి దగ్గరి ముద్దను లాక్కున్నారని మండిపడ్డారు. తారిఖ్ పే తారిఖ్ అని కోర్టు మరో తారిఖ్ ఇచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం తరపున చేయాల్సింది చేశామని చెప్పారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే సమయంలో తాము అడ్డుకోలేదని.. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే అడ్డుకుంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థలో బీసీలు వచ్చే వరకు తమకు అన్యాయం జరుగుతూనే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరమని కాంగ్రెస్ నేత, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'హైకోర్టు తీర్పుతో చాలా నిరాశ చెందాం. బీసీ రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసింది. కేంద్రం సహకరించకపోయినా, గవర్నర్ పట్టించుకోకపోయినా, ప్రతిపక్షాలు కలిసి రాకపోయినా సీఎం రేవంత్ రెడ్డి ఒంటరి పోరాటం చేశారు. కులగణనతో పాటు డెడికేటెడ్ కమిషన్ వేసి బీసీల లెక్క తేల్చాము. బీసీల నోటికాడి బువ్వ అందకుండా పోయింది.. అయినా మేం నిరాశ చెందం.. పోరాటం కొనసాగుతుంది. తప్పకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి పెడుతాం. బీసీలు ఎవరూ అధైర్యపడొద్దు.. సీఎం రేవంత్ నాయకత్వంలో తప్పనిసరిగా రిజర్వేషన్లు సాధించుకుందాం' అని అన్నారు.

## సామాజిక పురోగతికి సోషలిజమే మార్గం




హిమాయత్‌నగర్,అక్టోబర్9 : విప్లవ పోరాట యోధుడు చేగువేరా జీవితం యువతకు ఆదర్శమని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, రాష్ట్ర కార్యానిర్వహక అధ్యక్షుడు ఎన్. శ్రీకాంత్,నగర అధ్యక్షుడు ఆర్.బాలకృష్ణ అన్నారు. చెగువేరా వర్ధంతి సందర్భంగా గురువారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్ వద్ద చెగువేరా చిత్ర పటానికి పలు వురు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెరిల్లా పోరాటాన్ని ఉధృతం చేసి ప్రజలను బానిసత్వం నుంచి విముక్తి చేసిన గొప్ప యోధుడు చేగువేరా అని కొనియాడారు. సామాజిక పురోగతికి సోషలిజమే మార్గమన్నారు.క్యూబా దేశంలో విద్య, వైద్యం ఉచితమని, ఈ దేశాన్ని ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచ దేశాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. చెగువేరా ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం యువత పాటు పడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర ఉపాధ్యక్షుడు కాంపల్లి కల్యాణ్, నేతలు అరుణ్, సుశాంత్, ప్రతిమ, ప్రభాకర్, సంజీవ్ పాల్గొన్నారు.

# అవసరానికి వాడుకుని ఆ తర్వాత చంపేశాడు




ఖమ్మం రూరల్, అక్టోబర్ 09 : ఖమ్మం జిల్లా కేంద్రంలో గల నెలలో జరిగిన హత్య కేసును పోలీసులు విజయవంతంగా చేధించారు. కేసు వివరాలను గురువారం ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి ఇతర అధికారులతో కలిసి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పరిమి అశోక్ కొంతకాలంగా ఖమ్మం జిల్లాలో నివాసం ఉంటున్నాడు. ఖమ్మం అర్బన్ మండలం పల్లెలో వంగతోట సాగు చేసేవాడు. సాగులో నష్టాలు రావడం, అప్పులపాలు కావడంతో ప్రత్యామ్నాయ వ్యాపారం చేసేందుకు ఖమ్మం వచ్చాడు. ఈ క్రమంలో ఖమ్మం నగర కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆయా గా పనిచేసే కొమ్ము నగ్మాతో అశోక్‌కు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త శారీరక సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలోనే ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన గట్ల వెంకటేశ్వర్లు గ్రంథాలయం వద్ద అశోక్‌కు పరిచయం అయ్యాడు. కాలక్రమంలో వీరి పరిచయం స్వలింగ సంపర్కానికి దారితీసింది. అశోక్ రూమ్ కు వెంకటేశ్వర్లు తరచూ వచ్చిపోతుండేవాడు. వచ్చిన ప్రతిసారి అశోక్ కు ఆర్థిక సహకారం చేసేవాడు. అయితే ఏక మొత్తంలో ఒకేసారి వెంకటేశ్వర్లును చంపి అతడి వద్ద ఉన్న బంగారం, ఇతర ఆస్తులను చేజిక్కించుకోవాలనే దురుద్దేశ్యంతో అశోక్ కుట్రకు తెరలేపాడు. ఈ క్రమంలో బాలపేటలో తాను వ్యవసాయం చేస్తున్న సమయంలో పరిచయమైన పెంటి కృష్ణయ్య సహకారం తీసుకున్నాడు. వెంకటేశ్వర్లును ఎలా చంపాలి, చంపిన తర్వాత శరీర భాగాలను గుర్తు తెలియని ప్రదేశాల్లో ఎలా వేయాలి అనే అంశాలను యూట్యూబ్‌లో సెర్చ్ చేశాడు. గత నెల 15వ తేదీన వెంకటేశ్వర్లు యాథావిధిగా అశోక్ రూమ్‌కు వచ్చి పడుకున్నాడు. నిద్రలో ఉన్న వెంకటేశ్వర్లును తెల్లవారుజామున అతి కిరాతంగా అశోక్ నరికి చంపాడు. మెడపై పలుమార్లు నరికి తల మొండెం వేరు చేశాడు. ఆ సమయంలో నగ్మాను రూమ్ బయట కాపలాగా ఉంచాడు. శరీరాన్ని ముక్కలుగా నరికిన తర్వాత ఆ భాగాలను ప్లాస్టిక్ కవర్లలో కట్టి కరోనావ్ గిరి ప్రాంతంలో పొదలు, చెత్తలో విసిరేశాడు. ఆ తర్వాత గదిలోని రక్తపు మరకలను శుభ్రపరిచినట్లు విచారణలో తేలిందని ఏసీపీ తెలిపారు. నిందితులు ఏ-1 పరిమి అశోక్, ఏ-2 కొమ్ము నగ్మా, ఏ-3 పెంటి కృష్ణపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# చేదుగా ఉండే ఈ ఆహారాలను దూరం పెట్టకండి..
## వీటితో ఎన్నో లాభాలు ఉంటాయి..!

ప్రస్తుత తరుణంలో చాలా మంది కేవలం తీపి రుచికే అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు. తీపి పదార్థాలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టం ఉంటుంది. అందుకనే ఇతర రుచులు ఉండే ఆహారాలను తక్కువ తింటుంటారు. అయితే వాస్తవానికి తీపి పదార్థాలను అతిగా తినడం మంచిది కాదు. ఆయుర్వేదం కూడా రోజూ మనం అన్ని రకాల రుచులు కలిగిన ఆహారాలను తినాలని చెబుతుంటుంది. కనుక అన్ని రుచులను మనం ప్రతి రోజూ తీసుకోవాల్సి ఉంటుంది.అయితే కొందరు చేదు రుచిని పక్కన పెడుతుంటారు. చేదుగా ఉండే ఆహారాలను కనీసం ముట్టుకోరు. కానీ వీటిని తింటే అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. చేదుగా ఉండే ఆహారాలను కూడా తరచూ తినాల్సి ఉంటుంది. ఈ పదార్థాలు మనకు కలిగే పలు వ్యాధులను నయం చేస్తాయి. ప్రస్తుత తరుణంలో చాలా మంది కేవలం తీపి రుచికే అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు. తీపి పదార్థాలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టం ఉంటుంది. అందుకనే ఇతర రుచులు ఉండే ఆహారాలను తక్కువ తింటుంటారు.



**ఉసిరికాయలు..**

ఉసిరికాయలు అంటే చాలా మందికి ఇష్టమే. చాలా మంది నేరుగా వీటిని తింటుంటారు. కొందరు వీటితో పులిహోర, పచ్చడి, పప్పు వంటివి చేస్తుంటారు. అయితే ఉసిరికాయల్లో సహజంగానే పులుపు అధికంగా ఉంటుంది. కానీ వాస్తవానికి ఇవి కాస్త చేదు రుచిని కూడా కలిగి ఉంటాయి. కనుక ఉసిరికాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. దీని జ్యూస్‌ను కూడా తాగవచ్చు. ఉసిరికాయల్లో విటమిన్ సితోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. శరీరంలోని వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఉసిరికాయలు యాంటీ ఏజింగ్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక వీటిని తీసుకుంటే చర్మ కాంతి పెరుగుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. కలబంద రసం కూడా కాస్త చేదు రుచిని కలిగి ఉంటుంది. కనుక దీన్ని కూడా ఆహారంలో భాగం చేసుకోవాల్సి ఉంటుంది.

**కలబంద, పసుపు..**

కలబందలో విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కలబంద రసాన్ని తాగుతుంటే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇక పసుపును మనం నిత్యం వంటల్లో వేస్తుంటాం. ఇది కూడా చేదు రుచినే కలిగి ఉంటుంది. పసుపుతో టీ తయారు చేసి తాగవచ్చు. లేదా పాలలో పసుపు కలిపి తాగవచ్చు. పసుపులో యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. పసుపులో ఉండే కర్ క్యుమిన్ అనే సమ్మేళనం రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీంతో వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది.

**వేపాకులు..**

వేపాకులు చేదుగా ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ వీటిని కూడా తరచూ తినాలి. ముఖ్యంగా రోజూ ఉదయాన్నే పరగడుపునే వేపాకులను తింటే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. చర్మం ఆరోగ్యంగా ఉండడంతో పాటు షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. కాకరకాయ కూడా చేదుగా ఉంటుందనే విషయం తెలిసిందే. దీన్ని తీసుకుంటున్నా కూడా షుగర్, కొలెస్ట్రాల్, అధిక బరువును తగ్గించుకోవచ్చు. దీంతో బీపీ కూడా అదుపులోకి వస్తుంది. ఇక చేదుగా ఉండే మరొక పదార్థం మెంతులు. వీటిని రాత్రి పూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. అనేక రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు.ఇలా పలు రకాల చేదు ఆహారాలను తరచూ తింటుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

# అనేక వ్యాధులను తగ్గించే కరక్కాయ..
## దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?

ఆయుర్వేదంలో త్రిఫలాలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్న సంగతి తెలిసిందే. త్రిఫలాలు అంటే.. కరక్కాయ, తానికాయ, ఉసిరికాయ లను త్రిఫలాలుగా పిలుస్తారు. ఈ మూడింటినీ సమ పాళ్లల్లో కలిపి తయారు చేసిన త్రిఫల చూర్ణాన్ని ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఆయుర్వేదంలో త్రిఫలాల కు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్న సంగతి తెలిసిందే. త్రిఫలాలు అంటే.. కరక్కాయ, తానికాయ, ఉసిరికాయలను త్రిఫలాలుగా పిలుస్తారు. ఈ మూడింటినీ సమ పాళ్లల్లో కలిపి తయారు చేసిన త్రిఫల చూర్ణాన్ని ఔషధంగా ఉపయోగిస్తుంటారు. అయితే త్రిఫలాల్లో ఒకటైన కరక్కాయను నేరుగా తీసుకోవచ్చు. దీన్ని త్రిఫల చూర్ణంలో భాగం చేయాల్సిన పనిలేదు. కరక్కాయను పొడి చేసి నేరుగా తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పలు రకాల వ్యాధులను తగ్గించేందుకు కరక్కాయ ఎంతగానో పనిచేస్తుంది. కరక్కాయను ఏ విధంగా ఉపయోగిస్తే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.



**జీర్ణ వ్యవస్థకు..**

కరక్కాయను తినడం వల్ల మన జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. కరక్కాయ జీర్ణక్రియను పెంపొందిస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. విరేచనం సాఫీగా అయ్యేలా చేస్తుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కరక్కాయ సహజసిద్ధమైన డిటాక్సిఫైర్‌లా పనిచేస్తుంది. శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతుంది. దీని వల్ల అనేక రోగాల బారి నుంచి బయట పడవచ్చు. ఆరోగ్యంగా ఉంటారు. కరక్కాయను తరచూ తీసుకుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు, క్రిములకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

**వాపులు, నొప్పులు..**

కరక్కాయలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల దీన్ని తీసుకుంటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ లేదా గౌట్ ఉన్నవారికి కరక్కాయ ఎంతగానో మేలు చేస్తుంది. ఆయా వ్యాధుల నుంచి బయట పడవచ్చు. కరక్కాయ మన శ్వాసకోశ వ్యవస్థకు కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది దగ్గు, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. వాపుల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. దీంతో ముక్కు దిబ్బడ కూడా తొలగిపోతుంది. కరక్కాయ మన హృదయ సంబంధ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. దీంతో శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె కండరాలు బలంగా మారుతాయి. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

**లివర్ ఆరోగ్యానికి..**

కరక్కాయ లివర్ ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరుస్తుంది. లివర్ శుభ్రంగా మారేలా చేస్తుంది. దీన్ని తింటుంటే లివర్‌లోని వ్యర్థాల, టాక్సిన్లు బయటకుపోతాయి. ఫ్రీ ర్యాడికల్స్, టాక్సిన్ల వల్ల లివర్‌కు కలిగే నష్టం నివారించబడుతుంది. అలాగే చర్మాన్ని సంరక్షించే గుణాలు కూడా కరక్కాయలో ఉంటాయి. మొటిమలు, గజ్జి, తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలను కరక్కాయ తగ్గిస్తుంది. కరక్కాయలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీని వల్ల వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ఇలా కరక్కాయతో మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు. దీన్ని పొడిగా చేసి కూడా ఉపయోగించవచ్చు. లేదా చిన్న ముక్కను నోట్లో వేసుకుని చప్పరిస్తూ రసం మింగవచ్చు. ఇలా కరక్కాయను తీసుకుంటే పైన తెలిపిన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఈ కొత్త ఏడాదిలో ఈ తప్పులు మాత్రం అస్సలు చేయకండి!

కొత్త ఏడాది వస్తోందంటే చాలు.. మనలో చాలామంది ఏవేవో తీర్మానాలు చేసేస్తూంటాం. జనవరి మొదలు ఇది చేసేద్దాం.. అది చేసేద్దాం అని ఎన్నో కలలు, దృఢ నిర్ణయాలు తీసుకుంటాం. అయితే వాటిల్లో 80 శాతానికిపైగా నిర్ణయాలు మొదటి నెల ముగిసేలోగానే అటకెక్కేస్తాయి. కొత్త ఏడాది వస్తోందంటే చాలు.. మనలో చాలామంది ఏవేవో తీర్మానాలు చేసేస్తూంటాం. జనవరి మొదలు ఇది చేసేద్దాం.. అది చేసేద్దాం అని ఎన్నో కలలు, దృఢ నిర్ణయాలు తీసుకుంటాం. అయితే వాటిల్లో 80 శాతానికిపైగా నిర్ణయాలు మొదటి నెల ముగిసేలోగానే అటకెక్కేస్తాయి. అలాంటి వాటిల్లో డబ్బులు ఆదా చేయాలనేది కూడా ప్రధానంగా ఉంటుంది. కానీ ఖర్చు చేసే విషయంలో మాత్రం వెనక్కి తగ్గం. అలా అదనపు ఆదాయం, ఖర్చుల నియంత్రణలో క్రమశిక్షణ పాటించకపోతే ఇబ్బందులు తప్పవు. అందుకే ఈ నూతన సంవత్సరంలో ఈ పొరపాట్లు అస్సలు చేయకండి.

**ప్లానింగ్‌పై అశ్రద్ధా..**

ప్రతీ ఒక్కరికీ ప్లాన్ తప్పక అవసరం. ఈ ఏడాది ప్రపంచమంతటా ఉద్యోగ కోతలు, మాంద్యం, ద్రవ్యోల్బణమే. ఏ రంగం లో పనిచేస్తున్నా.. వీటి ప్రభావం నుంచి బయట పడే అవకాశం మాత్రం లేదు. అందుకే వచ్చే ఏడాది ఆరంభంలో మనం చేసే కొద్దిపాటి ప్లానింగ్ మనల్ని, మన కుటుంబ సభ్యుల్ని కాస్త నిబ్బరం గా ఉంచుతుంది. చక్కని ఆర్థిక ప్రణాళికతో రాబోయే సమస్యల్ని సులభంగా అధిగమించవచ్చు.

**బీమా కవరేజీ**

ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని దుస్థితిలో ఇప్పుడు మానవ జాతి పడిందంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. ఆరోగ్యంగానే ఉన్నాం.. ఏమవుతుందిలే అన్న దీమా అస్సలు పనికిరాదు. కరోనా దెబ్బకు ఎంతోమంది మంచంపట్టారు. అందుకే ఆరోగ్య బీమాలు తప్పనిసరి. ముఖ్యంగా ఫ్యామిలీ ఫ్లోటర్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని కనీసం పది లక్షలకైనా తీసుకోవాలి. జీవిత బీమా విషయంలో కూడా అజాగ్రత్త వద్దు. మనీబ్యాక్ గురించి వెంపర్లాడకుండా ప్యూర్ టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోండి. మీ ఏడాది జీతానికి పదిరెట్ల కవరేజీ ఉండేలా చూసుకోండి. అంటే మీకు ఏడాదికి రూ.6 లక్షల జీతం ఉంటే.. రూ.60 లక్షలకు పాలసీ తీసుకోండి.

**అత్యవసర నిధి**

గడిచిన 2–3 ఏండ్లుగా ప్రతీ ఒక్కరి ఆదాయంలోనూ ఒడిదుడుకులు సాధారణమైపోయాయి వ్యయ నియంత్రణలో భాగంగా సంస్థలు ఉద్యోగులను తొలగిస్తుండగా, మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చితితో వ్యాపారాలు మందగించిన పరిస్థితి. అందుకే 6 నెలలకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం. నెలనెలా ఇంత మొత్తం ఖచ్చితంగా ఉండి తీరాల్సిందే అని అనుకునేంత నగదునైనా సరే పక్కన ఉంచుకోండి. దీనివల్ల ఆకస్మిక ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కుతాం.

**ఆర్థిక క్రమశిక్షణ**

ఆర్థిక క్రమశిక్షణ అందరికీ తప్పనిసరి. అదుపు తప్పిన ఖర్చులు పతనానికే దారితీస్తాయి. మితిమీరిన రుణాలు మిమ్మల్ని అప్పుల ఊబి లోకి దింపడమేగాక, మీ రుణ చరిత్రనూ మసకబారుస్తాయి. ముఖ్యంగా క్రెడిట్ స్కోర్ రిస్కులో పడుతుంది. అయితే అప్పుల బాధ, క్రెడిట్ కార్డ్ డిఫాల్ట్స్, ఈఎంఐ బౌన్సులు లేకపోతే క్రెడిట్ స్కోర్ సురక్షితమే. కానీ ఈ స్కోర్ పడిపోతూ వస్తోందంటే.. మీలో ఆర్థిక క్రమశిక్షణ కట్టు తప్పుతోందని అర్థం. అందుకే కనీసం మన క్రెడిట్ స్కోర్ 800కంటే పైనే ఉండేలా చూసుకోవాలి. ఎంత ఎక్కువగా ఈ స్కోర్ ఉంటే.. అంత ఈజీగా, తక్కువ వడ్డీరేట్లకే మనకు రుణాలు లభిస్తాయని అర్థం.

**ఇంటి కొనుగోలు**

నూతన సంవత్సరంలో సొంతింటి కల సాకారాన్ని కూడా లక్ష్యంగా పెట్టుకోవచ్చు. అదనపు ఆదాయాలపై దృష్టిపెట్టి ఈ లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకెళ్లండి. అయితే స్థోమతకు మించి ఇండ్ల కొనుగోళ్లకు దిగడం ప్రమాదకరం. మీ బడ్జెట్‌లో కొనుక్కోవడం ఉత్తమం. ఇక గత ఆరు నెలల్లో ఆర్బీఐ 2.25 శాతం వడ్డీరేట్లను పెంచింది. దీంతో ఇప్పటికే ఇండ్ల రుణాలు తీసుకున్నవారిపై పెను భారమే పడింది. అయితే మీ హౌజింగ్ లోన్ టెన్యూర్ ఎంత పెరిగిందో ఒక్కసారి చెక్ చేసుకోండి. పెరిగిన భారం తగ్గించుకోవడానికి సాధ్యమైనంత వరకు ప్రీ–పేమెంట్స్ చేయండి.

**పెట్టుబడులుజి**

మనం ఖర్చు చేయగా మిగిలిన ఎంతోకొంత మొత్తాలను పెట్టుబడులుగా పెడ్తూంటాం. అయితే రియల్ రేట్ ఆఫ్ రిటర్న్ ఎంత ఉందో ఎప్పుడైనా గమనించారా? ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా ఏడాదికి 8 శాతం వడ్డీ లభిస్తోందని అనుకుందాం. ఇందులో నుంచి ద్రవ్యోల్బణం కింద 6 శాతం తీసేయాల్సి ఉంటుంది. పైన చెప్పిన పరిస్థితుల్లో రియల్ రేట్ ఆఫ్ రిటర్న్ కేవలం 2 శాతం మాత్రమే. అందుకే ఇన్‌ఫ్లేషన్‌ను బీట్‌చేసేలా రిటర్నులు ఉండాలి. ఇందుకోసం మన వయస్సు ఆధారంగా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులను పెట్టడం లాభదాయకం.

# ధ్రువ ప్రాంతాల్లోనే ఓజోన్ పొర ఎందుకు క్షీణిస్తోంది.. కారణమిదే!


ఈ విశ్వం అనంతమైనదని మనకు తెలుసు. కోటానుకోట్ల గ్రహాలు అందులో తేలుతూ ఉంటాయనీ తెలుసు. కానీ ఇప్పటివరకూ వాటిలో.. ఎక్కడా బుద్ధిజీవులు ఉన్నట్టు శాస్త్రవేత్తలు నిరూపి ంచలేకపోయారు. ఇంత ప్రత్యేకత పుడమికే ఎందుకు ఉంది? ఈ విశ్వం అనంతమైనదని మనకు తెలుసు. కోటానుకోట్ల గ్రహాలు అందులో తేలుతూ ఉంటాయనీ తెలుసు. కానీ ఇప్పటివరకూ వాటిలో ఎక్కడా బుద్ధిజీవులు ఉన్నట్టు శాస్త్రవేత్తలు నిరూపించలేకపోయారు. ఇంత ప్రత్యేకత పుడమికే ఎందుకు ఉంది? అన్న ప్రశ్నకు 'రేర్ ఎర్త్ హైపోథిసిస్' అనే సిద్ధాంతం జవాబు చెబుతుంది. జీవం ఏర్పడటానికీ, తెలివితేటలు సంతరించుకోవడానికీ, మనుగడ కొనసాగించడానికీ చాలా సంక్లిష్టమైన వాతావరణం కావాలి. ఏదో ఒక్క పరిస్థితి అనుకూలించినంత మాత్రాన ఇది జరగదు. సూర్యుడి నుంచి భూమి ఉండే దూరం, ఆ భూమి వాలుగా తిరగడం, గురుత్వాకర్షణ శక్తి, ఇక్కడి నేల తీరు, నీటి లభ్యత, వాయువుల శాతం అన్నీ కలిసి అరుదైన జీవులు బతికేందుకు కావాల్సిన వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. ఈ పరిస్థితులలో ఓ ముఖ్యమైన వ్యవస్థ– ఓజోన్ పొర. ఈ రక్ష ఛత్రం లేకపోతే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలు మనను తాకుతాయి. నిలువునా దహించేస్తాయి. భూమి నిలువెల్లా మండిపోతుంది. సున్నితమైన మనుషుల చర్మాల మీద ఆ ప్రభావం మరింత ప్రతికూలం. ఒక్కమాటలో చెప్పాలంటే వెల్డింగ్ మంట కింద నేరుగా నిలబడినట్టే! తల్లి గర్భంలోని మాయపొరలా మనల్ని సంరక్షిస్తున్న ఆ ఓజోన్ పొరకు మన చేజేతులారా చిల్లులు పెట్టేస్తున్నాం. ఇది కచ్చితంగా మానవాళి స్వయంకృతాపరాధమే! ఓజోన్ అనే మాట మనకు కొత్త కాదు. ఓ నలభై ఏళ్ల నుంచి రకరకాల కథనాలు వింటూనే ఉన్నాం. ఓజోన్ పొర చిల్లుపడిందనీ, దానికి మానవ తప్పిదాలే కారణాలనీ చదువుతున్నాం. కొన్ని పరిశ్రమలు, కొద్ది దేశాలు కారణంగానే ఇలా జరిగిందన్న బలమైన అభిప్రాయం ఏర్పడింది. కానీ, ఇంట్లో మన మానాన మనం టీవీ చూస్తూ, పని సాగిస్తూ, వంట చేస్తూ, పడుకుంటూ బుద్ధిగా, భద్రంగా ఉండే మన చర్యలు నేరుగా ఆ ఓజోన్ పొరకు చిల్లు పెడుతున్నాయంటే నమ్మలేం, ఒప్పుకోం! కానీ ఇది నిజం. సమష్టిగానూ, ప్రత్యక్షంగానూ మనం చేసే చాలా పనులు ఓజోన్ పొరకు విఘాతం కలిగిస్తున్నాయి. ఈ విషయం గురించి మరింత ప్రచారం చేసేందుకే ఏటా సెప్టెంబరు 16న 'ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు.

**సంతృప్తికరమైన గతం!**

1970లలో కొంతమంది శాస్త్రవేత్తల పరిశోధనతో ఈ ప్రయాణం మొదలైంది. అప్పటికే నిత్యజీవితంలో భాగమైపోయిన 'సీఎఫ్‌సీ' అనే వాయువులు నేరుగా వాతావరణంలోకి కలిసిపోయి, ఓజోన్ పొర వరకూ వెళ్తున్నాయనీ అక్కడి ఓజోన్ అణువులను విచ్ఛిన్నం చేస్తున్నాయని వారు కనుగొన్నారు. ఈ విషయాన్ని పరిశోధించిన కొందరికి నోబెల్ బహుమతి దక్కింది. ఈ విషయాన్ని అటు ప్రభుత్వాలు ఇటు పర్యావరణవేత్తలు తీవ్రంగా పరిగణించడంతో ఓజోన్ పొరకు విఘాతం కలిగించే రసాయనాలను నియంత్రించాలనే ఆచరణ మొదలైంది. 1987లో కెనడాలోని మాంట్రియల్ నగరంలో జరిగిన 'ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం' సమావేశంలో కార్యాచరణకు ప్రణాళిక సిద్ధం చేశారు. అయితే, చాలామందికి ఐక్యరాజ్యసమితి పరిధుల మీదా, ప్రభావం మీదా తీవ్రమైన అపనమ్మకాలు ఉంటాయి. ఈ మాంట్రియల్ ప్రొటోకాల్‌ను అందుకు జవాబుగా భావిస్తుంటారు. కానీ, ఈ విషయంలో అందుకు భిన్నంగా జరగడం విశేషం. ఐరాస సభ్యదేశాలన్నీ ఒక్కతాటి మీదకు రావడమే కాకుండా నాటి ఒప్పందాన్ని చాలా నిబద్ధతతో అమలు చేశాయి. 1980లలో కనిపించిన ఓజోన్ పొర చిల్లు చాలావరకు పూడుకుపోవడమే ఇందుకు నిదర్శనం. 1987 సెప్టెంబర్ 16 నాడు ఈ మాంట్రియల్ ఒప్పందానికి నాంది పలికారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఏటా అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుతున్నారు.

**వెంటాడే శత్రువు సీఎఫ్‌సీ**

రిఫ్రిజిరేటర్లను కనిపెట్టిన కొత్తలో వాటిలో పదార్థాలను చల్లబరిచేందుకు అమోనియా, మీథేన్, సల్ఫర్ డయాక్సైడ్ లాంటి వాయువులను ఉపయోగించేవారు. వీటివల్ల అగ్ని ప్రమాదాలు జరగడం, ఫ్రిజ్‌లో పెట్టిన పదార్థాలు వాసన రావడం లాంటి సమస్యలు ఉండేవి. ఇందుకు విరుగుడుగా క్లోరిన్, ఫ్లోరిన్, కార్బన్ అణువులను కలిపిన సీఎఫ్‌సీలను రూపొందించారు. వీటి తయారీ తేలిక, ప్రమాదాలు తక్కువ. కాబట్టి 1930ల నుంచి విచ్చలవిడిగా వీటి వాడకం మొదలైంది. ఈ సీఎఫ్‌సీకి హైడ్రోజన్ కలిపితే వచ్చే హెచ్‌సీఎఫ్‌సీలు కూడా వినియోగంలోకి వచ్చాయి. ఓ రకంగా వీటి ఆవిష్కరణ సంచలనమే. ఎయిర్ కండిషనర్ లాంటి పరికరాల పనితీరును అవి మార్చేశాయి. సీఎఫ్‌సీ అంటే కేవలం ఒకే పదార్థం కాదు ఇందులో చాలా రకాలుంటాయి.వీటి అణువుల కలయికలో మార్పులు, చేర్పులు చేస్తూ క్లోరోడైఫ్లోరోమీథేన్, క్లోరోఫ్లోరోమీథేన్, బ్రోమోక్లోరోడైఫ్లోరోమీథేన్ ఇలా రకరకాల రసాయనాలను సృష్టించారు. వీటి వాడకం కేవలం ఫ్రిజ్‌లు, ఏసీలకు మాత్రమే పరిమితం కాలేదు. మంటలను ఆర్పేందుకు, ప్యాకింగ్ చేసేందుకు,



యంత్రాలను శుభ్రం చేసేందుకు ఇలా చాలా సందర్భాలలో వినియోగించడం మొదలుపెట్టారు. ఫోమ్ తరహా నిర్మాణం ఏర్పడేందుకు (బ్లోయింగ్ ఏజెంట్), బాటిల్ లోపల ఉన్న ద్రవం వాయువు రూపంలో బయటికి వచ్చేందుకు (ఏరోసోల్) సీఎఫ్‌సీలను విచ్చలవిడిగా వాడేశారు. దీనర్థం మన పరుపుల్లో వాడే ఫోమ్, డియోడరెంట్లకి వాడే స్ప్రే, కుర్చీలకు వాడే ప్లాస్టిక్ అన్నిటిలోనూ సీఎఫ్‌సీ ఉండేదన్నమాట. ఇంత అమాయకంగా కనిపిస్తూ, విశ్వవ్యాప్తం అయిపోయిన సీఎఫ్‌సీలు ఓజోన్‌కు చిల్లుపెడతాయనే ఆవిష్కరణ ప్రపంచానికి ఓ షాక్!

**అనూహ్యమైన నష్టం!**


1980ల నాటికి సీఎఫ్‌సీలతో తయారయ్యే పదార్థాలు కొన్ని లక్షల టన్నులకు చేరుకున్నాయి. ఇవి ఓజోన్ పొరను విచ్ఛిన్నం చేస్తాయనే వాదన ఆశ్చర్యంగా ఉండవచ్చు కానీ జరిగింది అదే. సీఎఫ్‌సీ అణువులు భూమి ఉపరితలాన్ని చేరుకోగానే, సూర్యరశ్మి వల్ల అందులోని క్లోరిన్ అణువు విడిపోతుంది. ఇక ఓజోన్ అనేది మూడు ఆక్సిజన్ అణువుల కలయిక . సీఎఫ్‌సీ నుంచి విడిపో యిన క్లోరిన్ అణువు, లోని ఒక ఆక్సిజన్ కణంతో కలుస్తుంది. దాంతో $O_3$ కాస్తా $O_2$ గా మారిపోయి వాతావరణంలో కలిసిపోతుంది. ఇది ఒకసారి జరిగితే పెద్ద సమస్య కాకపోవచ్చు. మళ్లీ మళ్లీ క్లోరిన్ అణువు విడిపోవడం, అక్కడ ఉన్న ఓజోన్ అణువులను విచ్ఛిన్నం చేయడం ఇలా దాదాపు లక్షసార్లు జరుగుతుందట. అంటే! ఒకే ఒక్క సీఎఫ్‌సీ అణువు వల్ల లక్ష ఓజోన్ అణువులు నాశనం అయిపోతాయి. సీఎఫ్‌సీల కోసం వాడే మరో రసాయనమైన బ్రోమిన్ మరింత ప్రమాదకరమని చెబుతారు. ఇక్కడ మనం గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే ఓజోన్ పొర అని పేరు ఉన్నంత మాత్రాన అది వ్యాపించి ఉన్నంతమేరా దట్టంగా ఓజోన్ అణువులు ఉంటాయని కాదు. అవి ఆ పొరలో తేలుతూ ఉంటాయంతే! ఓ 15 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఆ పొరలోని ఓజోన్ అణువులను కనుక దగ్గరికి నొక్కితే కేవలం మూడు మిల్లీమీటర్ల మందాన మాత్రమే ఆ పొర ఉంటుంది. దీన్నిబట్టి అవి ఎంత అపురూపమో అర్థమవుతుంది.

**నిరంతరం యుద్ధం!**

1970ల నాటికి కానీ సీఎఫ్‌సీల వల్ల జరిగే హాని గురించి లోకానికి తెలియలేదు. అప్పటికే ఆ సాంకేతికతతో వాడే కొన్ని లక్షల ఫ్రిజ్‌లు, ఏసీలు లోకాన్ని ముంచెత్తాయి. పైగా సీఎఫ్‌సీలతో రూపొందించిన పాత వస్తువులను రీసైకిల్ చేసినప్పుడు కూడా కొంత నష్టం జరుగుతుంది. అందుకే ఈ రసాయనాలను పూర్తిగా నిషేధించిన తర్వాత కూడా వాటి ప్రభావం మరో 50 ఏళ్ల వరకూ ఉంటుందని అంచనా. పైగా ఈ సీఎఫ్‌సీ సాంకేతికత మీద ఆధారపడే డ్యూపాంట్ లాంటి కొన్ని సంస్థలు మొదట్లో తమ ఉత్పత్తులు హానికరమనే విషయాన్ని ఒప్పుకోలేదు. కానీ, ఓజోన్ పొర ఎన్నడూ లేనంత దారుణంగా పలచబడిందనే శాస్త్రవేత్తల హెచ్చరికతో ఐరాసలోని సభ్యదేశాలు మాంట్రియల్ ఒప్పందానికి సిద్ధపడక తప్పలేదు. ఆ తర్వాత క్యోటో ప్రొటొకాల్, కిగాలి అమెండ్‌మెంట్ లాంటి మరిన్ని ఒప్పందాలతో సీఎఫ్‌సీ, హెచ్‌సీఎఫ్‌సీ, (hydrochlorofluorocarbons)ల మీద ఉక్కుపాదం మోపాయి. ఇదంతా ఒక్కరోజులో జరిగింది కాదు. అలా సాధ్యమూ కాదు. కొన్ని దశాబ్దాల మేర పరుచుకున్న ప్రయాణమిది. ఇప్పటికీ అనధికారికంగా చైనాలో వీటి వినియోగం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. వైద్యం లాంటి అత్యవసర పరిస్థితుల్లోనూ వీటి వినియోగం ఉంది. కానీ, మునుపటితో పోలిస్తే వాటి ఉనికి దాదాపు 99 శాతం తగ్గిపోయినట్టు గణాంకాలు చెబుతున్నాయి.

**ఓజోన్ పల్చబడితే..**

సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల నుంచి రక్షించే ఓజోన్ పొర కనుక పల్చబడితే భూమ్మీద ఉన్న సకల జీవరాశుల మీదా కచ్చితమైన, స్పష్టమైన ప్రభావం ఉంటుంది. మనుషులులో ఇది చర్మవ్యాధులు, క్యాన్సర్, శుక్లాలు, కంటిచూపు కోల్పోవడం, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం లాంటి సమస్యలకు దారితీస్తుంది. ఎలాంటి రక్షణా లేని జంతువుల శరీరాల మీద దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. నీటిలో తేలియాడే చిన్న నాచులాంటి పదార్థాలను 'ఫైటోప్లాంక్టన్' అంటారు. చిన్న చేపలు వీటిని తినే బతుకుతాయి. వాటిని తిని పెద్ద చేపలు ఇలా సముద్ర జీవుల ఆహర వలయానికి ఈ ఫైటోప్లాంక్టన్స్ చాలా కీలకం. అతినీలలోహిత కిరణాలు వీటిని నాశనం చేస్తాయి. ఫలితంగా సముద్రంలో జీవరాశి తగ్గిపోతుంది. చెట్ల మీద అతినీలలోహిత కిరణాల ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. ఆకుల పరిమాణం తగ్గిపోవడం, అవి సూర్యరశ్మి నుంచి ఆహారం తయారుచేసుకోలేకపోవడం కనిపిస్తుంది. పూలు, పండ్ల ఉత్పత్తి తగ్గిపోతుంది. త్వరగా చీడపీడలకు




గురవుతాయి. ఓజోన్ పొర పల్చబడటం వల్ల కలిగే నష్టాల జాబితా చాలా పెద్దదే. ఒక్కమాటలో చెప్పాలంటే మాత్రం అది ప్రాణాంతకం!

**అయినా మనిషి మారలేదు!**

సీఎఫ్‌సీలను నిషేధించేసినంత మాత్రాన, ఓజోన్ పొర క్షేమంగా ఉన్నట్టు కాదు. తెలిసో, తెలియకో, పట్టించుకోకనో మనం చేసే పనులు, వాడే ఉత్పత్తులు నేరుగా ఓజోన్ పొరకు ఎక్కుపెడుతున్నాయి. ఉదాహరణకు క్లోరిన్ వాడకం! నీళ్లలో బ్యాక్టీరియాను చంపడం దగ్గర నుంచీ, కాగితం తయారీ వరకూ చాలా చోట్ల క్లోరిన్ ఉపయోగిస్తారు. నిస్సందేహంగా ఇది పర్యావరణానికి ప్రమాదకరమే. ఇక బ్రోమిన్ పరిస్థితి కూడా ఇంతే! రంగులు, పురుగుమందులు, మందులు లాంటి ఉత్పత్తులలో బ్రోమిన్ వాడకం విచ్చలవిడిగా కనిపిస్తుంది. ఇప్పటి ఏసీలలో, ఫ్రిజ్‌లలో సీఎఫ్‌సీలు లేవని సంబరపడిపోవడానికి వీల్లేదు. వాటిని విచ్చలవిడిగా వాడటం వల్ల చాలా కరెంటే ఖర్చవుతుంది. మరి ఆ విద్యుత్తును ఎలా ఉత్పత్తి చేస్తున్నాం? ఇప్పటికీ లోకంలో 80 శాతం విద్యుత్తు బొగ్గు, గ్యాస్ లాంటి పరిమిత వనరుల నుంచే తయారుచేస్తున్నారు. వీటిని విద్యుత్తు కిందకి మార్చే ప్రక్రియలో కార్బన్ డై ఆక్సైడ్ లాంటి వాయువులు అంతులేనంతగా వెలువడుతున్నాయి. ఓజోన్ పొరకు చిల్లు పెడుతున్నాయి. డియోడరెంట్ల నుంచి పురుగుమందుల వరకూ 'ఏరోసోల్' అనే సాంకేతికత మీదే ఆధారపడుతున్నాం. ఇలా బటన్ నొక్కగానే, అలా ద్రవం బయటకు చిమ్మాలని మన అంచనా. కానీ, ఈ ప్రక్రియ కోసం చాలా హానికారక రసాయనాలను వాడతారని గమనించం. అంతేకాదు. బాటిల్ నుంచి బయటకు వచ్చిన సూక్ష్మమైన 'ఏరోసోల్స్' గాలిలో తేలియాడుతూ ఉంటాయి. సూర్యకాంతిని అడ్డుకోవడం నుంచి దుమ్మును చేర్చుకోవడం వరకూ ఇవి సవాలక్ష సమస్యలకు దారి తీస్తున్నాయి. రోజురోజుకూ మాంసాహారం పట్ల ఆసక్తి పెరిగిపోతున్నది. అప్పుడప్పుడు తినే అలవాటును మించి మాంసాహారాన్ని భుజిస్తున్నారు. కార్బన్ డై ఆక్సైడ్ కంటే ప్రమాదకరమైన నైట్రస్ ఆక్సైడ్, మీథేన్ పెరిగిపోవడానికి ఇది ముఖ్య కారణం. ఓ అంచనా ప్రకారం మనం ఉత్పత్తి చేస్తున్న మొత్తం నైట్రస్ ఆక్సైడ్‌లో 65 శాతం పశువుల పెంపకం నుంచే వెలువడుతున్నది.

**చిన్నచిన్న చర్యలతో చెక్!**

ఇంధన వనరుల్ని అది కరెంటు కావచ్చు, పెట్రోల్ కావచ్చు! ఎంత తక్కువగా వాడితే అంత మంచిది. చాలామంది బ్యాటరీ వాహనాలు వాడుతున్నాం కదా అని సంబరపడుతుంటారు. కానీ దాన్నికూడా విద్యుత్తుతో చార్జ్ చేయాల్సిందే కదా! ప్రభుత్వాలు సహజమైన లేదా తక్కువ రసాయనాలతో పనిచేసే ఉత్పత్తులను ప్రోత్సహించాలి. ఉదాహరణకు అయస్కాంత క్షేత్ర ఆధారంగా రూపొందించే రిఫ్రిజిరేటర్లలలో ఎలాంటి రసాయనం వాడాల్సిన పనీ లేదు. వాటికి విద్యుత్ కూడా చాలా తక్కువ ఖర్చవుతుంది. మన ఇళ్లలో వాసనలు పోయేందుకు, మరకలు వీడేందుకు ఘాటైన కెమికల్స్ వాడే అలవాటు పెరిగిపోయింది. వీటిలో క్లోరిన్ లాంటి పదార్థాలు చాలా ఎక్కువగా, ప్రమాదకర స్థాయిలో ఉండే అవకాశం ఉంది. వాడిపారేసే (సింగిల్ యూసేజ్) ఉత్పత్తుల వాడకం తగ్గించడం వల్ల వృథా తగ్గడమే కాకుండా, ప్లాస్టిక్ లాంటి పదార్థాల స్థాయి తగ్గుతుంది. భూమికి భారం, కష్టం ఉండవు. రంగులైనా, సుగంధ ద్రవ్యాలైనా, ఆహార పదార్థాలైనా%్ఞ% మన నిత్య జీవితంలో వాడే ప్రతి ఉత్పత్తీ వీలైనంత సహజంగా ఉండేట్లు చూసుకుంటే చాలు. మాంట్రియల్ ఒప్పందం పుణ్యమా అనిఐరాసలోని సభ్యదేశాలన్నీ తీసుకున్న చొరవ వల్ల 1990ల నాటికి ఓజోన్ పొర మళ్లీ పుంజుకోవడాన్ని గమనించారు. కానీ ఇంతకు ముందు అనుకున్నట్టు ఓసారి వాతావరణంలోకి చేరిన సీఎఫ్‌సీల ప్రభావం కొన్ని దశాబ్దాల వరకూ ఉంటుంది. అందుకే ఓజోన్ పొర ఆరోగ్యకరమైన స్థాయికి చేరుకోవడానికి మరో 50 ఏళ్లు పడుతుందని అంచనా! అది సాధ్యమా కాదా అన్నది మన చేతుల్లోనే ఉంది.

**ధ్రువ ప్రాంతాల్లోనే ఎందుకు?**

ఓజోన్ పొర అంటార్కిటిక్ దగ్గర మాత్రమే పల్చబడటం చూసి మొదట్లో ఇది సహజ పరిణామం అని వాదించేవారు. అక్కడ ఉండే ఉష్ణోగ్రతల వల్ల ఓజోన్ పొర కొంత పల్చబడే మాట వాస్తవమే. కానీ అక్కడ స్తబ్ధుగా, అతి శీతలంగా ఉండే వాతావరణంలో క్లోరిన్, బ్రోమిన్‌ల ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుం దని తేలింది. అంతేకాదు అక్కడి చీకటి వాతావరణంలో సీఎఫ్‌సీ అణువులు నెలల తరబడి పేరుకుని ఉంటాయి. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఎప్పుడైతే ఒక్కసారిగా సూర్యరశ్మి వాటిని తాకుతుందో ఓ విస్ఫోటనం లాంటి చర్యకు దారితీస్తుంది. ఫలితంగా ఓజోన్ చిల్లు అక్కడే కనిపిస్తున్నది.

# రింకూ సింగ్‌కు బెదిరిపులు..

**• రూ.5 కోట్లు డిమాండ్**




టీమ్ ఇండియా స్టార్ ఆటగాడు రింకూ సింగ్‌కు అండర్ వరల్డ్ నుంచి బెదిరింపులు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. ముంబై క్రైమ్ బ్రాంచ్ ఈ విషయాన్ని వెల్లడించింది. దివంగత ఎన్సీపీ నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ కుమారుడు జీషన్ సిద్ధిఖీని బెదిరించిన కేసులో అరెస్టు అయిన నిందితుడు మహ్మద్ దిల్‌షాద్ నౌషాద్ భారత క్రికెటర్ రింకూ సింగ్‌ను కూడా రూ.10 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. సోర్సెస్ ప్రకారం, విచారణలో నిందితుడు రింకూ సింగ్ ఈవెంట్ మేనేజర్‌కు కూడా బెదిరింపు ఇమెయిల్ పంపినట్లు తెలిసింది. రెండు కేసుల్లోనూ నిందితుడు తనను తాను డీ-కంపెనీ సభ్యుడిగా చెప్పుకుంటూ డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించాడు. ముంబై పోలీసులు ఈ కేసులో మొదటిసారిగా విపరీత చర్యగా భావించి బీహార్‌లోని దర్భంగాకు చెందిన 33 ఏళ్ల మహ్మద్ దిల్‌షాద్ నౌషాద్‌ను ట్రినిడాడ్ అండ్ టొబాగో నుంచి ఎక్స్‌ట్రాడిట్ చేశారు. నిందితుడు ఎన్సీపీ ఎమ్మెల్యే జీషన్ సిద్ధిఖీకి డీ-కంపెనీ పేరుతో బెదిరింపు ఇమెయిల్స్ పంపి రూ.10 కోట్లు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.దిల్‌షాద్, వాస్తవానికి బీహార్‌లోని దర్భంగాకు చెందినవాడు, ఇంటర్‌పోల్ ద్వారా జారీ చేసిన లుక్ అవుట్ సర్క్యులర్ ఆధారంగా ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు అయ్యాడు. ఏప్రిల్ 2025లో జీషన్ సిద్ధిఖీ తనకు ఇమెయిల్ ద్వారా చంపేస్తామని బెదిరింపులు వచ్చాయని ఫిర్యాదు చేశారు. ఈ మెయిల్‌లో డబ్బులు ఇవ్వకపోతే తన తండ్రి బాబా సిద్ధిఖీకి జరిగినట్టే జరుగుతుందని రాసి ఉంది. ఈ బెదిరింపు ఇమెయిల్స్ ఏప్రిల్ 19 నుంచి 21, 2025 మధ్య పంపారు. ఈ ఇమెయిల్స్‌లో బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి డీ-కంపెనీ పేరును ఉపయోగించడమే కాకుండా, పోలీసుల దర్యాప్తును తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించాడు. బాబా సిద్ధిఖీ హత్యతో లారెన్స్ బిష్ణోయ్‌కి ఎలాంటి సంబంధం లేదని కూడా అతను తన మెయిల్‌లో రాశాడు, దీనివల్ల దర్యాప్తు సంస్థలు కావాలనే దర్యాప్తును తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని అనుమానించాయి. బాంద్రా పోలీసులు ఈ కేసులో గుర్తు తెలియని ఇమెయిల్ పంపిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం క్రైమ్ బ్రాంచ్ యాంటీ ఎక్స్‌టార్షన్ సెల్ సైబర్ సెల్, గూగుల్ అధికారుల సహాయంతో దర్యాప్తు ప్రారంభించింది. బెదిరింపు ఇమెయిల్స్ చిరునామా ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందినదని దర్యాప్తులో తేలింది. సాంకేతిక విచారణ, నిఘా ద్వారా నిందితుడు మహ్మద్ దిల్‌షాద్‌గా గుర్తించారు. పోలీసులు ఇంటర్‌పోల్ ద్వారా ఆ దేశానికి అనధికారిక అభ్యర్థన పంపి అతనిని అరెస్టు చేయాలని కోరారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ సహాయంతో ముంబై పోలీసులు నిందితుడిని భారతదేశానికి తీసుకురావడంలో విజయం సాధించారు. ముంబైకి చేరుకున్న వెంటనే దిల్‌షాద్ నౌషాద్‌ను ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్‌లో అరెస్టు చేశారు. నిందితుడు సైబర్ టెక్నాలజీలో నిపుణుడని, విదేశాల నుంచి బెదిరింపు ఇమెయిల్స్ పంపి భారతదేశ చట్టాన్ని సవాలు చేశాడని పోలీసు అధికారులు తెలిపారు. ఇప్పుడు పోలీసులు అతని వెనుక ఏదైనా వ్యవస్థీకృత నెట్‌వర్క్ లేదా ముఠా పనిచేస్తుందా, ఇది దేశంలోని ప్రముఖులను లక్ష్యంగా చేసుకుంటోందా అని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడికి ఏ ముఠాతోనూ సంబంధం లేదని, ఇలాంటి ఇమెయిల్స్ పంపి అవకాశాన్ని ఉపయోగించుకోవ డానికి ప్రయత్నిస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుడు నేరుగా రింకూ సింగ్‌ను సంప్రదించలేదు, కానీ అతని ఈవెంట్ మేనేజర్‌కు ఇమెయిల్ పంపి బెదిరించి రూ.10 కోట్లు డిమాండ్ చేశాడు. ఇప్పటి వరకు అందుతున్న సమాచారం ప్రకారం, నవీద్ అంతర్జాతీయ క్రికెటర్ రింకూ సింగ్‌ను మొదటిసారిగా ఫిబ్రవరి 5, 2025 ఉదయం 7:57 గంటలకు పంపిన సందేశం ద్వారా రూ.5 కోట్లు డిమాండ్ చేశాడు. “మీరు బాగున్నారని ఆశిస్తున్నాను. నేను మీ పెద్ద అభిమానిని, మీరు %ఖఖ=% జట్టు కోసం ఆడుతున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. రింకూ సర్, మీరు మీ అవిశ్రాంత ప్రయత్నాలను కొనసాగిస్తారని నేను ఆశిస్తున్నాను. ఒక రోజు మీరు మీ కెరీర్ ఉన్నత స్థాయికి చేరుకుంటారు. సర్, నాకు ఒక రిక్వెస్ట్ ఉంది, మీరు నాకు ఆర్థికంగా సహాయం చేయగలిగితే, అల్లా మీకు మరింత ఆశీర్వాదం ఇస్తాడు, ఇన్షా అల్లాహ్.” అని రాసాడు. సమాధానం రాకపోవడంతో నవీద్ ఏప్రిల్ 9, 2025 రాత్రి 11:56 గంటలకు మరో మెయిల్ పంపాడు“నాకు రూ. 5 కోట్లు కావాలి. నేను సమయం, స్థలాన్ని చెబుతాను. దయచేసి మీ కన్ఫర్మేషన్ చెప్పండి.”అయినా సమాధానం రాకపోవడంతో నవీద్ ఏప్రిల్ 20, 2025 ఉదయం 7:41 గంటలకు ఆంగ్లంలో మూడో మెయిల్ పంపాడు,

# గెలిస్తే పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి..




మహిళల వన్డే ప్రపంచ కప్ 2025లో టీమ్ ఇండియా మరో కీలక మ్యాచ్ కోసం సిద్ధమైంది. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత మహిళల జట్టు గురువారం (అక్టోబర్ 9)న దక్షిణాఫ్రికాతో తలపడనుంది. విశాఖపట్నంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి క్రికెట్ స్టేడియంలో మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. భారత్ ఇప్పటివరకు టోర్నమెంట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉంది. జట్టు తన తొలి రెండు మ్యాచ్‌ల్లో శ్రీలంక, పాకిస్థాన్‌లను ఓడించి విజయాల జోరు కొనసాగిస్తోంది. ఇప్పుడు హర్మన్‌ప్రీత్ వరుసగా మూడో విజయంపై దృష్టి సారించింది, దీని ద్వారా భారత్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోవచ్చు.భారత జట్టుకు అతిపెద్ద ఆందోళన దాని టాప్ ఆర్డర్, ఇది ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో రాణించలేదు. ఓపెనర్లు స్మృతి మంధానా, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఇద్దరూ గత రెండు మ్యాచ్‌ల్లో పెద్ద ఇన్నింగ్స్ ఆడలేదు. అటువంటి పరిస్థితిలో, దక్షిణాఫ్రికా వంటి బలమైన జట్టుతో ఆడుతున్నప్పుడు, ఈ ఇద్దరు బ్యాటర్లు ఇన్నింగ్స్‌ను బలంగా ప్రారంభించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు. జట్టు మిడిల్ ఆర్డర్ ఇప్పటివరకు బాగా రాణించింది. దీప్తి శర్మ, వికెట్ కీపర్ రిచా ఘోష్‌లు జట్టును కష్టాల నుంచి గట్టెక్కించడంలో కీలక పాత్ర పోషించారు. అదే సమయంలో బౌలర్లు కూడా వరుసగా వికెట్లు తీస్తూ ప్రత్యర్థి జట్లపై ఒత్తిడి పెంచుతున్నారు. లారా వోల్వార్ట్ కెప్టెన్సీలోని దక్షిణాఫ్రికా జట్టుకు ఈ మ్యాచ్ చాలా కీలకం. జట్టు తమ తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో ఓడిపోయింది, కానీ న్యూజిలాండ్‌ను ఓడించి టోర్నమెంట్‌లో పునరాగమనం చేసింది. వారు భారత్‌ను ఓడించగలిగితే, సెమీ-ఫైనల్ రేసు మరింత ఉత్తేజకరంగా మారుతుంది.టాస్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు జరుగుతుంది. భారత్: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధానా (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, ఉమా ఛెత్రి, రేణుకా సింగ్ ఠాకూర్, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, శ్రీ చరణి, రాధా యాదవ్, అమన్‌జోత్ కౌర్, అరుణ్ధతి రెడ్డి, క్రాంతి గౌడ్.దక్షిణాఫ్రికా: లారా వోల్వార్ట్ (కెప్టెన్), అయబొంగా ఖాకా, క్లో ట్రయాన్, నాడిన్ డి క్లార్క్, మారిజాన్ కాప్, తాజ్మిన్ బ్రిట్స్, సినోలో జాఫ్తా, నోన్‌కులలేకో మ్లాబా, ఎనెరీ డర్క్సెన్, ఎనెకే బాష్, మసబాతా క్లాస్, సునే లూస్, కరాబో మెసో, తుమి సెఖుఖునే,


# కోహ్లీ, రోహిత్ శర్మకు సరైన గౌరవం ఇవ్వండి

**టీమిండియా మేనేజ్‌మెంట్‌కు అశ్విన్ సలహా**




ఆస్ట్రేలియా పర్యటనకు ముందు టీమిండియా మేనేజ్‌మెంట్‌కు మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక సలహా ఇచ్చాడు. కెరీర్ చివరి దశలో ఉన్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు సరైన గౌరవం ఇవ్వాలని సూచించాడు. టెస్ట్, టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ, రోహిత్.. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. ఈ ఇద్దరూ వన్డే ప్రపంచకప్ 2027 ఆడే లక్ష్యంతో ఉన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలోని మూడు వన్డేల సిరీస్‌కు ఈ ఇద్దరూ సీనియర్ ఆటగాళ్లు ఎంపికయ్యారు. అయితే ఈ ఇద్దరూ వన్డే ప్రపంచకప్ వరకు జట్టులో కొనసాగలేరనే సందేహంలో టీమిండియా మేనేజ్‌మెంట్ ఉంది. దాంతో వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించింది. తద్వారా మెరుగైన ప్రదర్శన చేస్తేనే జట్టులో కొనసాగుతారనే హెచ్చరికను జారీ చేసింది. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. కోహ్లీ, రోహిత్‌తోనైనా సరిగ్గా వ్యవహరించాలని సూచించాడు. హర్షిత్ రాణా ఎంపికపై కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ‘నాణానికి ఒకవైపు సెలెక్షన్ కమిటీ.. మరోవైపు కోహ్లీ, రోహిత్ ఉన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్‌ను తప్పించినట్లు అర్థమవుతుంది. అయితే ఈ ఇద్దరూ ఆటగాళ్లు కెరీర్ చివరి దశలో ఉన్నారు. ఈ సందర్భంగా నేను చెప్పేది ఒక్కటే. కనీసం ఈ ఇద్దరి విషయంలోనైనా మెరుగైన రీతిలో వ్యవహరించాలి. అభిమానులు కోరుకునేది కూడా ఇదే. మేనేజ్‌మెంట్ మాత్రం వారు త్వరగా వీడ్కోలు చెప్పాలని కోరుకుంటుంది. ఎందుకంటే కొత్త కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలనేది వారి ఉద్దేశం. ఇలాంటప్పుడే సీనియర్లతో సరైన కమ్యూనికేషన్ ఉండాలి. మీరు భారత్ ఏ తరఫున ఆడితేనే వరల్డ్ కప్ జట్టులో చోటు ఇస్తామని సమాచారం ఇవ్వండి. దేశవాళీలోనూ ఆడాలని చెప్పండి.హర్షిత్ రాణా గురించి సోషల్ మీడియాలో బాగానే చర్చే జరుగుతోంది. అతని ఎంపిక గురించి అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే అతన్ని ఎవరూ ట్రోల్ చేయవద్దు. ఆస్ట్రేలియా గడ్డపై బ్యాటింగ్ సామర్థ్యం కలిగిన బౌలర్ కావాలి. హర్షిత్ రాణా బ్యాటింగ్ చేస్తాడా అని ప్రశ్నించవచ్చు. కానీ అతను బ్యాటింగ్ చేయగలడు. 8వ స్థానంలో పరుగులు చేసే సత్తా అతనికి ఉంది. టీమ్‌మేనేజ్‌మెంట్ కూడా అదే నమ్మకంతో ఉంది. అతని బౌలింగ్‌పై సందేహాలు వ్యక్తం చేయడం సరికాదు. అతను జట్టులో అర్హుడా కాదా అనేది మరో విషయం. రాణించగలడా లేదా అనేది కూడా ఇప్పుడేం చెప్పలేం. కాబట్టి అతనిపై బ్యాడ్ కామెంట్స్ చేయకూడదు.’అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలతో టీమ్‌మేనేజ్‌మెంట్ తనతో సరిగ్గా వ్యవహరించలేదనే విషయాన్ని అశ్విన్ పరోక్షంగా వెల్లడించాడు. ఆస్ట్రేలియా పర్యటన మధ్యలోనే అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచిన విషయం తెలిసిందే. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీరుకు విసుగు చెందే అశ్విన్ వీడ్కోలు పలికాడనే అభిప్రాయం అప్పట్లో వ్యక్తమైంది. తాజాగా అశ్విన్ చేసిన వ్యాఖ్యలు ఆ వాదనకు బలం చేకూరుస్తోంది.

# చరిత్ర సృష్టించిన రషీద్ ఖాన్



అఫ్గానిస్థాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్ అరుదైన రికార్డు సాధించాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో అద్భుతమైన ఘనత అందుకున్నాడు. వన్డే సిరీస్‌లో భాగంగా తాజాగా జరిగిన తొలి వన్డేలో బంగ్లాదేశ్‌పై అఫ్గాన్ 5 వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో అఫ్గాన్ 1- 0 తో ఆధిక్యంలో నిలిచింది. ఈ క్రమంలోనే రషీద్ ఆసియా క్రికెట్ చరిత్రలో సూపర్ రికార్డు సాధించాడు.ఈ మ్యాచ్‌లో స్టార్ స్పిన్ బౌలర్ రషీద్ ఖాన్ 3 వికెట్లు పడగొట్టాడు. దీంతో ఇప్పటివరకు ఏ బౌలర్‌కు సాధ్యం కాని ఘనత సాధించాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తొలి ఆసియా బౌలర్‌గా నిలిచాడు. తన కెరీర్‌లో చరిత్రాత్మక మైలురాయిని చేరుకున్నాడు. అతను వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్‌లో 200 వికెట్లు పూర్తి చేశాడు. 27ఏళ్ల రషీద్ ఖాన్ బంగ్లాదేశ్ బ్యాటర్ మెహిదీ హసన్ మిరాజ్‌ను 38.5 వద్ద %బాదీఔ%గా ఔట్ చేశాడు. ఈ వికెట్‌తో %బాణ×% క్రికెట్‌లో 200 వికెట్లు తీసిన అఫ్గానిస్థాన్ తొలి బౌలర్‌గా రికార్డు సృష్టించాడు.2015లో వన్డేల్లో అరంగేట్రం చేసిన రషీద్ 115 మ్యాచ్‌ల్లోనే ఈ ఘనత అందుకున్నాడు. అతడి తర్వాత జట్టులో సీనియర్ ప్లేయర్ మహ్మద్ నబీ (174 మ్యాచుల్లో 176 వికెట్లు) ఉన్నాడు. ఇక వరల్డ్‌వైడ్‌గా వన్డేల్లో అత్యంత వేగంగా ఈ మైలురాయి అందుకున్న రెండో బౌలర్‌గా రషీద్ ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే దిగ్గజాలు షేన్ వార్న్, ఆదిల్ రషీద్, అనిల్ కుంబ్లే రికార్డును రషీద్ బద్దలు కొట్టాడు.అలాగే వైట్ బాల్ క్రికెట్‌లో అంటే వన్డేలు, టీ20ల్లో 200o వికెట్లు, 150o వికెట్లు పడగొట్టిన ఏకైక బౌలర్‌గా రషీద్ ఖాన్ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయంగానే కాకుండా ఇటు ఐపీఎల్‌లోనూ రషీద్ ఖాన్ 150o వికెట్లు పడగొట్టడం విశేషం. అంతర్జాతీయ టీ20ల్లో 179 వికెట్లు, ఐపీఎల్‌లో 158 వికెట్లు తీశాడు.కాగా, ఈ మ్యాచ్‌లో, టాస్ నెగ్గి ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 48.5 ఓవర్లలో అన్ని వికెట్లు కోల్పోయి 221 పరుగులు చేసింది. నాలుగు, ఐదు స్థానాల్లో బ్యాటింగ్ చేసిన తౌహిద్ హృదయ్ (56 పరుగులు), కెప్టెన్ మెహిదీ హసన్ (60 పరుగులు) అర్ధ సెంచరీలు సాధించి జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ అందించారు. ఆఫ్గానిస్థాన్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్, రషీద్ ఖాన్ చెరో 3 వికెట్లు పడగొట్టగా, గజన్‌ఫర్ 2, కరోటే 1 వికెట్ తీసుకున్నారు. 222 పరుగుల లక్ష్యాన్ని అఫ్గాన్ 47.1 ఓవర్లలోనే ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. రహ్మానుల్లా గుర్బాజ్ (50 పరుగులు), రహ్మత్ షా (50 పరుగులు) అర్ధ సెంచరీలు సాధించారు. ఆరో స్థానంలో బ్యాటింగ్ చేసిన అజ్మతుల్లా

# చరిత్ర సృష్టించిన స్మృతి మంధాన



ఫుల్ ఫామ్‌లో ఉన్న భారత మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన రికార్డులతో దూసుకెళ్తోంది. ఇప్పటికే ఏడాదిలో నాలుగు శతకాలతో రికార్డు నెలకొల్పిన ఈ క్రికెట్ క్వీన్.. మరో రికార్డును తన అకౌంట్‌లో వేసుకుంది. ఒకే ఏడాది వన్డేల్లో అత్యధిక పరుగులతో రికార్డు నెలకొల్పింది. సొంత దేశంలో జరుగుతున్న మహిళల వన్డే వరల్డ్ కప్ రెండు మ్యాచుల్లో స్మృతి మంధాన విఫలమైంది. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో 12 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఈ ఘనత సాధించింది. ఈ క్రమంలో స్మృతి మంధాన ఆస్ట్రేలియా దిగ్గజ ప్లేయర్ బెలిండా క్లార్క్ రికార్డును బద్దలు కొట్టింది. 1997లో బెలిండా మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి డబుల్ సెంచరీ సాధించింది. ఆ ఏడాది మొత్తంగా బెలిండా 16 మ్యాచ్‌లు ఆడింది. 14 ఇన్నింగ్స్‌ల్లో 80.83 సగటు 98.11 స్ట్రైక్‌రేటుతో 970 పరుగులు సాధించింది. ఇందులో మూడు శతకాలు, నాలుగు అర్ధశతకాలు ఉన్నాయి. అత్యధిక స్కోరు 229 నాటౌట్.స్మృతి మంధాన.. ఈ ఏడాది ఇప్పటి వరకు దక్షిణాఫ్రికాతో మ్యాచ్ కలుపుకుని 17 ఇన్నింగ్స్‌ల్లో 59.93 సగటుతో 113 కంటే ఎక్కువ స్ట్రైక్‌రేటుతో 971లి పరుగులు సాధించింది. ఇందులో నాలుగు శతకాలు, మూడు అర్ధశతకాలు

# తెలుగు టైటాన్స్ దుమ్మురేపుతోంది


**టైటాన్స్ చేతిలో హర్యానా స్టీలర్స్ చిత్తు**



ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 12లో తెలుగు టైటాన్స్ దుమ్మురేపుతోంది. వరుసగా ఐదో విజయాన్ని నమోదు చేసింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 46-29 తేడాతో హర్యానా స్టీలర్స్‌ను చిత్తు చేసింది. ఆల్‌రౌండర్ భరత్ 20 పాయింట్లతో సత్తా చాటగా.. మరో ఆల్‌రౌండర్ కమ్ కెప్టెన్ విజయ్ మాలిక్ 8 పాయింట్స్‌తో రాణించాడు. హర్యానా స్టీలర్స్‌లో మయాంక్ సైనీ(5), జైదీప్(4), వినయ్(4) రాణించారు.ఈ మ్యాచ్ ఆరంభం నుంచి తెలుగు టైటాన్స్ దుమ్మురేపింది. ఫస్టాఫ్‌లో ప్రత్యర్థిని రెండు సార్లు ఆలౌట్ చేసి 26-16తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. సెకండాఫ్‌లోనూ తెలుగు టైటాన్స్ అదే జోరును కొనసాగించింది. హర్యానాను మరోసారి ఆలౌట్ చేసింది.ఆఖరి వరకు ఆధిక్యాన్ని కొనసాగించి సునాయస విజయాన్నందుకుంది. ఇప్పటి వరకు 13 మ్యాచ్‌లు ఆడిన తెలుగు టైటాన్స్ 8 విజయాలు సాధించింది. పాయింట్స్ టేబుల్‌లో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇదే జోరును కొనసాగిస్తే.. తెలుగు టైటాన్స్ ఈజీగా ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తోంది. లీగ్ దశలో ప్రతీ జట్టు 18 మ్యాచ్‌లు ఆడనున్నాయి. తెలుగు టైటాన్స్ తమ చివరి ఐదు మ్యాచ్‌ల్లో మూడు గెలిచినా ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకుంటుంది.ఈ సారి ప్లే ఆఫ్స్ సమరం భిన్నంగా ఉండనుంది. గతంలో నాలుగు జట్లు మాత్రమే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించేవి. కానీ ఈసారి 8 జట్లు ప్లే ఆఫ్స్ చేరనున్నాయి. మొత్తం 12 జట్లతో లీగ్ దశ ముగిసిన తర్వాత టాప్-8లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్ చేరుతాయి. తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా క్వాలిఫయర్-1 ఆడుతాయి. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్ చేరుతుంది. ఓడిన జట్టుకు క్వాలిఫయర్-2 రూపంలో మరో అవకాశం లభిస్తోంది.ఐదు, 8వ స్థానం సాధించిన జట్ల మధ్య, 6వ, 7వ స్థానంలో నిలిచి నిలిచిన జట్ల మధ్య ప్లే ఇన్ మ్యాచ్‌లు ఆడిస్తారు. ఈ రెండు మ్యాచ్‌ల్లో విజేతలు ఎలిమినేటర్-1 ఆడుతాయి. ఎలిమినేటర్ 1 విజేత ఎలిమినేటర్-2 అర్హత

# నాపై దాడి నాటకం కాదు..

## నిజంగానే జరిగింది: సైఫ్ అలీఖాన్



బాలీవుడ్ ప్రముఖ నటుడు సైఫ్ అలీఖాన్, తనపై ఈ ఏడాది జనవరిలో జరిగిన దాడి ఘటనపై తాజాగా స్పందించారు. ఆ దాడిని కొందరు ఒక నాటకంగా ప్రచారం చేయడం తనను తీవ్రంగా బాధించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిసార్లు వాస్తవాలను కూడా జనం నమ్మరని, మనం అలాంటి సమాజంలో జీవిస్తున్నామని అన్నారు.

ఇటీవల ఓ టాక్ షోలో పాల్గొన్న సైఫ్ ఈ విషయంపై మాట్లాడుతూ, “ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినప్పుడు నేను నడుచుకుంటూ బయటకు వచ్చాను. అంబులెన్స్ లేదా వీల్‌చైర్‌లో కనిపిస్తే నాకేదో తీవ్రమైన గాయాలయ్యాయని అభిమానులు కంగారుపడతారని భావించాను. నేను బాగానే ఉన్నానని వారికి భరోసా ఇవ్వడానికే అలా చేశాను. కానీ, కొందరు దీన్ని తప్పుగా అర్థం చేసుకున్నారు. అసలు దాడే జరగలేదని, ఇదంతా కేవలం ఒక నాటకమని ప్రచారం చేశారు. కానీ నా గాయాలు, నా పరిస్థితి పూర్తిగా నిజం” అని వివరించారు. ఈ ఏడాది జనవరి 16న సైఫ్‌పై ఓ దుండగుడు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ముంబయి పోలీసులు... బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. కేవలం రూ. 30 వేల కోసమే అతను ఈ దాడికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వారం రోజుల చికిత్స అనంతరం సైఫ్ కోలుకున్నారు. ఈ ఘటన తన జీవితంలో ఒక తీవ్రమైన అనుభవమని, మీడియా, అభిమానుల స్పందన కూడా తనకు ఒక పాఠం నేర్పిందని సైఫ్ పేర్కొన్నారు.

# త్రివిక్రమ్-వెంకీ కాంబో

# హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్





నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్ , త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ మూవీ త్వరలోనె సెట్స్‌పైకి వెళ్లనుంది. అయితే కొన్నాళ్లుగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్లుగా రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, ఎస్ థమన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ త్రివిక్రమ్ మాత్రం ఈ సారి రెగ్యులర్ మ్యూజిక్ కంపోజర్లు కాకుండా కాస్త రూటు మార్చబోతున్నాడట. ఈ చిత్రం కోసం మ్యూజిక్ లవర్స్‌కు మరింత నయా ఫీల్ అందించేందుకు యానిమల్ కంపోజర్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ పేరును పరిగణనలోకి తీసుకుంటున్నాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేలా ఆల్బమ్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు తాజా వార్తలు హింట్ ఇచ్చేస్తున్నాయి. మరి వెంకీ కోసం హర్షవర్ధన్ రామేశ్వర్ ఎలాంటి బీజీఎం, మ్యూజిక్ ఆల్బమ్ రెడీ చేశాడనేది చూడాలి. ఈ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరువబోతుండగా..మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.

# అనుకోకుండానే వచ్చా.. ఇక్కడే నిలిచా

## : నయనతార



లేడీ సూపర్‌స్టార్ నయనతార సినీ రంగ ప్రవేశం చేసి 22 సంవత్సరాలు పూర్తయింది. ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ఆమె సోషల్ మీడియాలో పంచుకున్న ఒక భావోద్వేగభరితమైన పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

తొలిసారి కెమెరా ముందుకు వచ్చి 22 ఏళ్లు గడిచిందని నయనతార తన పోస్టులో పేర్కొన్నారు. “అనుకోకుండానే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. సినిమాలే నా ప్రపంచం అవుతాయని అస్సలు ఊహించలేదు. కానీ ఇక్కడి ప్రతి షాట్, ప్రతి ఫ్రేమ్ నన్ను నిలబెట్టాయి, ధైర్యాన్ని ఇచ్చాయి. నన్ను నేనేంటో తెలుసుకునేలా చేశాయి” అని ఆమె రాసుకొచ్చారు. ఈ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తెలుగులో ‘చంద్రముఖి’ సినిమాతో పరిచయమైన నయనతార, అతి తక్కువ కాలంలోనే అగ్ర కథానాయికగా ఎదిగారు. బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, ప్రభాస్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో కలిసి నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. గతేడాది షారుక్ ఖాన్ సరసన ‘జవాన్’ సినిమాతో బాలీవుడ్‌లోనూ భారీ విజయాన్ని అందుకుని తన మార్కెట్‌ను పాన్ ఇండియా స్థాయికి విస్తరించుకున్నారు. ప్రస్తుతం నయనతార మెగాస్టార్ చిరంజీవి సరసన ఒక సినిమాలో నటిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి ‘మన శంకర వరప్రసాద్ గారు’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ ఫ్యామిలీ, కామెడీ ఎంటర్‌టైనర్‌ను 2026 సంక్రాంతికి విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన ‘మీసాల పిల్లా’ పాట సోషల్ మీడియాలో, రీల్స్‌లో ట్రెండింగ్‌లో ఉండటం విశేషం.

# మహేశ్-రాజమౌళి సినిమా టైటిల్...‘వారణాసి’?


## ‘అవతార్’ డైరెక్టర్ చేతుల మీదుగా రివీల్!



సూపర్ స్టార్ మహేశ్ బాబు, స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంబినేషన్ లో వస్తున్న పాన్-వరల్డ్ సినిమా గురించి ఒక సెన్సేషనల్ అప్డేట్ బయటకు వచ్చింది. ఇప్పటివరకు అత్యంత రహస్యంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా టైటిల్ ను హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్ చేతుల మీదుగా ఆవిష్కరించేందుకు రాజమౌళి భారీ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే... ప్రముఖ హాలీవుడ్ సినిమా ‘అవతార్: ద ఫైర్ అండ్ యాష్’ ప్రమోషన్స్ కోసం జేమ్స్ కామెరూన్ నవంబర్ నెలలో భారత్ కు రానున్నారు. ఇదే సరైన సమయమని భావించిన రాజమౌళి, ఆయనతో తన సినిమా టైటిల్ ను అధికారికంగా ప్రకటించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ‘ఆర్ఆర్ఆర్’ సినిమాతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న జక్కన్న, ఇప్పుడు తన తర్వాతి సినిమా అప్డేట్ ను కూడా అదే స్థాయిలో ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారు. మరోవైపు ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి ‘వారణాసి’ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న సినిమాకు భారతీయ నగరం పేరు పెట్టడం ఏంటని కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వారణాసి నగరానికి చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. కథకు కీలకమైన అంశం కావడంతోనే రాజమౌళి ఈ పేరును ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ గ్లోబ్-ట్రాటింగ్ అడ్వెంచర్ సినిమాలో బాలీవుడ్ నుంచి హాలీవుడ్ కు వెళ్లిన స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్ నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్ ట్రైలర్..

కోలీవుడ్ యువ హీరో ప్రదీప్ రంగనాథన్ నుంచి వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ సినిమా డ్యూడ్. కీర్తీశ్వరన్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రేమలు హీరోయిన్ మమితా బైజు నటించింది. లవ్ టుడే, డ్రాగన్ సినిమాలతో యూత్ ఆడియన్స్ కు బాగా దగ్గరైన ప్రదీప్ రంగనాథన్ తో ప్రేమలుతో యువత మనసులు గెలిచిన మమితా జత కట్టడం ఈ ప్రాజెక్ట్ పై ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసింది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ డ్యూడ్ సినిమా ట్రైలర్ లేటెస్ట్ గా రిలీజ్ చేశారు. ప్రదీప్ రంగనాథ్, మమితా బైజు జతగా.. ఈ ట్రైలర్ చూస్తే ప్రదీప్ రంగనాథ్ మరో ఇంట్రెస్టింగ్ లవ్ స్టోరీతో వస్తున్నాడని అనిపిస్తుంది. లెఫ్ట్ హ్యాండ్ తో పనిచేసే అతను.. సిగరెట్ తాగడం మానేయాలని తన ప్రేయసి చెప్పడంతో చాక్లెట్ తింటూ అలానే మానేస్తాడు. ఐతే ప్రేయసిని దక్కించుకునే క్రమంలో అతను ఏం చేశాడు అన్నది సినిమా కథ. ఇందులో ప్రేమలు మమితా బైజు తనతో జత కట్టగా సినిమాలో డీజే టిల్లు హీరోయిన్ నేహా శెట్టి కూడా మరో హీరోయిన్ గా నటించినట్టు ఉంది. ట్రైలర్ యూత్ కి కావాల్సినంత స్టఫ్ ఉంది. ఎలాగు ప్రదీప్ చేసిన లవ్ టుడే, డ్రాగన్ సినిమాలు ఆడియన్స్ కు సూపర్ గా కనెక్ట్ అయ్యాయి కాబట్టి ఈ సినిమా కూడా అదే టార్గెట్ తో వస్తుందని చెప్పొచ్చు. ట్రైలర్ అంతా కూడా ప్రదీప్ రంగనాథన్ ఎనర్జీతో అదరగొట్టాడు. లవ్, ఎమోషనల్, సెంటిమెంట్, యాక్షన్ ఇలా అన్ని సమపాళ్లలో సినిమాలో ఉన్నట్టు కనిపిస్తున్నాయి. ఈ సినిమాను ప్రదీప్ తో చేయాలని గట్టిగా ఫిక్స్ అయిన కీర్తీశ్వరన్ అతను ఒప్పుకునే వరకు ట్రై చేశాడు.







# ప్రేమంటే నుంచి దోచావే పాట విడుదల

ప్రియదర్శి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ’ప్రేమంటే’. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఆనంది హీరోయిన్‌గా నటిస్తున్నారు. సుమ కనకాల కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ’దోచావే నన్నే నువ్విలా..’ అనే పాటను విడుదల చేశారు. ఈమెలోడీ పాటకు శ్రీమణి లిరిక్స్ అందించారు.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com